RNI No: TGTEL/25/A2649

VOICE OF PRAJALU

# వాయిస్ ఆఫ్ ప్రజలు

ప్రజల గొంతుక - నిజం కోసం..

HYDERABAD RANGAREDDY NALGONDA MAHABOOBNAGAR MEDAK KHAMMAM KARIMNAGAR WARANGAL NIZAMABAD ADILABAD

హైదరాబాద్ | శనివారం, జూలై 25, 2026 | తెలుగు దినపత్రిక | సంపుటి:1 | సంచిక : 88 | పేజీలు: 8 | వెల : రూ.1



జోగి రమేశ్ కుటుంబంపై

## మరో వివాదం

పోలీసులకు ఫిర్యాదు చేసిన కోడలు మేఘన

# విద్యాసంస్థల్లో డ్రగ్స్ ఘటనలకు యాజమాన్యాలదే బాధ్యత

**మాదక ద్రవ్యాల నియంత్రణకు ప్రత్యేక చట్టంపై అధ్యయనం చేయాలి: సీఎం రేవంత్**

హైదరాబాద్, జూలై 24 (వాయిస్‌టుడే న్యూస్): రాష్ట్రంలోని విద్యాసంస్థల్లో మాదక ద్రవ్యాల నియంత్రణ విషయంలో ఆయా విద్యాసంస్థల యాజమాన్యాలను కూడా బాధ్యులను చేయాలని ముఖ్యమంత్రి ఎ. రేవంత్ రెడ్డి అధికారులను ఆదేశించారు. విద్యాసంస్థల క్యాంపస్‌లలో డ్రగ్స్‌కు సంబంధించిన ఏ ఘటన జరిగినా యాజమాన్యాలు కూడా బాధ్యత వహించే విధంగా చర్యలు తీసుకోవాలని సూచించారు. రాష్ట్రంలో మాదక ద్రవ్యాల నిరోధం, భద్రత కమిటీల పనితీరుపై ఎంసీఆర్ హెచ్‌ఆర్‌డీలోని బోధి పెవిలియన్‌లో పోలీసు ఉన్నతాధికారులతో నిర్వహించిన సమీక్ష సమావేశంలో సీఎం కీలక ఆదేశాలు జారీ చేశారు.రాష్ట్రంలో డ్రగ్స్ నియంత్రణకు సంబంధించిన నిబంధనలను మరింత కఠినతరం చేస్తూ, అవసరమైతే ప్రత్యేక చట్టం తీసుకురావడం అంశంపై అధ్యయనం చేయాలని అధికారులకు సూచించారు. విద్యాసంస్థల క్యాంపస్‌లలోనే కాకుండా, క్యాంపస్ వెలుపల జరిగే అనుమానాస్పద కార్యకలాపాలను కూడా గుర్తించి సమాచారం అందించే వ్యవస్థను ఏర్పాటు చేసే అవకాశాన్ని పరిశీలించాలని అన్నారు. డ్రగ్స్ మహమ్మారిని అరికట్టడంలో ప్రభుత్వం అత్యంత కట్టుదిట్టంగా వ్యవహరిస్తోందని, విద్యాసంస్థలకు అధికారాలతో పాటు బాధ్యతలు కూడా అప్పగించాలని సీఎం స్పష్టం చేశారు. విద్యార్థుల ప్రవర్తనలో మార్పులను గుర్తించి వెంటనే స్పందించేలా ప్రతి విద్యాసంస్థలో ప్రత్యేక విభాగం ఏర్పాటు చేసే అంశాన్ని పరిశీలించాలని సూచించారు. డ్రగ్స్‌కు సంబంధించిన సమాచారాన్ని సులభంగా అందించేందుకు విద్యాసంస్థల ప్రాంగణాల్లో టోల్‌ఫ్రీ నంబర్, ప్రత్యేక క్యూఆర్ కోడ్ ఏర్పాటు చేసే అంశాన్ని కూడా పరిశీలించాలని అధికారులను ఆదేశించారు. మాదక ద్రవ్యాల నియంత్రణలో లిగుర్తించడం -- వినియోగదారులను వ్యసనం నుంచి బయటకు తీసుకురావడం -- నేరస్తులను శిక్షించడంలి అనే మూడు దశలను సమర్థవంతంగా అమలు



చేయాలని సీఎం పేర్కొన్నారు. డ్రగ్స్ సేవించి పట్టుబడిన వారిని డీ-అడిక్షన్ సెంటర్లకు పంపించి కౌన్సెలింగ్ అందించడంతో పాటు, పదేపదే నేరాలకు పాల్పడితే కఠిన చర్యలు తీసుకునే విధానాన్ని రూపొందించాలని సూచించారు. ఈ సమావేశంలో ప్రభుత్వ సలహాదారులు పి. సుదర్శన్ రెడ్డి, కె. రామకృష్ణారావు, ప్రభుత్వ ప్రధాన కార్యదర్శి సంజయ్ జాజు, డీజీపీ సీవీ ఆనంద్, ఈగల్ విభాగం డైరెక్టర్ సందీప్ శాండిల్యతో పాటు పలువురు ఉన్నతాధికారులు పాల్గొన్నారు.



## యువత స్వరం మారుతోంది.. కేంద్రం సమాధానం చెప్పాల్సిందే..

**ఇరాన్ ఇరాక్ దేశాల యుద్ధమే ఆపానన్న మోదీ విద్యార్థుల కన్నీళ్ళు ఆపలేవా**

**విద్యార్థుల ఉద్యమానికి సంపూర్ణ మద్దతు ప్రకటించిన కేటీఆర్**

**ఢిల్లీలో విద్యార్థులపై చర్యలకు నిరసనగా ఇందిరా పార్కులో బీఆర్ఎస్ భారీ ఆందోళన**

సికింద్రాబాద్, జూలై 24 (వాయిస్ టుడే ప్రతినిధి): న్యాయమైన ప్రశ్నలు అడుగుతుంటే అణచివేతకు పాల్పడటం ప్రజాస్వామ్యానికి మచ్చ అని, "మోడీ గారు... మీరు పెట్టుకో కూడని వారితో పెట్టుకున్నారు. యువతరంతో పెట్టుకున్నారు. యువత స్వరం మారుతోంది... నవతరం మేల్కొంటోంది. ఈ స్వరాన్ని అణచివేయడం ఎవరి వల్లా కాదు" అని కేంద్ర ప్రభుత్వం సమాధానం చెప్పాల్సిందేనని బీఆర్ఎస్ వర్కింగ్ ప్రెసిడెంట్ కేటీఆర్ ప్రధాని మోడీని హెచ్చరించారు. ఈ మేరకు ఢిల్లీలో విద్యార్థులు, యువతపై జరిగిన పోలీసు చర్యలను నిరసిస్తూ శుక్రవారం హైదరాబాద్ లోని ఇందిరా పార్కు ధర్నా చౌక్ వద్ద భారత రాష్ట్ర సమితి (బీఆర్ఎస్) విద్యార్థి విభాగం ఆధ్వర్యంలో భారీ నిరసన కార్యక్రమం నిర్వహించారు. ఈ కార్యక్రమంలో బీఆర్ఎస్ వర్కింగ్ ప్రెసిడెంట్ కేటీఆర్ తో పాటు మాజీ మంత్రులు, ఎమ్మెల్యేలు, ఎమ్మెల్సీలు, ప్రజాప్రతినిధులు, పార్టీ సీనియర్ నాయకులు పాల్గొని విద్యార్థులకు

(మిగతా 2వ పేజీలో)

## అమెరికా రోడ్డు ప్రమాదంలో తెలంగాణ యువకుడి మృతి.. విషాదంలో కుటుంబం




- రోడ్డు ప్రమాదంలో తీవ్రంగా గాయపడ్డ నిత్యానంద రెడ్డి
- చికిత్స పొందుతూ బ్రెయిన్ డెడ్‌తో మృతి చెందినట్లు నిర్ధారణ
- ఎంఎస్ పూర్తి చేసి డెట్రాయిట్‌లో ఉద్యోగం చేస్తున్న యువకుడు

## ఢిల్లీలో జరిగిన నీట్ ఆందోళనల్లో కేసీఆర్ ఎందుకు లేరు?: మహేశ్ కుమార్ గౌడ్



- బీజేపీతో బీఆర్ఎస్ పార్టీకి లోపాయకారీ ఒప్పందం ఉందన్న మహేశ్ గౌడ్
- వారి ఎంపీ స్థానాలను బీజేపీకి దానం చేశారని ఆరోపణ
- రాజకీయ ప్రయోజనాల కోసం నిరుద్యోగులను వాడుకున్నారని విమర్శ

## ధర్మేంద్ర ప్రధాన్ రాజీనామా చేశాకే 'నీట్'పై చర్చ: రాహుల్ గాంధీ



- ధర్మేంద్ర ప్రధాన్ రాజీనామా చేసేవరకు నీట్‌పై చర్చ ఉండదన్న రాహుల్
- నీట్ వివాదంపై చర్చకు సిద్ధంగా ఉన్నామన్న కేంద్రమంత్రి కిరణ్ రిజిజు
- సభలో తన మైక్‌ను లాగేసుకున్నారని రాహుల్ గాంధీ ఆరోపణ
- విద్యార్థులకు ప్రధాని మోదీ క్షమాపణ చెప్పాలని విపక్షాల డిమాండ్



## బుల్లెట్ ట్రైన్ కోసం టెండర్లు

న్యూఢిల్లీ, జూలై 24, ( వాయిస్ టుడే ) : మూడో బుల్లెట్ రైలు ప్రాజెక్ట్‌లో కీలక ముందడుగు పడింది. చెన్నై- బెంగళూరు మధ్య మొత్తం 306.2 కిలోమీటర్ల పొడవైన హైస్పీడ్ రైలు కారిడార్ నిర్మాణానికి ముందు జరగాల్సిన పనుల కోసం టెండర్లను కేంద్ర ప్రభుత్వం ఆహ్వానించింది. ఈ కారిడార్‌లో ప్రస్తుతం ఎనిమిది స్టేషన్లు ఉండగా.. తమిళనాడులోని చెన్నై సెంట్రల్, పూందమల్లి, పరందూర్, అరక్కోణం.. ఆంధ్రప్రదేశ్‌లోని చిత్తూరు.. కర్ణాటకలోని కోలారు, కొడినహళ్లి, వైట్‌ఫీల్డ్, బైయప్పనహళ్లి. నేషనల్ హై స్పీడ్ రైల్ కార్పొరేషన్ లిమిటెడ్ తన సమగ్ర ప్రాజెక్టు నివేదికలో పరందూర్‌ను కూడా ఓ స్టేషన్‌గా ప్రతిపాదించింది. తాజాగా టెండర్ నోటిఫికేషన్‌లో పరందూర్‌ను భవిష్యత్తు స్టేషన్‌గా గుర్తించారు.చెన్నై- బెంగళూరు హైస్పీడ్ రైలు కారిడార్‌లో మూడు సొరంగాలు.. మిగతా మార్గం ఎలివేటెడ్‌గా ఉండనుంది. పెరంబూర్, కొలత్తూర్, ఐసీఎఫ్, గ్రాండ్ నార్తర్న్ ట్రంక్ రోడ్డు, పాడి, చెన్నై బైపాస్, తిరువళ్లూరు హైవే, అన్ననూర్, పూందమల్లి, అరక్కోణం ఈ ఎలివేటెడ్ మార్గం

(మిగతా 2వ పేజీలో)

# మారని ట్రంప్


**భారత్ పై మళ్లీ టారిఫ్**

న్యూఢిల్లీ, జూలై 24, (వాయిస్‌టుడే) : అమెరికా అధ్యక్షుడు డొనాల్డ్ ట్రంప్ అన్నంత పని చేశారు. భారత్ సహా మరో 16 దేశాలపై కొత్త అదనపు సుంకాలు విధిస్తున్నట్లు ప్రకటించారు. కార్మికుల వెట్టిచాకిరీతో తయారైన ఉత్పత్తుల దిగుమతులపై నిషేధం అమలుకు సంబంధించిన విచారణ అనంతరం అమెరికా ఈ నిర్ణయం తీసుకుంది. భారత్ ఇప్పటికే విదేశీ వాణిజ్య విధానాన్ని సవరించినందుకు 12.5 శాతానికి బదులుగా 10 శాతం టారిఫ్స్ మాత్రమే విధించింది.భారత్-అమెరికా మధ్య ఒకవైపు ద్వైపాక్షిక వాణిజ్య ఒప్పందంపై చర్చలు కొనసాగుతున్నప్పటికీ.. అమెరికా మధ్యలోనే ఒక షాకింగ్ నిర్ణయం తీసుకుంది. భారత్ సహా మరో 16 దేశాల నుంచి దిగుమతి అయ్యే కొన్ని ఉత్పత్తులపై 10 శాతం అదనపు సుంకాల్ని విధిస్తున్నట్లు ప్రకటించింది. కార్మికుల బలవంతపు శ్రమతో (వెట్టిచాకిరి) తయారైన ఉత్పత్తుల దిగుమతుల్ని అడ్డుకునే నిబంధనల అమలుపై జరిపిన విచారణ అనంతరం ఈ నిర్ణయం తీసుకున్నట్లు అమెరికా ట్రేడ్ రిప్రజెంటేటివ్ వెల్లడించింది. ఈ సుంకాల గురించి యూఎస్ ప్రెసిడెంట్ ఎప్పటి నుంచో బెదిరిస్తూ వస్తుండగా తాజాగా వాటిని అమల్లోకి తెచ్చారు.అమెరికా ట్రేడ్ యాక్ట్ సెక్షన్ 301 కింది విచారణ చేపట్టింది. కార్మికుల వెట్టిచాకిరీతో తయారైన వస్తువుల దిగుమతుల్ని నిషేధించే చట్టాల్ని ఆయా చట్టాలు అమలు చేస్తున్నాయా లేదా అనే అంశాన్ని పరిశీలించింది. విచారణ అనంతరం నిషేధ నిబంధనలు అమలు చేసిన లేదా చేస్తామని హామీ ఇచ్చిన దేశాలకు 10 శాతం, అలాంటి చర్యలు తీసుకోని దేశాలకు 12.5 శాతం సుంకాల్ని విధించాలని నిర్ణయించింది.జూన్ 14న భారత్ తన విదేశీ వాణిజ్య విధానంలో మార్పులు చేసింది. కార్మికుల బలవంతపు శ్రమతో



తయారైన వస్తువుల దిగుమతుల్ని నిషేధించే నిబంధనల్ని చేర్చింది. దీంతో అమెరికా మొదట ప్రతిపాదించిన 12.5 శాతం అదనపు సుంకాలకు బదులు భారత్‌పై తగ్గించి 10 శాతం విధించింది. భారత్‌తో పాటు పాకిస్థాన్, బంగ్లాదేశ్, శ్రీలంక, కంబోడియా, యూకే ఇలా మొత్తం 17 దేశాలపై 10 శాతం అదనపు సుంకాలు అమలు చేయనున్నట్లు అమెరికా స్పష్టం చేసింది.ప్రస్తుతం ఇరు దేశాల మధ్య వాణిజ్య ఒప్పందంపై తొలి దశ చర్చలు జరుగుతున్నాయి. కేంద్ర వాణిజ్య శాఖ మంత్రి పీయూష్ గోయల్ ఇటీవల అమెరికా ట్రేడ్ రిప్రజెంటేటివ్ జేమిసన్ గ్రీర్‌తో సమావేశమయ్యారు. ఒప్పందానికి సంబంధించి ప్రాథమిక రూపురేఖలు ఇప్పటికే ఖరారైనట్లు సమాచారం. వీలైనంత త్వరలోనే ఈ ఒప్పందంపై సంతకాలు జరిగే అవకాశం ఉందని అధికారులు చెబుతున్నారు.'కార్మికుల వెట్టిచాకిరీతో తయారైన వస్తువులపై

(మిగతా 2వ పేజీలో)



## మోదీ సెల్ఫీ వీడియో ఎఫెక్ట్.. రాత్రికి రాత్రే 10 లక్షల ఫాలోవర్లు!

**పేపర్ లీక్‌లపై ప్రధాని మోదీ కీలక వీడియో సందేశం**

**ఒక్కసారిగా 10 లక్షల మంది పెరిగిన ఇన్‌స్టా ఫాలోవర్లు**

**మొత్తం ఫాలోవర్ల సంఖ్య 101 మిలియన్లకు చేరిక**

**దోషులకు కఠిన శిక్షలు తప్పవని విద్యార్థులకు హామీ**

**ప్రపంచంలోనే అత్యధిక ఫాలోవర్లు ఉన్న నేతగా మోదీ**

ప్రశ్నపత్రాల లీకేజీ అంశంపై ప్రధానమంత్రి నరేంద్ర మోదీ సోషల్ మీడియాలో పోస్ట్ చేసిన ఓ వీడియో సంచలనం సృష్టిస్తోంది. ఈ విషయంపై ఆయన ఇచ్చిన భరోసాకు ప్రజల నుంచి విస్తృత ఆమోదం లభించిందనడానికి నిదర్శనంగా.. రాత్రికి రాత్రే ఆయన ఇన్‌స్టాగ్రామ్ ఖాతాలో దాదాపు 10 లక్షల మంది కొత్త ఫాలోవర్లు చేరారు. దీంతో ఆయన మొత్తం ఫాలోవర్ల సంఖ్య 101 మిలియన్ల (10.1 కోట్లు) మైలురాయిని దాటింది. గురువారం రాత్రి ప్రధాని పోస్ట్ చేసిన ఈ సెల్ఫీ వీడియోలో, పేపర్ లీక్‌ల సమస్యపై

(మిగతా 2వ పేజీలో)

# జహీరాబాద్-సంగారెడ్డి జాతీయ రహదారిని ఆరు లేన్లుగా విస్తరించాలి

### ఎంపీ వద్దిరాజుతో కలిసి కేంద్ర మంత్రి నితిన్ గడ్కరీని కలిసిన ఎమ్మెల్యేలు మాణిక్‌రావు, చింతా ప్రభాకర్



న్యూఢిల్లీ, జూలై 24 (వాయిస్ టుడే న్యూస్): జాతీయ రహదారి-65లోని జహీరాబాద-సంగారెడ్డి మార్గాన్ని ప్రస్తుతం ఉన్న నాలుగు లేన్ల నుంచి ఆరు లేన్లకు విస్తరించాల్సిందిగా జహీరాబాద్ ఎమ్మెల్యే కోనింటి మాణిక్‌రావు, సంగారెడ్డి ఎమ్మెల్యే చింతా ప్రభాకర్ కేంద్ర రోడ్డు రవాణా, జాతీయ రహదారుల శాఖ మంత్రి నితిన్ జైరాం గడ్కరీని కోరారు. బీఆర్‌ఎస్ పార్లమెంటరీ పార్టీ నాయకుడు, రాజ్యసభ సభ్యుడు వద్దిరాజు రవిచంద్రతో కలిసి శుక్రవారం ఢిల్లీలో కేంద్ర మంత్రిని కలిసి వినతిపత్రం సమర్పించారు. వినతిపత్రంలో ఎన్‌హెచ్-65 దేశంలోని అత్యంత కీలక జాతీయ రహదారుల్లో ఒకటని, జహీరాబాద్--సంగారెడ్డి మార్గం పశ్చిమ తెలంగాణను హైదరాబాద్‌తో పాటు కర్ణాటక, మహారాష్ట్ర రాష్ట్రాలతో అనుసంధానించే ప్రధాన రవాణా మార్గమని పేర్కొన్నారు. జహీరాబాద్‌లో నేషనల్ ఇన్వెస్ట్‌మెంట్ అండ్ మాన్యుఫ్యాక్చరింగ్ జోన్ (నిమ్జ్), ఇండస్ట్రియల్ స్మార్ట్ సిటీ, లాజిస్టిక్స్ పార్కులు, ఆటోమొబైల్, ఔషధ, గిడ్డంగుల పరిశ్రమలు వేగంగా అభివృద్ధి చెందుతున్న నేపథ్యంలో ఈ మార్గంలో పారిశ్రామిక, వాణిజ్య రవాణా గణనీయంగా పెరిగిందని వివరించారు. భవిష్యత్తులో పరిశ్రమల విస్తరణతో ట్రాఫిక్ మరింత పెరిగే అవకాశం ఉన్నందున రహదారి విస్తరణ అత్యవసరమని తెలిపారు. ప్రతిరోజూ వేలాది మంది ఉద్యోగులు, పారిశ్రామిక కార్మికులు, వ్యాపారులు, విద్యార్థులు, రైతులు ఈ మార్గంలో ప్రయాణిస్తున్నారని, భారీ కంటైనర్ లారీలు, మల్టీ యాక్సిల్ వాహనాలు, పెట్రోలియం ట్యాంకర్లు, సరుకు రవాణా వాహనాలు, ప్రయాణికుల బస్సుల రాకపోకలతో ట్రాఫిక్ తీవ్రంగా పెరిగిందని పేర్కొన్నారు. సంగారెడ్డి జిల్లా నుంచి హైదరాబాద్‌కు వెళ్లే ప్రధాన మార్గం ఇదే కావడంతో ప్రభుత్వ కార్యాలయాలు, విద్యాసంస్థలు, పరిశ్రమలు, ఆసుపత్రులకు చేరుకునే ప్రజలు ఇబ్బందులు ఎదుర్కొంటున్నారని తెలిపారు. ట్రాఫిక్ రద్దీ కారణంగా అత్యవసర వైద్య సేవలకు వెళ్లే అంబులెన్స్‌లు ఆలస్యంగా చేరుతున్నాయని, దీంతో ప్రాణాపాయ పరిస్థితులు ఏర్పడుతున్నాయని ఆందోళన వ్యక్తం చేశారు. ప్రస్తుతం ఉన్న నాలుగు లేన్ల రహదారి పెరుగుతున్న ట్రాఫిక్‌కు సరిపోవడం లేదని, భారీ వాహనాల రద్దీ, ఓవర్‌టేకింగ్‌కు తగిన అవకాశం లేకపోవడంతో ప్రమాదాలు కూడా పెరుగుతున్నాయని వినతిపత్రంలో వివరించారు.

**ఆరు లేన్ల విస్తరణతో కలిగే ప్రయోజనాలు**

ఎన్‌హెచ్-65పై పెరుగుతున్న ట్రాఫిక్‌కు శాశ్వత పరిష్కారం.

- జహీరాబాద్--సంగారెడ్డి--హైదరాబాద్ మధ్య రవాణా అనుసంధానం మెరుగుదల.
- పరిశ్రమల సరుకు రవాణా, లాజిస్టిక్స్ సేవల వేగవంతం.
- నిమ్జ్, ఇండస్ట్రియల్ స్మార్ట్ సిటీ తదితర పారిశ్రామిక ప్రాంతాలకు మెరుగైన కనెక్టివిటీ.
- అంబులెన్స్‌లు, అత్యవసర వైద్య సేవలకు వేగవంతమైన రాకపోకలు.
- ట్రాఫిక్ రద్దీ, ప్రయాణ సమయం, రవాణా వ్యయాల తగ్గుదల.
- రోడ్డు ప్రమాదాల తగ్గింపు, ప్రజల భద్రత పెంపు.
- పరిశ్రమలు, వాణిజ్యం, పెట్టుబడులు, ఉపాధి అవకాశాలకు మరింత ఊతం.

జహీరాబాద్--సంగారెడ్డి జాతీయ రహదారిని ఆరు లేన్లుగా విస్తరించడం ప్రజల భద్రత, పారిశ్రామిక వృద్ధి, లాజిస్టిక్స్ సామర్థ్యం, ప్రాంతీయ ఆర్థికాభివృద్ధికి వ్యూహాత్మక పెట్టుబడిగా నిలుస్తుందని ఎమ్మెల్యేలు పేర్కొన్నారు. ఈ ప్రాజెక్టుకు అవసరమైన పరిపాలనా అనుమతులు మంజూరు చేసి, తగిన నిధులు విడుదల చేయాలని కేంద్ర మంత్రి గడ్కరీని కోరారు. ఈ సందర్భంగా ఎంపీ వద్దిరాజు రవిచంద్ర, ఎమ్మెల్యేలు మాణిక్‌రావు, చింతా ప్రభాకర్‌తో పాటు బీఆర్‌ఎస్ సీనియర్ నాయకులు శివకుమార్, భాస్కర్ కేంద్ర మంత్రి నితిన్ గడ్కరీని శాలువాతో సన్మానించారు.

# ధర్మేంద్ర ప్రధాన్ రాజీనామా చేశాకే 'నీట్'పై చర్చ: రాహుల్ గాంధీ

**ధర్మేంద్ర ప్రధాన్ రాజీనామా చేసేవరకు నీట్‌పై చర్చ ఉండదన్న రాహుల్**

**నీట్ వివాదంపై చర్చకు సిద్ధంగా ఉన్నామన్న కేంద్రమంత్రి కిరణ్ రిజిజు**

**సభలో తన మైక్‌ను లాగేసుకున్నారని రాహుల్ గాంధీ ఆరోపణ**

**విద్యార్థులకు ప్రధాని మోదీ క్షమాపణ చెప్పాలని విపక్షాల డిమాండ్**

**మంత్రి రాజీనామా డిమాండ్‌తో పార్లమెంటులో కొనసాగుతున్న ప్రతిష్టంభన**

నీట్ పేపర్ లీక్ వ్యవహారంలో కేంద్ర విద్యాశాఖ మంత్రి ధర్మేంద్ర ప్రధాన్ రాజీనామా చేసే వరకు లోక్‌సభలో ఎలాంటి చర్చకూ ఒప్పుకునేది లేదని విపక్ష నేత (ఎల్ఓపీ) రాహుల్ గాంధీ శుక్రవారం స్పష్టం చేశారు. మంత్రిని పదవి నుంచి తొలగించాకే తదుపరి సంభాషణ ఉంటుందని ఆయన తేల్చిచెప్పారు. విపక్షాల ఆందోళనల నడుమ లోక్‌సభ వాయిదా పడిన కాసేపటికే ఈ పరిణామం చోటుచేసుకుంది. అంతకుముందు, పేపర్ లీకేజీల అంశంపై చర్చకు ప్రభుత్వం సిద్ధంగా ఉందని పార్లమెంటరీ వ్యవహారాల మంత్రి కిరణ్ రిజిజు సభలో ప్రకటించారు. పేపర్ లీక్‌లను అరికట్టేందుకు కఠిన చట్టాలు తెస్తామని ప్రధాని నరేంద్ర మోదీ ఇప్పటికే హామీ ఇచ్చారని గుర్తుచేస్తూ, రాహుల్ గాంధీ చర్చకు సహకరించాలని రిజిజు కోరారు. అనంతరం పార్లమెంట్ వెలుపల మీడియాతో మాట్లాడిన రాహుల్ గాంధీ, సభలో తనకు మాట్లాడే అవకాశం ఇవ్వలేదని, తన మైక్‌ను లాగేసుకున్నారని ఆరోపించారు.



విద్యార్థుల తరపున విపక్షాలు మూడు ప్రధాన డిమాండ్లు చేస్తున్నాయని ఆయన పునరుద్ఘాటించారు. అవి:

1. "అవినీతిపరుడైన" విద్యాశాఖ మంత్రి ధర్మేంద్ర ప్రధాన్ వెంటనే రాజీనామా చేయాలి. 2. నిరసన చేస్తున్న విద్యార్థులపై దాడి చేసి, కొట్టిన వారిపై చర్యలు తీసుకోవాలి. 3. విద్యార్థులకు ప్రధాని నరేంద్ర మోదీ క్షమాపణ చెప్పాలి.

"ధర్మేంద్ర ప్రధాన్‌ను పదవి నుంచి తొలగించే వరకు మేం ఎలాంటి చర్చలు జరపబోం," అని రాహుల్ దృఢంగా చెప్పారు. వర్షాకాల సమావేశాలు ప్రారంభమైన నాటి నుంచి నీట్-యూజీ పరీక్ష పత్రాల లీకేజీ అంశం పార్లమెంటును కుదిపేస్తోంది. ప్రభుత్వం ఇప్పటికే పేపర్ లీక్‌లకు వ్యతిరేకంగా కొత్త చట్టం తెచ్చామని చెబుతున్నప్పటికీ, మంత్రి రాజీనామా చేయాల్సిందేనని విపక్షాలు పట్టుబడుతున్నాయి. ఈ వివాదంపై ప్రతిష్టంభన కొనసాగుతోంది.

# అమెరికా రోడ్డు ప్రమాదంలో తెలంగాణ యువకుడి మృతి.. విషాదంలో కుటుంబం

**రోడ్డు ప్రమాదంలో తీవ్రంగా గాయపడ్డ నిత్యానంద రెడ్డి**

**చికిత్స పొందుతూ బ్రెయిన్ డెడ్‌తో మృతి చెందినట్లు నిర్ధారణ**

**ఎంఎస్ పూర్తి చేసి డెట్రాయిట్‌లో ఉద్యోగం చేస్తున్న యువకుడు**

అమెరికాలో ఉన్నత చదువులు చదివి ఉద్యోగంలో స్థిరపడిన తెలంగాణ యువకుడు రోడ్డు ప్రమాదంలో దుర్మరణం పాలయ్యాడు. నిర్మల్ జిల్లాకు చెందిన నిత్యానంద రెడ్డి (26) చికిత్స పొందుతూ కన్నుమూశాడు. బ్రెయిన్ డెడ్ కారణంగా అతను మరణించినట్లు వైద్యులు నిర్ధారించారు. ఈ వార్త తెలియడంతో అతని స్వగ్రామంలో విషాద ఛాయలు అలుముకున్నాయి. వివరాల్లోకి వెళితే.. నిర్మల్ జిల్లా లక్ష్మణచాంద మండలం నర్సాపూర్ (డబ్ల్యూ) గ్రామానికి చెందిన నిత్యానంద రెడ్డి, అమెరికాలో ఎంఎస్ పూర్తి చేశాడు. అనంతరం మిషిగన్ రాష్ట్రంలోని డెట్రాయిట్‌లో నివాసం ఉంటూ ఉద్యోగం చేస్తున్నాడు. గత శనివారం తన బైక్‌పై బయటకు వెళ్లగా, వేగంగా వచ్చిన ఓ కారు బలంగా ఢీకొట్టింది. ఈ ప్రమాదంలో నిత్యానంద రెడ్డి తలకు తీవ్ర గాయాలయ్యాయి. స్నేహితులు వెంటనే అతడిని ఆసుపత్రికి తరలించారు. అక్కడ చికిత్స పొందుతున్న సమయంలోనే అతని పరిస్థితి విషమించింది. నిన్న బ్రెయిన్ డెడ్ కావడంతో మరణించినట్లు వైద్యులు ప్రకటించారు. ఈ సమాచారాన్ని కుటుంబ




సభ్యులకు అందించారు. ఒక్కగానొక్క కొడుకు మరణవార్త విని తల్లిదండ్రులు, కుటుంబ సభ్యులు కన్నీరుమున్నీరవుతున్నారు.

## జోగి రమేశ్ కుటుంబంపై మరో వివాదం... పోలీసులకు ఫిర్యాదు చేసిన కోడలు మేఘన



మాజీ మంత్రి, వైసీపీ సీనియర్ నేత జోగి రమేశ్ కుటుంబం తీవ్ర ఆరోపణలు ఎదుర్కొంటోంది. తనను వరకట్నం కోసం వేధిస్తున్నారని, శారీరకంగా, మానసికంగా హింసిస్తున్నారని ఆరోపిస్తూ ఆయన కోడలు మేఘన పోలీసులను ఆశ్రయించారు. ఆమె ఫిర్యాదు మేరకు జోగి రమేశ్, ఆయన కుమారుడు రాజీవ్ సహా కుటుంబ సభ్యులు 11 మందిపై పోలీసులు గృహ హింస కేసు నమోదు చేశారు. వివరాల్లోకి వెళితే, జోగి రమేశ్ కుమారుడు రాజీవ్‌తో మేఘనకు గత ఏడాది మే నెలలో వివాహం జరిగింది. పెళ్లైన కొన్నాళ్ల నుంచే అదనపు కట్నం కోసం భర్త రాజీవ్, అత్తమామలు, ఇతర కుటుంబ సభ్యులు తనను వేధించడం ప్రారంభించారని మేఘన తన ఫిర్యాదులో పేర్కొన్నారు. ఈ విషయంపై పెద్దల సమక్షంలో పలుమార్లు పంచాయితీలు జరిగినా ఫలితం లేకపోయిందని, వేధింపులు మరింత ఎక్కువయ్యాయని ఆమె ఆవేదన వ్యక్తం చేశారు. ఈ క్రమంలోనే తనకు ప్రాణహాని ఉందని భావించిన మేఘన, ఎన్టీఆర్ జిల్లా ఇబ్రహీంపట్నం పోలీస్ స్టేషన్‌లో ఫిర్యాదు చేశారు. ఆమె ఫిర్యాదు ఆధారంగా పోలీసులు గృహ హింస, వరకట్న వేధింపులు, మోసం, హత్యాయత్నం వంటి తీవ్రమైన సెక్షన్ల కింద జోగి రమేశ్, ఆయన కుమారుడు రాజీవ్ సహా మొత్తం 11 మందిపై కేసు నమోదు చేశారు. ఈ కేసుపై పోలీసులు దర్యాప్తు ప్రారంభించారు. ఫిర్యాదులో పేర్కొన్న అంశాలను క్షుణ్ణంగా పరిశీలిస్తున్నామని, సాక్ష్యాధారాలు సేకరించి త్వరలోనే నిందితులను విచారిస్తామని ఇబ్రహీంపట్నం పోలీసులు తెలిపారు.

## మోదీ సెల్ఫీ వీడియో ఎఫెక్ట్.. రాత్రికి రాత్రే 10 లక్షల ఫాలోవర్లు!

విద్యార్థులు, వారి తల్లిదండ్రులు పడుతున్న తీవ్రమైన ఆవేదనను తాను అర్థం చేసుకోగలనని పేర్కొన్నారు. గత రెండున్నర నెలలుగా కేంద్ర ప్రభుత్వం ఈ విషయంపై కఠిన చర్యలు తీసుకుంటోందని, ఇప్పటికే బాధ్యులైన వారిని అరెస్ట్ చేసి జైలుకు పంపినట్లు తెలిపారు. విద్యార్థుల భవిష్యత్తును కాపాడటమే తమ ప్రభుత్వ ప్రథమ కర్తవ్యమని మోదీ స్పష్టం చేశారు. ఇటీవల దాదాపు 22 లక్షల మంది విద్యార్థుల కోసం ఎలాంటి జాప్యం లేకుండా పరీక్షలు నిర్వహించామని, కేవలం ఐదు రోజుల క్రితం జులై 19న ఫలితాలు కూడా ప్రకటించామని గుర్తుచేశారు. దేశవ్యాప్తంగా విజయం సాధించిన విద్యార్థుల నుంచి ఆనందకరమైన వార్తలు వస్తున్నాయని అన్నారు. ఇంతటితోనే తమ ప్రభుత్వం సంతృప్తి పడదని, పరీక్షల అక్రమాలకు పాల్పడేవారికి కఠిన శిక్షలు విధించేలా ఫాస్ట్-ట్రాక్ కోర్టులను ఏర్పాటు చేయడానికి ఒక బలమైన ప్రతిపాదనను తాను వ్యక్తిగతంగా సిద్ధం చేశానని ఆయన వెల్లడించారు. ఈ పరిణామం ప్రపంచ వేదికపై ప్రధాని మోదీకి డిజిటల్ మాధ్యమాల్లో ఉన్న భారీ ఆదరణను మరోసారి రుజువు చేసింది. ప్రపంచవ్యాప్తంగా అత్యధిక మంది ఫాలోవర్లు ఉన్న రాజకీయ నాయకుడిగా, ప్రపంచ నేతగా ఆయన కొనసాగుతున్నారు. అమెరికా అధ్యక్షుడు డొనాల్డ్ ట్రంప్ వంటి ఇతర ప్రముఖ అంతర్జాతీయ నేతలతో పోలిస్తే మోదీ ఫాలోవర్ల సంఖ్య రెట్టింపు కంటే ఎక్కువగా ఉండటం గమనార్హం. ఈ వీడియో ద్వారా అసమ్మతి తెలిపేవారితో చర్చకు సిద్ధమనే సంకేతం ఇస్తూనే, అవినీతిపై తన ప్రభుత్వ జీరో టాలరెన్స్ విధానాన్ని చాటుకున్నారని విశ్లేషకులు భావిస్తున్నారు.

## యువత స్వరం మారుతోంది.. కేంద్రం సమాధానం చెప్పాల్సిందే..

సంఘీభావం తెలిపారు. ఈ సందర్భంగా విద్యార్థులను ఉద్దేశించి ప్రసంగించిన కేటీఆర్ కేంద్ర ప్రభుత్వంపై తీవ్ర విమర్శలు గుప్పించారు. పేపర్ లీకులు, నిరుద్యోగం, ఉద్యోగాల భర్తీలో వైఫల్యం, విద్యా వ్యవస్థలో సంస్కరణలు లేకపోవడం వల్ల దేశవ్యాప్తంగా యువత ఆందోళన చెందుతోందని కేటీఆర్ పేర్కొన్నారు. సంవత్సరానికి రెండు కోట్ల ఉద్యోగాలు ఇస్తామని ఇచ్చిన హామీని కేంద్ర ప్రభుత్వం నిలబెట్టుకోలేదని విమర్శించారు. మేక్ ఇన్ ఇండియా పేరుతో హామీలు ఇచ్చి, చివరకు లీక్ ఇన్ ఇండియాగా మార్చేశారు అని వ్యాఖ్యానించారు. ఢిల్లీలో విద్యార్థులపై నమోదైన కేసులను వెంటనే బేషరతుగా ఉపసంహరించుకోవాలని, వారిపై జరిగిన పోలీసు దాడులకు కేంద్ర ప్రభుత్వం క్షమాపణ చెప్పాలని డిమాండ్ చేశారు. కేంద్ర విద్యాశాఖ మంత్రి ధర్మేంద్ర ప్రధాన్ రాజీనామా చేయాలని కోరారు. పేపర్ లీకులపై ప్రధాని నరేంద్ర మోడీ ఎందుకు స్పందించడం లేదని ప్రశ్నించారు. విద్యార్థుల ఉద్యమానికి రాజకీయ రంగు పులమొద్దని, ఈ నిరసనలో పార్టీ జెండాలు లేదా రాజకీయ అజెండా లేదని స్పష్టం చేశారు. విద్యార్థులు స్వతంత్రంగా చేస్తున్న పోరాటానికి మద్దతు తెలిపేందుకే బీఆర్ఎస్ వచ్చిందని చెప్పారు. విద్యార్థుల ఉద్యమాన్ని ఏ రాజకీయ పార్టీ కూడా హైజాక్ చేయరాదని సూచించారు. తెలంగాణ ముఖ్యమంత్రి రేవంత్ రెడ్డిపై నా కేటీఆర్ విమర్శలు చేశారు. కేంద్ర ప్రభుత్వాన్ని ప్రశ్నించే బదులు బీఆర్ఎస్ ను లక్ష్యంగా చేసుకోవడం సరైన విధానం కాదన్నారు. ఢిల్లీలో విద్యార్థుల పక్షాన నిలబడే ధైర్యం రాష్ట్ర ప్రభుత్వానికి లేదని ఆరోపించారు. తెలంగాణ ఉద్యమ స్ఫూర్తితోనే విద్యార్థుల హక్కుల కోసం బీఆర్ఎస్ పోరాడుతుందని, అవసరమైతే ఢిల్లీకి వెళ్లి కూడా విద్యార్థుల తరఫున గళమెత్తుతామని కేటీఆర్ స్పష్టం చేశారు. విద్యార్థులు, యువత న్యాయం కోసం చేస్తున్న ఉద్యమానికి బీఆర్ఎస్ సంపూర్ణ మద్దతు కొనసాగుతుందని ఆయన ప్రకటించారు. ఈ నిరసన కార్యక్రమానికి విద్యార్థులు, యువతీ యువకులు పాల్గొని కేంద్ర ప్రభుత్వానికి వ్యతిరేకంగా నినాదాలు చేశారు.

## బుల్లెట్ ట్రైన్ కోసం టెండర్లు

సాగుతుంది. అక్కడ నుంచి చిత్తూరు, కోలార్, కోడిహళ్లి, వైట్‌ఫీల్డ్ మీదుగా బెంగళూరులోని బైయప్పనహళ్లి వద్ద ముగుస్తుంది. ఈ హైస్పీడ్ రైల్ కారిడార్ ప్రాజెక్టు వ్యయ అంచనా మొత్తం రూ.18 వేల కోట్లు. అయితే, సవరించిన అలైన్‌మెంట్ స్టడీ రిపోర్ట్‌ను కాంట్రాక్టర్ సమర్పించిన తర్వాత తుది వ్యయం ఖరారవుతుంది. ప్రాజెక్టు కోసం 41 గ్రామాల్లో భూసేకరణ ప్రక్రియ ఇప్పటికే కొనసాగుతోంది. చెన్నై సెంట్రల్ స్టేషన్ వద్ద 1.5 కిలోమీటర్, ఆంధ్రప్రదేశ్‌లోని కౌండిన్య వన్యప్రాణి అభయారణ్యం పరిధిలోని 11.8 కిలోమీటర్లు.. బెంగళూరు అర్బన్ ప్రాంతంలో 14.7 కిలోమీటర్ల మేర సొరంగాలు నిర్మించాలని ప్రతిపాదించారు. మొత్తం 28 కిలోమీటర్లు మేర రైలు భూగర్భంలోనే ప్రయాణిస్తాయి. ఈ కారిడార్‌ను 2035 నాటికి పూర్తి చేయాలనేది అధికారుల అంచనా. ప్రాజెక్టు పూర్తయిన తర్వాత చెన్నై నుంచి బెంగళూరుకు ప్రయాణ సమయం గణనీయంగా తగ్గుతుంది. గంటకు 350 కిలోమీటర్ల వేగంతో ఈ రైలు ప్రయాణిస్తుందని భావిస్తున్నారు. ప్రస్తుతం బెంగళూరు- చెన్నై మధ్య రైల్లో ప్రయాణానికి సుమారుగా 7 గంటల పడుతుండగా.. ఈ కారిడార్‌తో 3 గంటల వరకు సమయం తగ్గనుంది. నిబంధనల ప్రకారం తొలి స్టేషన్ చెన్నై సబర్బన్ స్టేషన్‌కు పశ్చిమంగా ఏర్పాటు కానుంది. అక్కడ నుంచి చెన్నై సెంట్రల్, పక్కనే మెట్రో స్టేషన్‌కు అనుసంధానం అవుతుంది.

## మారని ట్రంప్

చర్యలు తీసుకుంటున్న దేశాల్ని స్వాగతిస్తున్నామని' యూఎస్ ట్రేడ్ రిప్రజెంటేటివ్ జేమిసన్ గ్రీర్ చెప్పారు. ఈ చర్యల ద్వారా మానవ హక్కుల పరిరక్షణతో పాటు అంతర్జాతీయ వాణిజ్యంలో సమాన అవకాశాలు కల్పించాలనేది తమ లక్ష్యమని పేర్కొన్నారు. ప్రస్తుతం విధించిన అదనపు టారిఫ్స్ 10 శాతానికి పరిమితమైనప్పటికీ అమెరికా మార్కెట్‌కు ఎగుమతి చేసే కొన్ని రంగాలపై అదనపు వ్యయభారం పడే అవకాశం ఉంది. ఇప్పటికే సుంకాలు అమల్లో ఉండగా.. ఎంపిక చేసిన వస్తువులపై ఈ అదనపు సుంకాల భారం పడనుంది. అయితే వాణిజ్య ఒప్పందం కుదిరితే భవిష్యత్తులో ఈ సుంకాల భారం తప్పే అవకాశం ఉందని నిపుణులు భావిస్తున్నారు.

## ఢిల్లీలో జరిగిన నీట్ ఆందోళనల్లో కేసీఆర్ ఎందుకు లేరు?: మహేశ్ కుమార్ గౌడ్

ఢిల్లీలో జరిగిన విద్యార్థుల ఆందోళన కార్యక్రమాల్లో బీఆర్ఎస్ అధినేత కేసీఆర్ ఎందుకు పాల్గొనలేదని టీపీసీసీ అధ్యక్షుడు మహేశ్ కుమార్ గౌడ్ ప్రశ్నించారు. బీజేపీతో ఉన్న లోపాయకారీ ఒప్పందం కారణంగానే బీఆర్ఎస్ నేతలు ఢిల్లీకి వెళ్లి నిరసన తెలపలేకపోయారని ఆయన విమర్శించారు. గత పార్లమెంట్ ఎన్నికల్లో సున్నా సీట్లు తెచ్చుకుని, వారి ఎంపీ స్థానాలను బీజేపీకి దానం చేశారని ఆరోపించారు. దేశంలో పలు ప్రాంతీయ పార్టీల వలే బీఆర్ఎస్ కూడా బీజేపీ గుప్పిట్లోనే ఉందనేది పచ్చి నిజమని, అందుకే గడిచిన పదేళ్లలో బీజేపీ ప్రతిపాదించిన బిల్లులన్నింటికీ బీఆర్ఎస్ మద్దతుగా నిలిచిందని వ్యాఖ్యానించారు. ముఖ్యమంత్రి రేవంత్ రెడ్డి స్వయంగా ఢిల్లీకి వెళ్లకపోయినా, నీట్ ఉద్యమానికి పూర్తిస్థాయిలో మద్దతుగా నిలిచారని అన్నారు. నెల రోజులుగా నీట్ సమస్యపై స్పందించని బీఆర్ఎస్ నేతలు, ఇప్పుడు ధర్నా చౌక్ వద్ద కూర్చుని నాటకాలు ఆడుతున్నారని మహేశ్ కుమార్ గౌడ్ మండిపడ్డారు. బీఆర్ఎస్ ఎన్ని వేషాలు వేసినా ప్రజలు ఇక నమ్మే పరిస్థితి లేదని, విశ్వవిద్యాలయాల ప్రాంగణాల్లోకి వెళ్లే ధైర్యం వారికి ఉందా అని నిలదీశారు. గత పాలనలో ఎంతోమంది విద్యార్థుల బలవన్మరణాలకు, నిరుద్యోగుల ఆత్మహత్యలకు బాధ్యులెవరని ప్రశ్నించారు. కేవలం తమ రాజకీయ ప్రయోజనాల కోసమే నిరుద్యోగులను వాడుకున్నారని విమర్శించారు. గత ప్రభుత్వ హయాంలో సాగిన పోలీసు రాజ్యం, విచ్చలవిడిగా జరిగిన ఇసుక మాఫియా దోపిడీని తెలంగాణ ప్రజలు ఇంకా మరిచిపోలేదని ఆయన ధ్వజమెత్తారు. నీళ్ల ప్రాజెక్టుల గురించి హరీశ్ రావు మాట్లాడుతున్నారని, కానీ వారి పాలనలో నీళ్ల పేరుతో జరిగిన భారీ దోపిడీ, అక్రమాలను ప్రజలు ఎప్పటికీ గుర్తుంచుకుంటారని స్పష్టం చేశారు.

## వైరల్ వీడియో కేసులో తీర్పు

### బాలుడికి వినూత్న శిక్ష విధించిన జువైనల్ బోర్డు

**నిందితుడైన మైనర్‌కు నెల రోజుల సామాజిక సేవ శిక్ష విధింపు**

**రోజూ ఉదయం 10 నుంచి 2 వరకు జువైనల్ బోర్డులో రిపోర్ట్ చేయాలని ఆదేశం**

గతేడాది తెలంగాణవ్యాప్తంగా సంచలనం సృష్టించిన చాదర్‌ఘాట్ ఆటో వేధింపుల కేసులో నాంపల్లి జువైనల్ జస్టిస్ బోర్డు కీలక తీర్పు వెలువరించింది. ఈ కేసులో నిందితుడిగా ఉన్న మైనర్‌కు నెల రోజుల పాటు సామాజిక సేవ (కమ్యూనిటీ సర్వీస్) చేయాలని ఆదేశించింది. నిందితుడిలో బాధ్యతాయుతమైన ప్రవర్తనను పెంపొందించడం, అతడిని సంస్కరించడమే లక్ష్యంగా ఈ తీర్పునిచ్చినట్లు బోర్డు పేర్కొంది. బోర్డు ఆదేశాల ప్రకారం.. సదరు బాలుడు నెల రోజుల పాటు ప్రతిరోజూ ఉదయం 10 గంటల నుంచి మధ్యాహ్నం 2 గంటల వరకు జువైనల్ జస్టిస్ బోర్డు కార్యాలయంలో హాజరై రిపోర్ట్ చేయాల్సి ఉంటుంది. 2023 నవంబర్ 7వ తేదీ రాత్రి, హైదరాబాద్‌లోని చాదర్‌ఘాట్ వంతెనపై కదులుతున్న ఆటోలో ఒక మహిళను వేధించిన ఘటనకు సంబంధించిన వీడియో సోషల్ మీడియాలో వైరల్ అయింది. ఈ వీడియోపై పెద్ద ఎత్తున దుమారం రేగడంతో చాదర్‌ఘాట్ పోలీసులు సుమోటోగా కేసు నమోదు చేశారు. పెట్రోలింగ్ బృందం సమాచారంతో దర్యాప్తు చేపట్టిన పోలీసులు నిందితుడిని అదుపులోకి తీసుకున్నారు. విచారణలో నిందితుడు మైనర్ అని తేలడంతో కేసును జువైనల్ జస్టిస్ బోర్డుకు బదిలీ చేశారు. ఈ కేసు ఫైలును తదుపరి చట్టపరమైన చర్యల కోసం 5వ వీఏసీజేఎం (వాజజీవీ) కోర్టుకు పంపినట్లు చాదర్‌ఘాట్ ఇన్స్‌పెక్టర్ తెలిపారు.

# ధర్నా చౌక్‌కి కదిలిన పటాన్చెరు యువతరం

**ఎమ్మెల్యే గూడెం మహిపాల్ రెడ్డి నేతృత్వంలో 300కు పైగా వాహనాలతో భారీ ర్యాలీ..**


**విద్యార్థుల జీవితాలతో కేంద్రం చెలగాటం..**

**ప్రజాస్వామ్య భారతదేశంలో ప్రశ్నించడమే నేరమా..**

**విద్యార్థుల పోరాటానికి బిఆర్ఎస్ సంపూర్ణ మద్దతు..**

**పటాన్చెరు శాసనసభ్యులు గూడెం మహిపాల్ రెడ్డి..**

పటాన్ చెరు (వాయిస్ టుడే): కేంద్రంలోని బిజెపి ప్రభుత్వం విద్యార్థుల జీవితాలతో చెలగాటమాడుతూ.. ప్రశ్నించిన వారిపై దమనకాండ కొనసాగిస్తోందని పటాన్చెరు శాసనసభ్యులు గూడెం మహిపాల్ రెడ్డి ఆగ్రహం వ్యక్తం చేశారు. తమ భవిష్యత్తు కోసం పోరాటం చేస్తున్న విద్యార్థి లోకానికి బిఆర్ఎస్ పార్టీ సంపూర్ణ మద్దతు ఉంటుందని ఆయన తెలిపారు. దేశ రాజధాని ఢిల్లీలో విద్యార్థులు, యువతపై కేంద్రంలోని ఎన్డీఏ ప్రభుత్వం చేస్తున్న దమనకాండకు వ్యతిరేకంగా శుక్రవారం భారత రాష్ట్ర సమితి విద్యార్థి విభాగం ఆధ్వర్యంలో హైదరాబాద్ లోని ధర్నా చౌక్ లో చేపట్టిన నిరసన కార్యక్రమానికి పటాన్చెరు ఎమ్మెల్యే గూడెం మహిపాల్ రెడ్డి ఆధ్వర్యంలో వందలాదిమంది




విద్యార్థులు, యువకులు ద్విచక్ర వాహనాలు, 300 పైగా కార్లలో ర్యాలీగా బయలుదేరి వెళ్లారు. పటాన్చెరు డివిజన్ పరిధిలోని జిఎంఆర్ కన్వెన్షన్ సెంటర్ వద్ద జెండా ఊపి ర్యాలీని ప్రారంభించారు.

ఈ సందర్భంగా ఆయన మాట్లాడుతూ కేంద్రంలోని ప్రధాని నరేంద్ర మోడీ నేతృత్వంలోని ప్రభుత్వం విద్యారంగాన్ని భ్రష్టు పట్టిస్తోందని విమర్శించారు. గత 12 సంవత్సరాల ఎన్డీఏ ప్రభుత్వ హయాంలో 158 పరీక్షల ప్రశ్నాపత్రాలు లీక్ అయ్యాయని పేర్కొన్నారు. నీట్ వంటి కీలకమైన జాతీయ స్థాయి పరీక్షల ప్రశ్నాపత్రాలు లీక్ కావడం మూలంగా లక్షలాది మంది విద్యార్థుల జీవితాలు అగమ్యగోచరంగా మారుతున్నాయని ఆవేదన వ్యక్తం చేశారు. నేషనల్ టెస్టింగ్ ఏజెన్సీ పనితీరులో పారదర్శకత కరువైందని.. బాధ్యులపై కఠిన చర్యలు తీసుకోవడంలో ప్రభుత్వం విఫలమైందని విమర్శించారు. ప్రశ్నాపత్రాల లీకేజీ అంశంలో న్యాయం చేయాలంటూ లక్షలాదిమంది విద్యార్థులు ఢిల్లీ జంతర్ మంతర్ వేదికగా శాంతియుత నిరసన ప్రదర్శనలు చేపడుతుంటే.. అత్యంత పాషవికంగా లాఠీచార్జీలు, టియర్ గ్యాస్ ప్రయోగిస్తూ కేంద్ర ప్రభుత్వం నియంత పరిపాలన కొనసాగిస్తుందని దుయ్యబట్టారు.

ప్రజాస్వామ్య భారతదేశంలో ప్రశ్నించడమే నేరంగా మారిందని ఆవేదన వ్యక్తం చేశారు. విద్యార్థుల పోరాటానికి బిఆర్ఎస్ పార్టీ సంపూర్ణ మద్దతు అందిస్తుందని తెలిపారు. ఈ కార్యక్రమంలో బిఆర్ఎస్ పార్టీ కోఆర్డినేటర్ ఆదర్శ్ రెడ్డి, ప్రజా ప్రతినిధులు, సీనియర్ నాయకులు, యువత, విద్యార్థి విభాగం కార్యకర్తలు భారీ సంఖ్యలో పాల్గొన్నారు.




## విద్యార్థుల హక్కుల కోసం ధర్నా చౌక్‌కు కదిలిన పటాన్‌చెరు యువతరం

పటాన్ చెరు (వాయిస్ టుడే): బీఆర్ఎస్ వర్కింగ్ ప్రెసిడెంట్ కేటీఆర్ పిలుపు మేరకు, BRSV ఆధ్వర్యంలో హైదరాబాద్ ఇంద్రాపార్క్ (ధర్నా చౌక్) వద్ద నిర్వహించిన విద్యార్థుల హక్కుల పరిరక్షణ నిరసన కార్యక్రమంలో పటాన్‌చెరు ఎమ్మెల్యే గూడెం మహిపాల్ రెడ్డి నేతృత్వంలో భారీగా యువత, విద్యార్థులు పాల్గొన్నారు. ఈ కార్యక్రమంలో వీణ= ఫౌండేషన్ కో–ఫౌండర్, బీఆర్ఎస్ నాయకులు మాద్రి పృథ్వీరాజ్ పాల్గొని విద్యార్థుల న్యాయమైన డిమాండ్లకు సంఘీభావం తెలిపారు. విద్యార్థుల భవిష్యత్తుతో చెలగాటం ఆడే విధానాలను వ్యతిరేకిస్తూ, పరీక్షల నిర్వహణలో పారదర్శకత, విద్యార్థులకు న్యాయం, ప్రజాస్వామ్య హక్కుల పరిరక్షణ కోసం బీఆర్ఎస్ పార్టీ ఎల్లప్పుడూ అండగా ఉంటుందని నాయకులు పేర్కొన్నారు.



## పటాన్‌చెరు సీఐకి ఎంఆర్‌పీఎస్ నాయకుల సన్మానం


పటాన్ చెరు (వాయిస్ టుడే): పటాన్‌చెరు సీఐగా బాధ్యతలు స్వీకరించిన/విధులు నిర్వహిస్తున్న సీఐని ఎంఆర్‌పీఎస్ నాయకులు మర్యాదపూర్వకంగా కలిసి పూలదండ, శాలువాతో ఘనంగా సన్మానించారు. పటాన్‌చెరు పోలీస్ స్టేషన్‌లో జరిగిన ఈ కార్యక్రమంలో ఎంఆర్‌పీఎస్, ఎమ్ఎస్పీ సీనియర్ నాయకులు పాల్గొన్నారు. ఈ సందర్భంగా సీఐకి శాలువా కప్పి, పూలమాల వేసి శుభాకాంక్షలు తెలిపారు. నియోజకవర్గంలో శాంతిభద్రతల పరిరక్షణకు, ప్రజా సమస్యల పరిష్కారానికి కృషి చేయాలని ఈ సందర్భంగా వారు కోరారు. ఈ కార్యక్రమంలో ఎంఆర్‌పీఎస్, ఎమ్ఎస్పీ సీనియర్ నాయకులు పొట్టోళ్ళ వెంకటేష్ మాదిగ, క్యాసరం నటరాజ్ మాదిగ, ముక్కెర లింగం మాదిగ, పటాన్‌చెరు రాజేష్ మాదిగ, దర్బార్ రమేష్ మాదిగ, లక్ష్మణ్ మరియు ఇతర నాయకులు తదితరులు పాల్గొన్నారు.

## యువత సమస్యలపై పోరాటమే లక్ష్యం

**ఎఐవైఎఫ్ వనపర్తి జిల్లా 3వ మహాసభలో కల్లూరు ధర్మేంద్ర పిలుపు**




నాచారం (వాయిస్ టుడే): యువత భవిష్యత్తును దెబ్బతీసే పాలకుల విధానాలకు వ్యతిరేకంగా యువజనులు ఉద్యమించాలని అఖిల భారత యువజన సమాఖ్య (ఎఐవైఎఫ్) తెలంగాణ రాష్ట్ర ప్రధాన కార్యదర్శి కల్లూరు ధర్మేంద్ర పిలుపునిచ్చారు. బీజేపీ ప్రభుత్వం అవలంబిస్తున్న విధానాలు దేశ భవిష్యత్తుకు ప్రమాదకరమని ఆయన విమర్శించారు. వనపర్తిలోని సీపీఐ కార్యాలయం గోపాల్‌రావు భవన్‌లో ఆదివారం నిర్వహించిన ఎఐవైఎఫ్ వనపర్తి జిల్లా 3వ మహాసభలో ఆయన ముఖ్య అతిథిగా పాల్గొని ప్రసంగించారు. జిల్లా అధ్యక్షుడు మహేష్ అధ్యక్షతన జరిగిన ఈ మహాసభ ప్రారంభంలో సంఘ జెండాను ఎఐవైఎఫ్ మాజీ రాష్ట్ర సహాయ కార్యదర్శి సురేష్ ఆవిష్కరించారు. యువత సమస్యల పరిష్కారం, ఉపాధి అవకాశాల కల్పన, విద్యా రంగ పరిరక్షణ కోసం సమష్టిగా పోరాడాల్సిన అవసరం ఉందని నాయకులు పేర్కొన్నారు. మహాసభలో పార్టీ, యువజన సంఘ నాయకులు, కార్యకర్తలు పాల్గొన్నారు.



## గ్రామ సర్పంచికి డా. పెరుక రాజు ఘన సన్మానం

తన స్వగ్రామాన్ని సందర్శించిన ప్రముఖ జాతీయ కవి, రచయిత, బహుభాషావేత్త, భారత ఆర్మీ జూనియర్ అధికారి డా. పెరుక రాజు గ్రామ నూతన సర్పంచిగా ఎన్నికైన శ్రీ మరాఠి మల్లిక్ ను మర్యాదపూర్వకంగా కలిసి శుభాకాంక్షలు తెలిపారు. శాలువాతో ఘనంగా సన్మానించి పుష్పగుచ్ఛం అందజేశారు. అనంతరం తన 13వ భారతీయ భాషల అనువాద కథల సంపుటిని బహుకరించారు. అనూహ్యంగా వచ్చి సన్మానించినందుకు సర్పంచ్ శ్రీ మరాఠి మల్లిక్ డా. పెరుక రాజుకు హృదయపూర్వక కృతజ్ఞతలు తెలిపారు. ఈ సందర్భంగా డా. పెరుక రాజు మాట్లాడుతూ, "ఎన్నికల సమయంలో పార్టీలు వేరైనా, ప్రజాసేవలో మాత్రం అందరూ ఒక్కటే. గ్రామ అభివృద్ధే అందరి లక్ష్యం కావాలని, మానవత్వ సత్యాన్ని అందరూ ఆచరించాలని సూచించారు. ఈ కార్యక్రమంలో కుంట లచ్చయ్య, పెరుక శ్రీను, మెరుపుల శంకర్, ఇరుకుల్ల సురేష్, డి. మోహన్, సురువు జలీ తదితరులు పాల్గొన్నారు.

# దేవాదాయ శాఖ కమిషనర్ ఆదేశాల మేరకు బీరంగూడ గుట్ట శ్రీ భ్రమరాంబ మల్లికార్జున స్వామి దేవాలయంలో వైభవంగా వరుణ యాగం

పటాన్ చెరు (వాయిస్ టుడే): తెలంగాణ రాష్ట్రంలో సకాలంలో సమృద్ధిగా వర్షాలు కురిసి, పాడిపంటలు సమృద్ధిగా పండాలని, ప్రజలందరూ సుఖశాంతులు, సుభిక్షంతో జీవించాలని ఆకాంక్షిస్తూ దేవాదాయ ధర్మాదాయ శాఖ కమిషనర్ ఆదేశాల మేరకు సంగారెడ్డి జిల్లా పటాన్‌చెరు నియోజక వర్గంలోని అమీన్‌పూర్ సర్కిల్ పరిధిలో ఉన్న ప్రసిద్ధ పుణ్యక్షేత్రం బీరంగూడ గుట్ట శ్రీ భ్రమరాంబ మల్లికార్జున స్వామి దేవాలయంలో శుక్రవారం వరుణ జపం, వరుణ హోమం, వరుణ యాగం మరియు ప్రత్యేక పూజా కార్యక్రమాలు వైభవంగా నిర్వహించారు. ఆలయ కార్యనిర్వహణాధికారి దేవనాదం, ఆలయ కమిటీ చైర్మన్ సుధాకర్ యాదవ్ ఆధ్వర్యంలో జరిగిన ఈ కార్యక్రమంలో ఆలయ ప్రధాన అర్చకులు ప్రహ్లాద్ మరియు వారి బృందం వేద మంత్రోచ్చారణల మధ్య శాస్త్రోక్తంగా పూజలు నిర్వహించారు. యాగంలో భాగంగా ప్రత్యేకంగా 108 పవిత్ర కలశాలను ప్రతిష్ఠించి వరుణ జపం, వరుణ హోమం, రుద్రాభిషేకాలు, కలశాభిషేకాలు నిర్వహించారు. అనంతరం వేద పండితులు పూర్ణాహుతి నిర్వహించి రాష్ట్రంలో సమృద్ధిగా వర్షాలు కురవాలని, రైతులు పాడిపంటలతో సుభిక్షంగా ఉండాలని, ప్రజలందరికీ ఆయురారోగ్యాలు, ఐశ్వర్యం కలగాలని ప్రత్యేక ప్రార్థనలు చేశారు. ఈ సందర్భంగా ఈఓ దేవనాదం మాట్లాడుతూ, దేవాదాయ ధర్మాదాయ శాఖ కమిషనర్ ఆదేశాల మేరకు రాష్ట్ర వ్యాప్తంగా నిర్వహిస్తున్న ప్రత్యేక కార్యక్రమాల్లో భాగంగానే బీరంగూడ గుట్ట దేవాలయంలో వరుణ యాగాన్ని నిర్వహించామని తెలిపారు. రాష్ట్రంలో ప్రకృతి సమతుల్యత నెలకొని సమృద్ధిగా వర్షాలు కురిసి ప్రజలందరూ సుఖశాంతులతో జీవించాలని సంకల్పించి ఈ కార్యక్రమాన్ని చేపట్టినట్లు పేర్కొన్నారు. ఆలయ కమిటీ చైర్మన్ సుధాకర్ యాదవ్ మాట్లాడుతూ, నాల్గవ శతాబ్దానికి చెందిన చారిత్రాత్మక పుణ్యక్షేత్రమైన బీరంగూడ గుట్టలో స్వామివారి అనుగ్రహంతో రాష్ట్రం సుభిక్షంగా ఉండాలని, రైతులు ఆనందంగా ఉండాలని, ప్రజలందరికీ శాంతి, ఐశ్వర్యాలు కలగాలని సంకల్పించి వరుణ యాగం నిర్వహించినట్లు తెలిపారు. ఈ కార్యక్రమంలో ఆలయ కమిటీ సభ్యులు, అర్చకులు, వేద పండితులు, ఆలయ సిబ్బంది, భక్తులు పెద్ద సంఖ్యలో పాల్గొని స్వామివారిని దర్శించుకుని ప్రత్యేక పూజల్లో పాల్గొన్నారు.







## గాజులరామారం సర్కిల్ పరిధిలో శ్రీవృద్ధి ఎన్‌క్లేవ్‌లో యూజీడీ పనులకు శంకుస్థాపన

కుత్బుల్లాపూర్ జూలై 24(వాయిస్ టుడే ): గాజులరామారం సర్కిల్ పరిధిలోని శ్రీవృద్ధి ఎన్‌క్లేవ్‌లో రూ. 19.50 లక్షల వ్యయంతో చేపట్టనున్న అండర్‌గ్రౌండ్ డ్రైనేజీ (యూ జి డి ) పనులకు మాజీ శాసనసభ్యులు కూన శ్రీశైలం గౌడ్ శంకుస్థాపన చేసి పనులను ప్రారంభించారు. ఈ సందర్భంగా ఆయన మాట్లాడుతూ వర్షాకాలంలో తీవ్ర ఇబ్బందులకు గురైన కాలనీ వాసులకు ఈ పనుల ప్రారంభంతో వారికి చాలా మేలు చేరుతుందన్నారు, అదేవిధంగా రాష్ట్ర ముఖ్యమంత్రి రేవంత్ రెడ్డి , జిల్లా ఇన్‌చార్జి మంత్రి వర్యులు శ్రీధర్ బాబు కృషితో ఈ పనులకు నిధులు మంజూరయ్యాయని తెలిపారు. కుత్బుల్లాపూర్ నియోజకవర్గ అభివృద్ధికి కాంగ్రెస్ ప్రభుత్వం నిరంతరం సహాయ సహకారాలు అందిస్తుందని పేర్కొన్నారు.

అదేవిధంగా కేంద్ర ఎన్నికల కమిషన్ నిర్వహిస్తున్న సర్ కార్యక్రమంలో కాలనీవాసులందరూ పాల్గొని ఏమ్యూనరేషన్ దరఖాస్తులో తమ యొక్క వివరాలను తెలిపి ఓటు హక్కును పొందాలని తెలియజేశారు.నిధుల మంజూరుకు కృషి చేసిన మాజీ శాసనసభ్యులు కూన శ్రీశైలం గౌడ్ స్థానిక కాలనీవాసులు కృతజ్ఞతలు తెలియజేశారు.. ఈ కార్యక్రమంలో మేడ్చల్ మల్కాజిగిరి డీసీసీ వైస్ ప్రెసిడెంట్ కూన శ్రీనివాస్ గౌడ్ మరియు కాంగ్రెస్ నాయకులు బుచ్చిరెడ్డి , ఇంద్రసేనారెడ్డి, డివిజన్ అధ్యక్షులు ఆంజనేయలు మరియు శ్రీవృద్ధి వెల్ఫేర్ అసోసియేషన్ సభ్యులు వల్లపు వెనుకుమార్, సత్యనారాయణ, సుభాస్కర్ రెడ్డి ప్రవీణ్, సీతారాం, రాజు, పిచ్చయ్య, వేణుగోపాల్ రెడ్డి, కుమార్, తదితరులు పాల్గొన్నారు..



## జగద్గిరిగుట్ట సీఐగా నూతనంగా బాధ్యతలు చేపట్టిన ఎన్ సురేష్

**మర్యాదపూర్వక కలిసిన ఎక్స్ కోఆప్షన్ సభ్యులు సయ్యద్ రషీద్ అన్న,**

**జిల్లా స్పోక్ పర్సన్ భరత్ గౌడ్, 279 డివిజన్ రోడమేస్త్రి నగర్ కాంగ్రెస్ పార్టీ అధ్యక్షులు గుమస్తా మధుసూదన్**

కుత్బుల్లాపూర్ జులై 24(వాయిస్ టుడే ): గుమస్తా మధుసూదన్ ఆధ్వర్యంలో 279 రోడమేస్త్రి నగర్ డివిజన్ కాంగ్రెస్ పార్టీ సీనియర్ నాయకులు మైనార్టీ నాయకులు యూత్ కాంగ్రెస్ కాంగ్రెస్ నాయకులు సీఐ ఎన్ సురేష్ సార్ కల్సి శాలువాతో సత్కరించి శుభాకాంక్షలు తెలియజేయడం జరిగింది ఈ కార్యక్రమంలో సీనియర్ నాయకులు బలరాం, వెంకటేష్,రాజరెడ్డి,నరేష్ రామకృష్ణ,రాంరెడ్డి బాబురావు, కాంగ్రెస్ పార్టీ యూత్ కాంగ్రెస్ జనరల్ సెక్రటరీ సాయి, కాంగ్రెస్ పార్టీ మైనారిటీ నాయకులు రజాక్, సలీం,మొయిన్,అంజాద్ అసిఫ్,పాషా,ముస్తాకిమ్,యూత్ కాంగ్రెస్ వైస్ ప్రెసిడెంట్ సల్మాన్ సంజయ్ వికారం, ప్రవీణ్ తదితరులు పాల్గొన్నారు.



## బాచుపల్లిలో నూతన డ్రైనేజీ లైన్ మరియు ఇంద్రానగర్‌లో సీసీ రోడ్డు నిర్మాణం

**ప్రారంభించిన కుత్బుల్లాపూర్ కాంగ్రెస్ పార్టీ ఇంచార్జి కొలన్ హన్మంత్ రెడ్డి**

కుత్బుల్లాపూర్ జులై 24(వాయిస్ టుడే ): కుత్బుల్లాపూర్ నియోజకవర్గంలోని 273వ డివిజన్ బాచుపల్లి పరిధిలో నూతన డ్రైనేజీ లైన్‌ను ప్రారంభించడంతో పాటు, ఇంద్రానగర్‌లో సీసీ రోడ్డు నిర్మాణ పనులకు లికుత్బుల్లాపూర్ కాంగ్రెస్ పార్టీ ఇంచార్జి కొలన్ హన్మంత్ రెడ్డి ప్రారంభించారు. ఈ సందర్భంగా ఆయన మాట్లాడుతూ, కాలనీవాసులు ఎదుర్కొంటున్న మురుగు నీటి సమస్యకు శాశ్వత పరిష్కారం కల్పించే లక్ష్యంతో నూతన డ్రైనేజీ పనులను చేపట్టినట్లు తెలిపారు. అలాగే ఇంద్రానగర్‌లో సీసీ రోడ్డు నిర్మాణంతో ప్రజలకు మెరుగైన రవాణా సౌకర్యాలు అందుబాటులోకి వస్తాయని పేర్కొన్నారు. ప్రజలకు అవసరమైన మౌలిక వసతుల అభివృద్ధికి కాంగ్రెస్ ప్రభుత్వం కట్టుబడి ఉందని, నియోజకవర్గంలోని ప్రతి సమస్యను దశలవారీగా పరిష్కరిస్తూ అభివృద్ధి కార్యక్రమాలను కొనసాగిస్తామని అన్నారు.ఈ కార్యక్రమంలో మాజీ ఉప ఎంపీపీ కొలన్ కృష్ణారెడ్డి, మాజీ కార్పొరేటర్ కొలన్ వీరేందర్ రెడ్డి, నిజాంపేట్ సర్కిల్ అధ్యక్షులు కొలన్ రాజశేఖర్ రెడ్డి, బాచుపల్లి అధ్యక్షులు కొలన్ జీవన్ రెడ్డి, కొలన్ సీతారాం రెడ్డి, శంకర్, జీతయ్య, కొలన్ జనార్ధన్ రెడ్డి, బాల్ రెడ్డి, జిత్తు, రాజేందర్, లచ్చి రెడ్డి, శంకర్ రెడ్డి, ఎల్లం భాయ్ సతిరెడ్డి, పరమేష్ నాయక్, జి. శ్రీను, కాంగ్రెస్ పార్టీ నాయకులు, కార్యకర్తలు మరియు స్థానిక కాలనీవాసులు పాల్గొన్నారు.

## ఇందిరా పార్క్ ధర్నాలో ఎల్‌బీ నగర్ ఎమ్మెల్యే సుధీర్ రెడ్డి కలిసి పాల్గొన్న బీఆర్ఎస్ సీనియర్ నాయకుడు వీరారెడ్డి నరేందర్ రెడ్డి

కుత్బుల్లాపూర్ జులై24(వాయిస్ టుడే): ఢిల్లీలో విద్యార్థులపై జరిగిన లాఠీచార్జిని తీవ్రంగా ఖండిస్తూ, విద్యార్థుల హక్కులకు మద్దతుగా హైదరాబాద్‌లోని ఇందిరా పార్క్ ధర్నా చౌక్ వద్ద నిర్వహించిన నిరసన కార్యక్రమంలో ఎల్‌బీ నగర్ ఎమ్మెల్యే సుధీర్ రెడ్డి కలిసి బీఆర్ఎస్ సీనియర్ నాయకుడు వీరారెడ్డి నరేందర్ రెడ్డి పాల్గొన్నారు.



వాయిస్ ఆఫ్ ప్రజలు
హైదరాబాద్
శనివారం 25 జూలై 2026

# విద్యార్థుల జీవితాలతో కేంద్రం చెలగాటమాడుతోంది..

## పరీక్షల నిర్వహణ చేతగాని ప్రధాని మోడీ రాజీనామా చేయాలి..

## తెలంగాణ రక్షణ సేన విద్యార్థి విభాగం నాయకుల డిమాండ్..




సికింద్రాబాద్, జులై 24 (వాయిస్ టుడే ప్రతినిధి): కేంద్రంలోని మోడీ సర్కార్ విద్యార్థుల జీవితాలతో చెలగాటం ఆడుతోందని తెలంగాణ రక్షణ సేన విద్యార్థి విభాగం నాయకులు మండిపడ్డారు. నీట్ ప్రశ్న పత్రం లీకేజీ కి బాధ్యత వహిస్తూ ప్రధాని మోడీ రాజీనామా చేయాలని డిమాండ్ చేశారు. నీట్ పరీక్ష పేపర్ లీకేజీకి వ్యతిరేకంగా దేశ వ్యాప్తంగా ఆందోళన చేస్తున్న విద్యార్థులకు మద్దతుగా శుక్రవారం ఉస్మానియా యూనివర్సిటీ లో తెలంగాణ రక్షణ సేన విద్యార్థి విభాగం నాయకులు కందుల మధు, బొడ్డుపల్లి లింగం, అశోక్ యాదవ్ ల ఆధ్వర్యంలో సంఘీభావ ర్యాలీ నిర్వహించారు. ఉస్మానియా యూనివర్సిటీ లైబ్రరీ నుంచి ఆర్ట్స్ కాలేజీ వరకు ర్యాలీగా వెళ్తూ ప్రధాని మోడీ, కేంద్ర ప్రభుత్వానికి వ్యతిరేకంగా నినాదాలు చేశారు. కేంద్రమంత్రి ధర్మేంద్ర ప్రదాన్ ను మంత్రి వర్గం నుంచి తొలగించి పేపర్ లీకేజీ కారణమైన వారిపై చర్యలు తీసుకోవాలని డిమాండ్ చేశారు. లేదంటే తెలంగాణ రక్షణ సేన తరఫున ప్రభుత్వం పై యుద్ధం చేస్తామని హెచ్చరించారు.

ఈ సందర్భంగా కందుల మధు మాట్లాడుతూ... పరీక్షల నిర్వహణ చేతకాని కేంద్రం వైఖరి కారణంగా...విద్యార్థులు చనిపోతున్నారంటూ ఆవేదన వ్యక్తం చేశారు. నీట్ పేపర్ లీకేజీ ని వ్యతిరేకిస్తూ ఆందోళన చేపట్టిన విద్యార్థులపై మావోయిస్టులు, ఉగ్రవాదులపై పెట్టిన కేసులు పెడతారా అంటూ ఆగ్రహం వ్యక్తం చేశారు. రాముడి గుడి లో చోరీ జరిగిన, ప్రశ్నాపత్రాలు లీకైన మోడీ పట్టించుకోవటం లేదన్నారు. చేతకాని ఈ ప్రధాని వెంటనే రాజీనామా చేయాలని డిమాండ్ చేశారు.

### న్యాయం చేయకపోతే యుద్ధం తప్పదు

దేశం లో ప్రశ్నాపత్రాల లీకేజీ ఘటనలకు మోడీ ప్రభుత్వం కేరాఫ్ అడ్రస్ గా మారిందని తెలంగాణ రక్షణ సేన విద్యార్థి విభాగం నాయకులు బొడ్డుపల్లి లింగం విమర్శించారు. 2024 లో ఎన్టీఏ, యూజీసీ లు నిర్వహించిన పరీక్షలు లీకయ్యాయని గుర్తు చేశారు. పేపర్లు లీక్ చేస్తూ విద్యార్థుల జీవితాలను ఆగం చేస్తున్నారని మండిపడ్డారు. శాంతియుతంగా విద్యార్థులు ధర్నా చేస్తుంటే వాళ్లను ఇష్టానుసారంగా కొడతారా అంటూ ప్రశ్నించారు. కేంద్రమంత్రి ధర్మేంద్ర ప్రదాన్ ను బర్త్ రఫ్ చేసి.. భవిష్యత్ లో జరిగే పరీక్షలు పారదర్శకంగా నిర్వహించాలని అన్నారు. విద్యార్థులకు కేంద్రం భరోసా కల్పించాల్సిన అవసరముందన్నారు. లేని పక్షంలో ప్రభుత్వం పై యుద్ధం తప్పదని బొడ్డుపల్లి లింగం హెచ్చరించారు.

### బాధ్యత విస్మరించిన కేంద్రం

పరీక్షల నిర్వహణ విషయంలో కేంద్ర ప్రభుత్వం బాధ్యతను విస్మరించిందని తెలంగాణ రక్షణ సేన విద్యార్థి విభాగం నాయకులు అశోక్ యాదవ్ అన్నారు. మోడీ ప్రభుత్వ ఘనకార్యంతో లక్షలాది మంది విద్యార్థులు నష్టపోయే పరిస్థితి ఏర్పడిందన్నారు. నీట్ ప్రశ్నపత్రం లీకేజీ కారణంగా 21 మంది విద్యార్థులు చనిపోయారని ఆవేదన వ్యక్తం చేశారు. కేంద్రం తప్పిదాలను ప్రశ్నిస్తే, ప్రశ్నించిన వాళ్లను కట్టడి చేస్తున్నారని విమర్శించారు. జరిగిన తప్పిదాలకు ప్రధాని మోడీ క్షమాపణ చెప్పాలని కోరారు. ఈ ర్యాలీలో గుమ్మడి క్రాంతి, సీహెచ్ భగత్ యాదవ్, కొప్పుల అర్జున్ , రాజ్ కుమార్ , కశ్యప్ యాదవ్, సాయి నేత, అకిల్ రెడ్డి, మల్లిక్ తదితరులు పాల్గొన్నారు.



## చదువుల తల్లికి అండగా ఎమ్మెల్యే గూడెం మహిపాల్ రెడ్డి

### ఉన్నత విద్య కోసం రూ.1.50 లక్షల ఆర్థిక సహాయం

### బాసర ట్రిపుల్ఐటీలో చేరనున్న విద్యార్థిని హర్షినికి ఉన్నత చదువులకు భరోసా

పటాన్ చెరు (వాయిస్ టుడే): పేదరికం ప్రతిభకు అడ్డంకి కాకూడదన్న సంకల్పంతో పటాన్చెరు శాసనసభ్యులు గూడెం మహిపాల్ రెడ్డి (జిఎంఆర్) మరోసారి తన గొప్ప మనసును చాటుకున్నారు. ఉన్నత విద్యను కొనసాగించే అవకాశాన్ని ఆర్థిక ఇబ్బందుల కారణంగా కోల్పోయే పరిస్థితిలో ఉన్న ఓ నిరుపేద విద్యార్థినికి రూ.1.50 లక్షల ఆర్థిక సహాయాన్ని అందించి ఆమె విద్యా భవిష్యత్తుకు అండగా నిలిచారు. తెల్లాపూర్ జిల్లా పరిషత్ ఉన్నత పాఠశాలలో పదవ తరగతి పూర్తి చేసిన విద్యార్థిని హర్షిని, 574 మార్కులతో ప్రతిష్ఠాత్మకమైన బాసర ట్రిపుల్ ఐటీలో సీటు సాధించింది. కుటుంబ ఆర్థిక పరిస్థితులతో ఫీజులు చెల్లించడం సాధ్యం కాక, ఉన్నత విద్యపై ఆశలు సన్నగిల్లాయి.

ఈ విషయాన్ని స్థానికులు ఎమ్మెల్యే జిఎంఆర్ దృష్టికి తీసుకెళ్లారు. వెంటనే స్పందించిన ఎమ్మెల్యే.. విద్యార్థినిని, ఆమె కుటుంబ సభ్యులను పిలిపించి ధైర్యం చెప్పడంతో పాటు, బాసర ట్రిపుల్ఐటీలో ఆరు సంవత్సరాల విద్యాభ్యాసానికి అవసరమైన ఫీజుల నిమిత్తం రూ.1.50 లక్షల ఆర్థిక సహాయాన్ని అందజేశారు. ఈ సందర్భంగా ఎమ్మెల్యే జిఎంఆర్ మాట్లాడుతూ ప్రతిభ కలిగిన విద్యార్థులు కేవలం ఆర్థిక ఇబ్బందుల వల్ల చదువుకు దూరం కాకూడదన్న లక్ష్యంతో హర్షిని ఉన్నత విద్యాభ్యాసానికి అండగా నిలిచామని తెలిపారు. భవిష్యత్తులోను సంపూర్ణ సహకారం అందిస్తానని హామీ ఇచ్చారు. ఎమ్మెల్యే అందించిన సహాయానికి విద్యార్థిని హర్షిని, ఆమె కుటుంబ సభ్యులు హృదయపూర్వక కృతజ్ఞతలు తెలిపారు.



## శ్రీనగర్ కాలనీలో ఎస్ఐఆర్ సమీక్ష సమావేశం

### పాల్గొన్న ఎమ్మెల్యే నవీన్ యాదవ్

హైదరాబాద్, జూలై 24:(వాయిస్ టుడే) జూబ్లీహిల్స్ నియోజకవర్గంలోని శ్రీనగర్ కాలనీ డివిజన్ నాగార్జున కమ్యూనిటీ హాల్లో శుక్రవారం నిర్వహించిన ఎస్ఐఆర్ (ప్రత్యేక ఓటరు జాబితా సవరణ) సమీక్ష సమావేశంలో జూబ్లీహిల్స్ ఎమ్మెల్యే వి. నవీన్ యాదవ్ పాల్గొన్నారు. ఈ సందర్భంగా ఎమ్మెల్యే మాట్లాడుతూ, గ్రేటర్ హైదరాబాద్ పరిధిలో జూబ్లీహిల్స్ నియోజకవర్గంలో మొత్తం 150 ఎస్ఐఆర్ ఉచిత సహాయ కేంద్రాలు ఏర్పాటు చేసి, ప్రతి ఐదు పోలింగ్ బూత్‌లకు ఒక ఇన్‌చార్జ్‌ను నియమించడం ద్వారా కార్యక్రమాన్ని సమర్థవంతంగా నిర్వహిస్తున్నట్లు తెలిపారు. శ్రీనగర్ కాలనీ డివిజన్‌లో ఇప్పటికే 50 శాతం ఎస్ఐఆర్ ప్రక్రియ విజయవంతంగా పూర్తైందని పేర్కొంటూ, ఇందుకోసం కృషి చేస్తున్న కాంగ్రెస్ పార్టీ నాయకులు, బీఎల్ఏలను అభినందించారు. బూత్ స్థాయిలో బీఎల్ఏలు ఎంతో నిబద్ధతతో పనిచేస్తున్నారని, రానున్న పది రోజులు అత్యంత కీలకమైనవని అన్నారు.

ప్రతి బీఎల్ఏ మరింత బాధ్యతతో పనిచేసి ఎస్ఐఆర్ ప్రక్రియను విజయవంతం చేయాలని సూచించిన ఎమ్మెల్యే, పార్టీ కోసం కష్టపడుతున్న ప్రతి బీఎల్ఏకు భవిష్యత్తులో కాంగ్రెస్ పార్టీలో తగిన గుర్తింపు, ప్రాధాన్యం లభిస్తుందని స్పష్టం చేశారు. అలాగే బీఎల్ఏలు, బీఎల్వోలు ప్రతి ఇంటికి వెళ్లి ప్రజలను ప్రత్యక్షంగా కలుసుకుని, వారు ఎస్ఐఆర్ ప్రక్రియ పూర్తి చేసుకున్నారా లేదా అనే విషయాన్ని తెలుసుకోవాలని సూచించారు. ఇంకా నమోదు చేసుకోని వారు లేదా తమ వివరాలను సవరించుకోని వారికి అక్కడికక్కడే సహాయం అందించి, నమోదు ప్రక్రియ పూర్తయ్యేలా చర్యలు తీసుకోవాలని కోరారు. ఈ కార్యక్రమంలో జూబ్లీహిల్స్ నియోజకవర్గ ఎస్ఐఆర్ ఇన్‌చార్జ్ మాల్‌రెడ్డి రాంరెడ్డి, కో–ఆర్డినేటర్ భవానీ శంకర్, సి.ఎన్. రెడ్డి, డివిజన్ అధ్యక్షుడు అబ్దుల్ మజీద్, గోంటి సాయినాథ్, గోంటి విక్రమ్, చిన్నబాబు, జయరాం, గణేష్, గోవర్ధన్, యాదయ్య, నజీర్, నజీబ్, కాంగ్రెస్ పార్టీ నాయకులు, బీఎల్ఏలు, కార్యకర్తలు తదితరులు పాల్గొన్నారు.



## కళాకారుల సంక్షేమానికి అండగా నిలుస్తున్న కిమ్స్ హాస్పిటల్స్ అధినేత డా. బొల్లినేని భాస్కర్ రావుకు ఘన సత్కారం

రాజేంద్ర నగర్, వాయిస్ టుడే 24 జులై : కిమ్స్ హాస్పిటల్స్ అధినేత డా. బొల్లినేని భాస్కర్ రావు గారిని నార్సింగి వ్యవసాయ మార్కెట్ కమిటీ డైరెక్టర్ లక్ష్మీశ్రీతో పాటు "ఆట" (ఆర్టిస్ట్ అసోసియేషన్ అఫ్ తెలుగు తెలివిసేన్) ఈసీ సభ్యులు మర్యాదపూర్వకంగా కలిశారు. ఈ సందర్భంగా గత 21 సంవత్సరాలుగా తెలుగు టెలివిజన్ కళాకారులకు ఆరోగ్య బీమా సౌకర్యాన్ని అందిస్తూ వారి సంక్షేమానికి నిరంతరం కృషి చేస్తున్న డా. బొల్లినేని భాస్కర్ రావు గారికి కృతజ్ఞతలు తెలిపారు. అనంతరం "ఆట" ప్రతినిధులు శాలువాతో ఘనంగా సత్కరించి తమ అభినందనలు తెలియజేశారు. కళాకారుల ఆరోగ్య భద్రత కోసం కిమ్స్ హాస్పిటల్స్ అందిస్తున్న సేవలు ఆదర్శప్రాయమని, భవిష్యత్తులో కూడా ఈ సహకారం కొనసాగాలని "ఆట" ఈసీ సభ్యులు ఆకాంక్షించారు.



## గుండె శస్త్రచికిత్సలకు గాంధీ ఆసుపత్రిలో రూ.3 కోట్ల అత్యాధునిక హార్ట్-లంగ్ మెషిన్..

### ప్రభుత్వ ఆస్పత్రిలో క్లిష్టమైన ఓపెన్ హార్ట్ సర్జరీలకు నాణ్యమైన ఉచిత వైద్యం..

### డాక్టర్ గౌరవ్ ఉప్పల్..

సికింద్రాబాద్, జూలై 24 (వాయిస్ టుడే ప్రతినిధి): గాంధీ ఆస్పత్రిలో గుండె శస్త్రచికిత్సల సేవలను మరింత ఆధునికీకరిస్తూ, కార్డియోథొరాసిక్ సర్జరీ విభాగంలో రూ.3 కోట్ల వ్యయంతో ఏర్పాటు చేసిన అత్యాధునిక హార్ట్–లంగ్ మెషిన్‌ను తెలంగాణ రాష్ట్ర వైద్య సేవలు, మౌలిక వసతుల అభివృద్ధి సంస్థ (టీఎస్ఎంఎస్ఐడీసీ) మేనేజింగ్ డైరెక్టర్ డాక్టర్ గౌరవ్ ఉప్పల్ శుక్రవారం ప్రారంభించారు. ఈ సందర్భంగా డాక్టర్ గౌరవ్ ఉప్పల్ మాట్లాడుతూ, ప్రభుత్వ ఆస్పత్రిలో గుండె, ఊపిరితిత్తుల శస్త్రచికిత్సలు చేయించుకునే రోగులకు అత్యాధునిక, నాణ్యమైన ఉచిత వైద్య సేవలు అందించాలనే లక్ష్యంతో ఈ యంత్రాన్ని ఏర్పాటు చేసినట్లు తెలిపారు. ఈ యంత్రం అందుబాటులోకి రావడంతో క్లిష్టమైన గుండె శస్త్రచికిత్సలను మరింత సమర్థవంతంగా, భద్రంగా నిర్వహించే అవకాశం ఏర్పడిందని పేర్కొన్నారు. కార్యక్రమంలో గాంధీ ఆస్పత్రి సూపరింటెండెంట్ డాక్టర్ వాణి, మెడికల్ కాలేజీ ప్రిన్సిపల్ డాక్టర్ ఇందిర, కార్డియోథొరాసిక్ సర్జరీ విభాగాధిపతి డాక్టర్ రవీంద్ర, డిప్యూటీ సూపరింటెండెంట్ డాక్టర్ సునీల్ కుమార్, వైస్ ప్రిన్సిపల్స్, వివిధ విభాగాల ప్రొఫెసర్లు, వైద్యులు, సిబ్బంది పాల్గొన్నారు.

### హార్ట్–లంగ్ మెషిన్ ప్రత్యేకతలు

ఓపెన్ హార్ట్ సర్జరీ సమయంలో గుండె, ఊపిరితిత్తుల పనితీరును తాత్కాలికంగా ఈ హార్ట్–లంగ్ మెషిన్ నిర్వహిస్తుంది. శస్త్రచికిత్స జరుగుతున్నంతసేపు శరీరానికి నిరంతర రక్త ప్రసరణను కొనసాగించడంతో పాటు రక్తాన్ని శుద్ధి చేసే కీలక బాధ్యతను ఈ యంత్రం నిర్వర్తిస్తుంది. గుండె కవాటాల మార్పిడి, పుట్టుకతో వచ్చే గుండె లోపాల సవరణ, ఇతర క్లిష్టమైన ఓపెన్ హార్ట్ శస్త్రచికిత్సల్లో ఇది కీలక పాత్ర పోషిస్తుంది.

ప్రభుత్వ ఆస్పత్రిలో ఈ అత్యాధునిక సదుపాయం అందుబాటులోకి రావడం వల్ల ఆర్థికంగా వెనుకబడిన రోగులు ఖరీదైన ప్రైవేట్ ఆస్పత్రులపై ఆధారపడాల్సిన అవసరం తగ్గి, నాణ్యమైన ఉచిత వైద్య సేవలు పొందే అవకాశం మరింత విస్తరించనుంది.

## శాకాంబరి అలంకారంలో మహంకాళి అమ్మవారి దివ్య దర్శనం..

### ఉజ్జయినీ మహంకాళి దేవాలయంలో పోటెత్తిన భక్తజనం..
### కూరగాయలు, ఆకుకూరలతో ప్రత్యేక అలంకరణ..



సికింద్రాబాద్, జూలై 24 (వాయిస్ టుడే ప్రతినిధి): ఆషాఢమాసం సందర్భంగా సికింద్రాబాద్‌లోని ఉజ్జయినీ మహంకాళి అమ్మవారు శుక్రవారం శాకాంబరి దేవి అలంకారంలో భక్తులకు దివ్య దర్శనం ఇచ్చారు. ఈ సందర్భంగా అమ్మవారి గర్భగుడితో పాటు ఆలయం మొత్తం వివిధ రకాల కూరగాయలు, ఆకుకూరలు, పండ్లతో ప్రత్యేకంగా అలంకరించడంతో ఆలయం ఆధ్యాత్మిక శోభను సంతరించుకుంది. ఉదయం నుంచే వేలాదిగా తరలివచ్చిన భక్తులు అమ్మవారిని దర్శించుకునేందుకు బారులు తీరారు. ఆలయం లోపల, వెలుపల భక్తుల రద్దీ నెలకొనగా, భక్తులు భక్తిశ్రద్ధలతో ప్రత్యేక పూజలు నిర్వహించి అమ్మవారి ఆశీస్సులు పొందారు. భక్తులకు ఎలాంటి అసౌకర్యం కలగకుండా ఆలయ అధికారులు, పోలీసులు, ధర్మకర్తల మండలి సభ్యులు విస్తృత ఏర్పాట్లు చేపట్టారు.

## కాంగ్రెస్ నాయకుల తీరును వ్యతిరేకిస్తూ నాచారంలో బీజేపీ నాయకుల ర్యాలీ

### ఎన్వీఎస్ఎస్ ప్రభాకర్..మేడ్చల్ అర్బన్ జిల్లా బీజేపీ వైస్ ప్రెసిడెంట్ మల్లెల నర్సింగ్..



నాచారం (వాయిస్ టుడే): కాంగ్రెస్ పార్టీ నాయకులు విద్యార్థుల జీవితాలతో చెలగాటం ఆడుతున్నారని ఉప్పల్ నియోజకవర్గ బిజెపి నాయకులు ఆరోపించారు. కాంగ్రెస్ నాయకుల తీరును ఖండిస్తూ నాచారం లోని ప్రధాన రహదారిపై మేడ్చల్ అర్బన్ జిల్లా బీజేపీ వైస్ ప్రెసిడెంట్ మల్లెల నర్సింగ్ రావు ఆధ్వర్యంలో పెద్ద ఎత్తున ర్యాలీ నిర్వహించారు. ఈ సందర్భంగా ఉప్పల్ మాజీ ఎమ్మెల్యే ఎన్వీఎస్ఎస్ ప్రభాకర్ మాట్లాడుతూ నీట్ ప్రవేశ పరీక్ష పేపర్ లీకేజీ అయిన సందర్భంగా పరీక్షను రద్దుచేసి మరల పరీక్ష నిర్వహించి ఫలితాలు కూడా ఇవ్వడం జరిగిందన్నారు. అయినప్పటికీ కాంగ్రెస్ పార్టీ విద్యార్థులను రెచ్చగొట్టి వారి జీవితాలను నాశనం చేస్తుందని మండిపడ్డారు. పరీక్ష రద్దయి మరల పరీక్షలు నిర్వహించి ఫలితాలు ఇచ్చిన సందర్భంగా దేశంలోని యువత పెద్ద ఎత్తున సంబరాలు చేసుకుంటున్నారని తెలిపారు. కాంగ్రెస్ పార్టీ విద్యార్థులను అడ్డం పెట్టుకుని వారి జీవితాలతో ఆడుకుంటూ రాజకీయం చేయడాన్ని బిజెపి పార్టీ వ్యతిరేకిస్తుంది అన్నారు. కేంద్రంలో అధికారంలో ఉన్న బిజెపి ప్రభుత్వం ప్రశ్నపత్రాల లీకేజీకి కారణమైన వారిని కఠినంగా శిక్షిస్తామని లీకేజీలను అరికట్టేందుకు ప్రత్యేక చట్టాన్ని సైతం చేస్తామని ప్రకటన చేయడం జరిగిందన్నారు. ఈ కార్యక్రమంలో బీజేపీ స్టేట్ ఎగ్జిక్యూటివ్ నెంబర్ గోరిగే కృష్ణ, బీజేపీ అసెంబ్లీ కన్వీనర్ బాలచందర్, బీజేపీ జిల్లా అధికార ప్రతినిధి గోపాల్ గౌడ్,అభిషేక్ ,దయా గౌడ్,అంజి,సాయి గౌడ్,వెంకట్ రావు,చంద్రమౌళి తదితరులు పాల్గొన్నారు.

## వీరనారి చాకలి ఐలమ్మ మహిళా విశ్వవిద్యాలయ రిజిస్ట్రార్‌గా ప్రొఫెసర్ గడ్డం మల్లేశం



సికింద్రాబాద్, జూలై 24 (వాయిస్ టుడే ప్రతినిధి): వీరనారి చాకలి ఐలమ్మ మహిళా విశ్వవిద్యాలయం రిజిస్ట్రార్‌గా ఉస్మానియా విశ్వవిద్యాలయం విద్యుత్ ఇంజినీరింగ్ విభాగం ప్రొఫెసర్ గడ్డం మల్లేశం నియమితులయ్యారు. బోధన, పరిశోధన, పరిపాలన రంగాల్లో దాదాపు 24 ఏళ్ల అనుభవం కలిగిన ఆయన ఉన్నత విద్యా రంగంలో విశిష్ట సేవలు అందించారు. యాదాద్రి భువనగిరి జిల్లా బొల్లేపల్లి గ్రామానికి చెందిన ప్రొఫెసర్ మల్లేశం ఉస్మానియా విశ్వవిద్యాలయంలో బీఈ, ఐఐటీ ఢిల్లీలో ఎంఈ, పీహెచ్‌డీ పూర్తి చేయగా, అమెరికాలోని యేల్ యూనివర్సిటీలో పోస్ట్–డాక్టరల్ ఫెలోషిప్ పూర్తి చేశారు. కృత్రిమ మేధస్సు (AI), పవర్ ఇంజినీరింగ్, అడ్వాన్స్‌డ్ కంట్రోల్ సిస్టమ్స్ రంగాల్లో ఆయన పరిశోధనలు అంతర్జాతీయ గుర్తింపు పొందాయి. 85కు పైగా పరిశోధనా వ్యాసాలు, రెండు పేటెంట్లు ఆయన ఖాతాలో ఉన్నాయి. ఉస్మానియా విశ్వవిద్యాలయంలో డీన్, విభాగాధిపతి, డైరెక్టర్ తదితర కీలక పరిపాలనా బాధ్యతలు నిర్వహించిన ఆయన ప్రస్తుతం తెలంగాణ ఆల్ యూనివర్సిటీస్ టీచర్స్ అసోసియేషన్ (TAUTA) రాష్ట్ర అధ్యక్షుడిగా, తెలంగాణ గెజిటెడ్ ఆఫీసర్స్ అసోసియేషన్ (TGO) ఉపాధ్యక్షుడిగా సేవలందిస్తున్నారు. తెలంగాణ ప్రభుత్వ ఉత్తమ అధ్యాపక పురస్కారం–-2020, ఇంజినీర్ ఆఫ్ ది ఇయర్--2019తో పాటు పలు జాతీయ, అంతర్జాతీయ పురస్కారాలు అందుకున్న ప్రొఫెసర్ మల్లేశం, విద్యార్థులు, అధ్యాపకులు, ఉద్యోగుల సంక్షేమం కోసం నిరంతరం కృషి చేసిన విద్యావేత్తగా గుర్తింపు పొందారు. ఆయన నియామకంపై విద్యావర్గాలు హర్షం వ్యక్తం చేశాయి.

# పాలకుల వివక్ష పై పాత్రికేయులు పోరాటాలకు సిద్ధం కావాలి

### టీడబ్ల్యూజేఎఫ్ రాష్ట్ర అధ్యక్షుడు మామిడి సోమయ్య

### ఘనంగా కూకట్ పల్లి మహాసభ






హైదరాబాద్, జూలై 24: తెలంగాణ ఉద్యమంలో త్యాగాలకు సిద్ధపడి పోరాడిన జర్నలిస్టులు పాలకుల వివక్ష కు, నిర్లక్ష్యానికి గురవుతున్నారని తెలంగాణ వర్కింగ్ జర్నలిస్ట్స్ ఫెడరేషన్(టీడబ్ల్యూజేఎఫ్) రాష్ట్ర అధ్యక్షుడు మామిడి సోమయ్య ఆవేదన వ్యక్తం చేశారు. జర్నలిస్టులకు కనీసం అక్రెడిటేషన్లు సక్రమంగా ఇవ్వలేని దుస్థితి నెలకొందని, దీనిపై రోడ్లెక్కి ఆందోళన చేయాల్సి దౌర్భాగ్యమైన పరిస్థితి రావడం బాధాకరమని ఆయన ఆందోళన వ్యక్తం చేశారు. శుక్రవారం కూకట్ పల్లిలోని ఏఎస్ రాజు నగర్ కమ్యూనిటీ హాల్ లో టీడబ్ల్యూజేఎఫ్ కూకట్ పల్లి నియోజకవర్గం మహాసభ ఘనంగా జరిగింది. ఈ మహాసభలో మామిడి సోమయ్య ముఖ్య అతిథిగా పాల్గొని ప్రసంగిస్తూ, రాష్ట్రంలో జర్నలిస్టుల సమస్యలపై టీడబ్ల్యూజేఎఫ్ రాజీలేని పోరాటం చేస్తుందని అన్నారు. జర్నలిస్టుల న్యాయమైన డిమాండ్లను పరిష్కరించకుండా ప్రభుత్వం నిర్లక్ష్యం చేయడం సహించరానిదని, పాలకుల నిర్లక్ష్యం, వివక్షపై రాబోయే రోజుల్లో పాత్రికేయుల పోరాటం తీవ్రతరం చేయాల్సి వస్తుందని అన్నారు. మరోవైపు కేంద్ర ప్రభుత్వం కూడా జర్నలిస్టులను చిన్న చూపు చూస్తున్నదని, జర్నలిస్టులకున్న ఏకైక సదుపాయం అయిన రైల్వే చార్జీలో 50 శాతం రాయితీని ఎత్తివేసిందని అన్నారు. కేంద్ర ప్రభుత్వం పరిష్కరించాల్సిన సమస్యలపై ఈనెల 27న "ఛలో పార్లమెంట్" కార్యక్రమం చేపడుతున్నామని చెప్పారు. ఫెడరేషన్ రాష్ట్ర ప్రధాన కార్యదర్శి తన్నీరు శ్రీనివాస్ మాట్లాడుతూ, రాష్ట్రవ్యాప్తంగా అన్ని జిల్లాల్లో ఫెడరేషన్ ను మరింత బలోపేతం చేసి, రాబోయే రోజుల్లో సమస్యలపై రాజీలేని పోరాటం చేయాలని అన్నారు. టీడబ్ల్యూజేఎఫ్ యూనియన్ ఏ రాజకీయ పార్టీకి గానీ, ఏ ఒక్క పత్రికకు గానీ అనుబంధం కాదని, ఈ అపోహలతో జర్నలిస్టులు అయోమయంలో పడొద్దని అన్నారు. టీడబ్ల్యూజేఎఫ్ మేడ్చల్-మల్కాజిగిరి జిల్లా అధ్యక్షుడు కట్టెల మల్లేశం అధ్యక్షతన జరిగిన ఈ కార్యక్రమంలో నేషనల్ కౌన్సిల్ సభ్యుడు జగదీశ్వర్, రాష్ట్ర కౌన్సిల్ సభ్యుడు నాగరాజు గౌడ్, సీనియర్ జర్నలిస్టులు విద్యా వెంకట్, ఎర్ర యాకయ్య, జిల్లా ప్రధాన కార్యదర్శి గడ్డమీది అశోక్, ఉపాధ్యక్షుడు కొండల్ రెడ్డి,హైదరాబాద్ జిల్లా కన్వీనర్ వి. రవికుమార్ తదితరులు పాల్గొన్నారు.

#### కూకట్ పల్లి కమిటీ ఎన్నిక

ఈ మహాసభ సందర్భంగా టీడబ్ల్యూజేఎఫ్ కూకట్ పల్లి అసెంబ్లీ నియోజకవర్గం నూతన కమిటీ కార్యవర్గాన్ని ఏకగ్రీవంగా ఎన్నుకున్నారు. అధ్యక్షుడిగా ఎర్ర యాకయ్య, ఉపాధ్యక్షుడిగా బొమ్మ గోపి,ప్రధాన కార్యదర్శిగా అంజిబాబు,సంయుక్త కార్యదర్శి గా నాగార్జున,కోశాధికారి గా షబ్బీర్, కార్యవర్గ సభ్యులుగా నాగరాజు గౌడ్,సైదులు, శ్యాం సుందర్,జే. నవీన్, సుజాత, రాష్ట్ర కౌన్సిల్ సభ్యుడిగా మహేందర్ తదితరులు ఎన్నికయ్యారు.

## ఉత్తమ కామర్స్ అధ్యాపకులుగా బద్రుక అధ్యాపకులు

హైదరాబాద్, జూలై 24: హైదరాబాద్‌లోని ప్రముఖ కామర్స్ కాలేజీ అయిన బద్రుక కళాశాల కు చెందిన అధ్యాపకులకు ఉన్నత విద్యా రంగంలో విశిష్ట సేవలు, నాణ్యమైన బోధన, పరిశోధనలో వారు చేసినటువంటి కృషికి గుర్తింపుగా డా. శ్రీరామ్ ధైద మరియు డాక్టర్ కట్ట మీది నవీన్ కుమార్ లకు ఇన్స్టిట్యూట్ ఆఫ్ ప్రాక్టికల్ అకౌంటెన్సీ (ఐపీఏ) ప్రతిష్ఠాత్మక 'ఉత్తమ కామర్స్ అధ్యాపకుల పురస్కారం' ప్రకటిం చింది.డా. శ్రీరామ్ దైదకు కు 2025 సంవత్సరానికి, డా. కట్ట మీది నవీన్ కుమార్ కు 2026 సంవత్సరానికి ఈ ప్రతిష్ఠాత్మక పురస్కారాలు దక్కాయి. ఇద్దరూ రెండు దశాబ్దాలకు పైగా కామర్స్ విద్యా రంగంలో సేవలందిస్తూ విద్యార్థుల ప్రతిభ వికాసం, నాణ్యమైన బోధన, పరిశోధన, పాఠ్య ప్రణాళికల రూపకల్పన, అధ్యాపక శిక్షణ కార్యక్రమాలు, విద్యార్థులకు మార్గదర్శకత్వం వంటి అంశాల్లో విశేష సేవలు అందిస్తున్నారు. జాతీయ, అంతర్జాతీయ సదస్సులు, శిక్షణా కార్యక్రమాలు, పరిశోధన ప్రాజెక్టుల్లో చురుకుగా పాల్గొంటూ ఉన్నత విద్యా ప్రమాణాల పెంపునకు విశేష కృషి చేసినందుకు ఈ పురస్కారాలు లభించినట్లు ఐపీఏ పేర్కొంది. ఈ సందర్భంగా డాక్టర్ శ్రీరామ్ దైద మరియు డాక్టర్ కట్టమీది నవీన్ కుమార్ తమకు సహకరించిన యాజమాన్యం, సెక్రటరీ శ్రీ శ్రీకిషన్ బద్రుక, డైరెక్టర్ జనరల్ ప్రొ. అభిరామకృష్ణ,కళాశాల ప్రిన్సిపల్ డా.బి. మోహన్ కుమార్ , సహచర అధ్యాపకులు, విద్యార్థులు, కుటుంబ సభ్యులు, శ్రేయోభిలాషులకు కృతజ్ఞతలు తెలిపారు. ఈ గౌరవాన్ని ఉపాధ్యాయ వృత్తికి అంకితం చేస్తూ, భవిష్యత్తులో కూడా విద్యా సేవలను మరింత సమర్థవంతంగా కొనసాగిస్తామని పేర్కొన్నారు.ఈ సందర్భంగా విద్యా రంగ ప్రముఖులు, అధ్యాపకులు, సహచరులు ఇద్దరు అధ్యాపకులను అభినందిస్తూ, ఈ పురస్కారాలు కామర్స్ విద్యా రంగంలో వారి సేవలకు దక్కిన సముచిత గుర్తింపుగా పేర్కొన్నారు.

## కేటీఆర్ జన్మదిన వేడుకల్లో పాల్గొన్న ఎంపీ వద్దిరాజు

### తెలంగాణ భవన్‌లో కుస్తీ పోటీలకు ముఖ్య అతిథిగా హాజరు

### -- కేటీఆర్‌కు జన్మదిన శుభాకాంక్షలు



హైదరాబాద్, జూలై 24 (వాయిస్ టుడే న్యూస్): బీఆర్ఎస్ వర్కింగ్ ప్రెసిడెంట్ కే.టీ. రామారావు 50వ జన్మదినోత్సవం సందర్భంగా మాజీ మంత్రి తలసాని శ్రీనివాస్ యాదవ్ ఆధ్వర్యంలో శుక్రవారం హైదరాబాద్‌లోని తెలంగాణ భవన్‌లో కుస్తీ పోటీలు నిర్వహించారు. ఈ కార్యక్రమానికి బీఆర్ఎస్ పార్లమెంటరీ పార్టీ నాయకుడు, రాజ్యసభ సభ్యుడు వద్దిరాజు రవిచంద్ర ముఖ్య అతిథిగా హాజరయ్యారు. ఈ కార్యక్రమంలో బీఆర్ఎస్ వర్కింగ్ ప్రెసిడెంట్ కేటీఆర్, మాజీ మంత్రి శ్రీనివాస్ గౌడ్, పార్టీ ప్రధాన కార్యదర్శి, మాజీ ఎంపీ రావుల చంద్రశేఖర్ రెడ్డి, మాజీ ఎమ్మెల్యే ఆశన్నగారి జీవన్ రెడ్డి తదితర ప్రముఖులు పాల్గొన్నారు. కుస్తీ పోటీల్లో పాల్గొన్న క్రీడాకారులను ఎంపీ వద్దిరాజు, కేటీఆర్ తదితరులు అభినందించి వారి ప్రతిభను ప్రశంసించారు.

ఈ కార్యక్రమంలో ఎమ్మెల్యే కోవా లక్ష్మీ, పార్టీ సీనియర్ నాయకులు చిరుమళ్ల రాకేష్, గెల్లు శ్రీనివాస్ యాదవ్, అల్లిపురం వెంకటేశ్వర రెడ్డి, గడ్డం శ్రీనివాస్ యాదవ్, తుల ఉమతో పాటు పెద్ద సంఖ్యలో పార్టీ నాయకులు, కార్యకర్తలు, అభిమానులు పాల్గొన్నారు. కేటీఆర్‌కు జన్మదిన శుభాకాంక్షలు తెలిపిన ఎంపీ వద్దిరాజు అనంతరం ఎంపీ వద్దిరాజు రవిచంద్ర తెలంగాణ భవన్‌లో కేటీఆర్‌ను మర్యాదపూర్వకంగా కలిసి పుష్పగుచ్ఛం అందజేసి జన్మదిన శుభాకాంక్షలు తెలిపారు. కేటీఆర్ ప్రజా జీవితంలో మరింత విజయవంతంగా ముందుకు సాగాలని ఆకాంక్షిస్తూ ఆయనకు హృదయపూర్వక అభినందనలు తెలిపారు.

# బీఆర్ఎస్ లీగల్ సెల్ ఆధ్వర్యంలో.. ఘనంగా కేటీఆర్ జన్మదిన వేడుకలు

### బార్ కౌన్సిల్ సభ్యుడు ఎం. సహోదర్ రెడ్డికి ఘన సన్మానం

### బీఆర్ఎస్ లీగల్ సెల్ అభినందన వెల్లువలు



హనుమకొండ, జూలై 24: బీఆర్ఎస్ వర్కింగ్ ప్రెసిడెంట్ కల్వకుంట్ల తారక రామారావు (కేటీఆర్) జన్మదినాన్ని పురస్కరించుకుని హనుమకొండలోని బీఆర్ఎస్ లీగల్ సెల్ కార్యాలయంలో శుక్రవారం కేటీఆర్ జన్మదిన వేడుకలు ఉత్సాహభరితంగా సాగాయి. బీఆర్ఎస్ ఉమ్మడి జిల్లా లీగల్ సెల్ అధ్యక్షుడు గుర్రాల వినోద్ కుమార్ ఆధ్వర్యంలో జరిగిన ఈ కార్యక్రమంలో కేక్ కట్ చేసి, న్యాయవాదులు, పార్టీ నాయకులు, కార్యకర్తలకు స్వీట్లు పంపిణీ చేశారు. "హ్యాపీ బర్త్‌డే కేటీఆర్" నినాదాలతో కార్యాలయం మార్మోగగా, కేటీఆర్ ఆయురారోగ్యాలతో ఉండి తెలంగాణ ప్రజలకు, యువతకు మరిన్ని సేవలు అందించాలని ఆకాంక్షిస్తూ జన్మదిన శుభాకాంక్షలు తెలిపారు. అనంతరం బీఆర్ఎస్ జిల్లా అధ్యక్షుడు, మాజీ ఎమ్మెల్యే దాస్యం వినయ్ భాస్కర్ ఆధ్వర్యంలో ఇటీవల జరిగిన తెలంగాణ రాష్ట్ర బార్ కౌన్సిల్ ఎన్నికల్లో విజయం సాధించిన బార్ కౌన్సిల్ సభ్యుడు ఎం. సహోదర్ రెడ్డిని పార్టీ తరఫున ఘనంగా సన్మానించారు. శాలువాతో సత్కరించి జ్ఞాపికను అందజేసి అభినందనలు.. శుభాకాంక్షలు తెలియజేశారు. ఈ సందర్భంగా వినోద్ కుమార్ మాట్లాడుతూ.. బార్ కౌన్సిల్ ఎన్నికల్లో సహోదర్ రెడ్డి సాధించిన విజయం న్యాయవాదులు ఆయనపై ఉంచిన విశ్వాసానికి నిదర్శనమని పేర్కొన్నారు. న్యాయ వాదుల సమస్యల పరిష్కారానికి ఆయన మరింత కృషి చేసి, బార్ కౌన్సిల్‌లో సమర్థవంతమైన సేవలు అందించాలని ఆకాంక్షించారు. ఇదే స్ఫూర్తితో బీఆర్ఎస్ లీగల్ సెల్ రాష్ట్ర వ్యాప్తంగా పార్టీ బలోపేతానికి, న్యాయవాదుల సంక్షేమానికి కట్టుబడి పనిచేస్తుందని తెలిపారు. ఈ కార్యక్రమంలో బీఆర్ఎస్ లీగల్ సెల్ కార్యదర్శి జి. శివరాజ్, మాజీ కుడా చైర్మన్ మర్రి యాదవ్ రెడ్డి, సీనియర్ నాయకులు వద్దిరాజు గణేష్, టీ. శ్యామ్ సుందర్ రావు, అబ్దుల్ నబి, ఎం. రంజిత్, వసంత్ యాదవ్, శ్రీరామ్ కిరణ్, నాయిని రవి, చెన్నూరి రమేష్, పి. ప్రవీణ్ కుమార్, ఎం.కే. అంబేద్కర్, బొల్ల నాగరాజు, వేణు పటేల్‌తో పాటు పలువురు న్యాయవాదులు, పార్టీ నాయకులు, కార్యకర్తలు పాల్గొన్నారు.



## కేటీఆర్ తెలంగాణ యువతకు స్ఫూర్తి : బీసీఎస్ఎఫ్

### విద్యార్థులకు పుస్తకాల పంపిణీ..

సికింద్రాబాద్, జూలై 24 (వాయిస్ టుడే ప్రతినిధి): కేటీఆర్ తెలంగాణ యువతకు స్ఫూర్తి అని, తెలంగాణ అభివృద్ధికి విశేష కృషి చేసి రాష్ట్ర ప్రతిష్ఠను ప్రపంచ స్థాయికి తీసుకెళ్లిన నాయకుల్లో కేటీఆర్ ఒకరని బీసీ స్టూడెంట్స్ ఫెడరేషన్ (బీసీఎస్ఎఫ్) రాష్ట్ర అధ్యక్షుడు కొమ్మనబోయిన సైదులు యాదవ్ పేర్కొన్నారు. ఈ మేరకు శుక్రవారం బీఆర్ఎస్ పార్టీ వర్కింగ్ ప్రెసిడెంట్, సిరిసిల్ల ఎమ్మెల్యే కల్వకుంట్ల తారక రామారావు (కేటీఆర్) జన్మదినం సందర్భంగా ఆర్ట్స్ కళాశాల ఆవరణలో బీసీఎస్ఎఫ్ రాష్ట్ర అధ్యక్షుడు కొమ్మనబోయిన సైదులు యాదవ్ ఆధ్వర్యంలో కేటీఆర్ జన్మదిన వేడుకలు ఘనంగా నిర్వహించారు. ఈ సందర్భాన్ని పురస్కరించుకొని పోటీ పరీక్షలకు సిద్ధమవుతున్న విద్యార్థులు, యువతకు పెద్దఎత్తున పుస్తకాలు పంపిణీ చేశారు. అనంతరం మొక్కలు నాటి మాట్లాడారు. కేటీఆర్ నాయకత్వంలో తెలంగాణ మరింత అభివృద్ధి సాధించాలని ఆకాంక్షించారు. కేటీఆర్‌కు ఆయురారోగ్యాలు ప్రసాదించాలని భగవంతుడిని ప్రార్థించారు. అలాగే బీఆర్ఎస్ పార్టీని కేటీఆర్ నాయకత్వంలో క్షేత్రస్థాయిలో మరింత బలోపేతం చేయాల్సిన అవసరం ఉందని అన్నారు. ఈ కార్యక్రమంలో విద్యార్థి నాయకులు బీపంగి పవన్, వంశీ, సాయి కిరణ్, సూర్యప్రకాశ్, చింటూ రెడ్డి, గణేష్, నవీన్, ఓంకార్, ప్రభాకర్, మనోజ్ గౌడ్, రాకేష్, సురేందర్, రాఘవేంద్ర, రాజశేఖర్, అనిల్ తదితరులు పాల్గొన్నారు.

## అసత్య ప్రచారాలను నమ్మొద్దు..

### ఆందోళన వద్దు... అప్రమత్తంగా ఉండండి..!

### టీజీఎస్ ఆర్టీసీ అద్దె బస్సు యజమానులకు ఆర్టీసీ యాజమాన్యం విజ్ఞప్తి..

### ప్రభుత్వ ఆదేశాల మేరకే పారదర్శక నిర్ణయాలు..



సికింద్రాబాద్, జూలై 24 (వాయిస్ టుడే ప్రతినిధి): టీజీఎస్ ఆర్టీసీ పరిధిలో సేవలు అందిస్తున్న అద్దె బస్సు యజమానులు ఎలాంటి ఆందోళన చెందాల్సిన అవసరం లేదని సంస్థ యాజమాన్యం స్పష్టం చేసింది. ఆర్టీసీలో అద్దె బస్సుల కొనసాగింపు, నిర్వహణకు సంబంధించిన అన్ని నిర్ణయాలు ప్రభుత్వ ఆదేశాలకు, సంస్థ నిబంధనలకు లోబడి అత్యంత పారదర్శకంగా తీసుకోబడతాయని తెలిపింది. కాబట్టి యజమానులు ఎటువంటి అభద్రతాభావానికి గురికావాల్సిన అవసరం లేదని పేర్కొంది. ఈ క్రమంలో కొందరు తమ వ్యక్తిగత ప్రయోజనాల కోసం అద్దె బస్సు యజమానులను తప్పుదోవ పట్టించేలా అసత్య ప్రచారాలు వ్యాప్తి చేయడంతో పాటు ప్రభుత్వం, ఆర్టీసీ లో అధికారులను మేనేజ్ చేయడానికి డబ్బు అవసరమని అద్దె బస్సు యజమానుల నుంచి డబ్బు వసూలు చేస్తున్నట్లు యాజమాన్యం దృష్టికి వచ్చింది. ఇటువంటి వదంతులు, దుష్ప్రచారాల వల్ల యజమానుల ప్రయోజనాలకే తీవ్ర విఘాతం కలిగే ప్రమాదం ఉందని హెచ్చరించింది. ఆర్టీసీలో అన్ని నిర్ణయాలు అత్యంత పారదర్శకంగా తీసుకోవడం జరుగుతుంది. కాబట్టి అద్దె బస్సు యజమానులందరూ అప్రమత్తంగా ఉండాలని, అనధికారిక ప్రచారాలను గానీ, సంఘాల మాటలను గానీ నమ్మి ఎవరూ మోసపోవద్దని సవినయంగా కోరుతోంది. సంస్థ అధికారికంగా విడుదల చేసే సమాచారాన్ని మాత్రమే ప్రామాణికంగా పరిగణించాలని సూచించింది. అనవసర ప్రచారాలకు లొంగి సంస్థ నిబంధనలకు వ్యతిరేకంగా వ్యవహరిస్తే దానికి సంబంధిత వ్యక్తులే బాధ్యత వహించాల్సి ఉంటుందని గుర్తుచేస్తూ, ప్రశాంత వాతావరణంలో సంస్థతో సహకరించాలని టీజీఎస్ ఆర్టీసీ యాజమాన్యం కోరుతోంది.



## బాలికలు, పిల్లల భద్రతకు దేశవ్యాప్త ఉద్యమం చేపట్టాలి

### ఆల్ ఇండియా డెమోక్రటిక్ స్టూడెంట్స్ ఆర్గనైజేషన్..

### AIDSO జాతీయ సదస్సు.

సికింద్రాబాద్, జూలై 24 (వాయిస్ టుడే ప్రతినిధి): బాలికలు, పిల్లలపై పెరుగుతున్న లైంగిక దాడులు, హత్యలు, అఘాయిత్యాలను అరికట్టేందుకు దేశవ్యాప్తంగా బలమైన ప్రజా ఉద్యమం చేపట్టాలని ఆల్ ఇండియా డెమోక్రటిక్ స్టూడెంట్స్ ఆర్గనైజేషన్ (ూ×ఐూ) పిలుపునిచ్చింది. హైదరాబాద్‌లోని బాగ్‌లింగంపల్లిలోని సుందరయ్య విజ్ఞాన కేంద్రంలో శుక్రవారం నిర్వహించిన బాలికలు, పిల్లలపై అఘాయిత్యాలకు వ్యతిరేకంగా జాతీయ సదస్సు లో ఈ మేరకు తీర్మానం చేశారు. ఈ సదస్సును తెలంగాణ హైకోర్టు మాజీ న్యాయమూర్తి జస్టిస్ డా. జి. రాధారాణి ప్రారంభించి మాట్లాడారు. మహిళలు, చిన్నారుల రక్షణకు పోక్సో, నిర్భయ, దిశ వంటి చట్టాలు అమల్లో ఉన్నప్పటికీ బాధితులకు పూర్తిస్థాయిలో న్యాయం అందడం లేదని ఆందోళన వ్యక్తం చేశారు. ముఖ్య అతిథిగా పాల్గొన్న మాజీ సీఎస్ఐఆర్ – నిస్‌కెయిర్ చీఫ్ సైంటిస్ట్ గౌహర్ రజా, మహిళలపై వివక్ష, చిన్నారులపై పెరుగుతున్న అఘాయిత్యాల పట్ల సమాజంలో నిర్లక్ష్య ధోరణి ఆందోళన కలిగిస్తోందని అన్నారు. ప్రముఖ రాజకీయ ఆర్థికవేత్త పరకాల ప్రభాకర్ మాట్లాడుతూ, ప్రజాస్వామ్య విలువలు బలహీనపడుతున్నాయని, మహిళలకు సమాన పనికి సమాన వేతనం ఇప్పటికీ అమలు కావడం లేదని పేర్కొన్నారు. ూ×ఐూ అఖిల భారత ప్రధాన కార్యదర్శి శిబాశిస్ ప్రహరాజ్, జాయింట్ సెక్రటరీ శృతి శివహరేతో పాటు పలువురు విద్యార్థి నాయకులు ప్రసంగిస్తూ, మహిళలు, పిల్లల భద్రతను ప్రభుత్వాలు అత్యంత ప్రాధాన్యంగా తీసుకోవాలని డిమాండ్ చేశారు. సదస్సులో బాలికలు, పిల్లలపై పెరుగుతున్న నేరాలను అరికట్టాలని, అలాగే పేపర్ లీకేజీ లపై కఠిన చర్యలు తీసుకోవడంతో పాటు ఎన్టిఏ ను రద్దు చేయాలని, విద్యార్థుల ఉద్యమాలపై పోలీసు దాడులను ఖండిస్తూ రెండు తీర్మానాలను ఏకగ్రీవంగా ఆమోదించారు.

RNI No: TGTEL/25/A2649 VOICE OF PRAJALU వాయిస్ ఆఫ్ ప్రజలు ప్రజల గొంతుక - నిజం కోసం.. తెలుగు దినపత్రిక
హైదరాబాద్
శనివారం 25 జూలై 2026

# కేటీఆర్ జన్మదిన వేడుకలు ఘనంగా నిర్వహించిన గోషామహల్ బీఆర్ఎస్ నేతలు

హైదరాబాద్: జూలై 24(వాయిస్ టుడే) : బీఆర్ఎస్ వర్కింగ్ ప్రెసిడెంట్ కల్వకుంట్ల తారక రామారావు (కేటీఆర్) జన్మదినాన్ని పురస్కరించుకుని గోషామహల్ నియోజకవర్గ బీఆర్ఎస్ ఇంచార్జి ఆర్.వి. మహేందర్ కుమార్ ఆధ్వర్యంలో శుక్రవారం పలు సేవా, వేడుకల కార్యక్రమాలు ఘనంగా నిర్వహించారు. ముందుగా కోటిలోని సాయిబాబా ఆలయంలో కేటీఆర్ ఆయురారోగ్యాలు, దీర్ఘాయుష్షు కోరుతూ ప్రత్యేక పూజలు నిర్వహించారు. అనంతరం కింగ్ కోటి జిల్లా ఆసుపత్రిలో రోగులకు పండ్లు పంపిణీ చేశారు.

తదుపరి రామ్‌కోఠి ఏసీఎఫ్ కార్యాలయం సమీపంలో, జుమ్మారాత్ బజార్ చౌరస్తా వద్ద, మంగల్‌హాట్ డివిజన్‌లో, గోషామహల్ ప్రాంతంలో, అలాగే ఎం.జె. ప్రాంతంలో కేక్ కట్ చేసి కేటీఆర్ జన్మదిన వేడుకలను ఘనంగా నిర్వహించారు. ఈ కార్యక్రమాల్లో బీఆర్ఎస్ నాయకులు నాగేందర్ గౌడ్, గడ్డం శ్రీనివాస్ యాదవ్, మీసాల క్రాంతి, బెజిని శ్రీనివాస్, మహ్మద్ ఈసా, శ్రీనివాస్ యాదవ్, బద్రి, శాంతిదేవి, శీలం సరస్వతి, మాణిక్‌లత, అనిల్, టోపీ సాయి, జి. యాదగిరి, శ్రీకాంత్, హెచ్. కుమార్, సంజయ్ సింగ్, బకేష్ సింగ్, గులామ్, గోపాల్ సింగ్, శ్రీశైలం, బీఆర్ఎస్ మెంబర్‌షిప్ ఇన్‌చార్జి నాగేందర్ గౌడ్, రవికుమార్, సందీప్ తదితరులు పాల్గొని కేటీఆర్‌కు జన్మదిన శుభాకాంక్షలు తెలిపారు.



## కేటీఆర్ తెలంగాణ యువతకు స్ఫూర్తి : బీసీఎస్ఎఫ్

**విద్యార్థులకు పుస్తకాల పంపిణీ..**

సికింద్రాబాద్, జూలై 24 (వాయిస్ టుడే ప్రతినిధి): కేటీఆర్ తెలంగాణ యువతకు స్ఫూర్తి అని, తెలంగాణ అభివృద్ధికి విశేష కృషి చేసి రాష్ట్ర ప్రతిష్ఠను ప్రపంచ స్థాయికి తీసుకెళ్లిన నాయకుల్లో కేటీఆర్ ఒకరని బీసీ స్టూడెంట్స్ ఫెడరేషన్ (బీసీఎస్ఎఫ్) రాష్ట్ర అధ్యక్షుడు కొమ్మనబోయిన సైదులు యాదవ్ పేర్కొన్నారు. ఈ మేరకు శుక్రవారం బీఆర్ఎస్ పార్టీ వర్కింగ్ ప్రెసిడెంట్, సిరిసిల్ల ఎమ్మెల్యే కల్వకుంట్ల తారక రామారావు (కేటీఆర్) జన్మదినం సందర్భంగా ఆర్ట్స్ కళాశాల ఆవరణలో బీసీఎస్ఎఫ్ రాష్ట్ర అధ్యక్షుడు కొమ్మనబోయిన సైదులు యాదవ్ ఆధ్వర్యంలో కేటీఆర్ జన్మదిన వేడుకలు ఘనంగా నిర్వహించారు. ఈ సందర్భాన్ని పురస్కరించుకొని పోటీ పరీక్షలకు సిద్ధమవుతున్న విద్యార్థులు, యువతకు పెద్దఎత్తున పుస్తకాలు పంపిణీ చేశారు. అనంతరం మొక్కలు నాటి మాట్లాడారు. కేటీఆర్ నాయకత్వంలో తెలంగాణ మరింత అభివృద్ధి సాధించాలని ఆకాంక్షించారు. కేటీఆర్‌కు ఆయురారోగ్యాలు ప్రసాదించాలని భగవంతుడిని ప్రార్థించారు. అలాగే బీఆర్ఎస్ పార్టీని కేటీఆర్ నాయకత్వంలో క్షేత్రస్థాయిలో మరింత బలోపేతం చేయాల్సిన అవసరం ఉందని అన్నారు. ఈ కార్యక్రమంలో విద్యార్థి నాయకులు బీపంగి పవన్, వంశీ, సాయి కిరణ్, సూర్యప్రకాశ్, చింటూ రెడ్డి, గణేష్, నవీన్, ఓంకార్, ప్రభాకర్, మనోజ్ గౌడ్, రాకేష్, సురేందర్, రాఘవేంద్ర, రాజశేఖర్, అనిల్ తదితరులు పాల్గొన్నారు.

## బీఆర్ఎస్ లీగల్ సెల్ ఆధ్వర్యంలో ఘనంగా కేటీఆర్ జన్మదిన వేడుకలు

**బార్ కౌన్సిల్ సభ్యుడు ఎం. సహోదర్ రెడ్డికి ఘన సన్మానం**

**బీఆర్ఎస్ లీగల్ సెల్ అభినందన వెల్లువలు**





హనుమకొండ, జూలై 24: బీఆర్ఎస్ వర్కింగ్ ప్రెసిడెంట్ కల్వకుంట్ల తారక రామారావు (కేటీఆర్) జన్మదినాన్ని పురస్కరించుకుని హనుమకొండలోని బీఆర్ఎస్ లీగల్ సెల్ కార్యాలయంలో శుక్రవారం కేటీఆర్ జన్మదిన వేడుకలు ఉత్సాహభరితంగా సాగాయి. బీఆర్ఎస్ ఉమ్మడి జిల్లా లీగల్ సెల్ అధ్యక్షుడు గుర్రాల వినోద్ కుమార్ ఆధ్వర్యంలో జరిగిన ఈ కార్యక్రమంలో కేక్ కట్ చేసి, న్యాయవాదులు, పార్టీ నాయకులు, కార్యకర్తలకు స్వీట్లు పంపిణీ చేశారు. “హ్యాపీ బర్త్‌డే కేటీఆర్” నినాదాలతో కార్యాలయం మార్మోగగా, కేటీఆర్ ఆయురారోగ్యాలతో ఉండి తెలంగాణ ప్రజలకు, యువతకు మరిన్ని సేవలు అందించాలని ఆకాంక్షిస్తూ జన్మదిన శుభాకాంక్షలు తెలిపారు. అనంతరం బీఆర్ఎస్ జిల్లా అధ్యక్షుడు, మాజీ ఎమ్మెల్యే దాస్యం వినయ్ భాస్కర్ ఆధ్వర్యంలో ఇటీవల జరిగిన తెలంగాణ రాష్ట్ర బార్ కౌన్సిల్ ఎన్నికల్లో విజయం సాధించిన బార్ కౌన్సిల్ సభ్యుడు ఎం. సహోదర్ రెడ్డిని పార్టీ తరఫున ఘనంగా సన్మానించారు. శాలువాతో సత్కరించి జ్ఞాపికను అందజేసి అభినందనలు.. శుభాకాంక్షలు తెలియజేశారు. ఈ సందర్భంగా వినోద్ కుమార్ మాట్లాడుతూ.. బార్ కౌన్సిల్ ఎన్నికల్లో సహోదర్ రెడ్డి సాధించిన విజయం న్యాయ వాదులు ఆయనపై ఉంచిన విశ్వాసానికి నిదర్శనమని పేర్కొన్నారు. న్యాయ వాదుల సమస్యల పరిష్కారానికి ఆయన మరింత కృషి చేసి, బార్ కౌన్సిల్‌లో సమర్థవంతమైన సేవలు అందించాలని ఆకాంక్షించారు. ఇదే స్ఫూర్తితో బీఆర్ఎస్ లీగల్ సెల్ రాష్ట్ర వ్యాప్తంగా పార్టీ బలోపేతానికి, న్యాయవాదుల సంక్షేమానికి కట్టుబడి పనిచేస్తుందని తెలిపారు. ఈ కార్యక్రమంలో బీఆర్ఎస్ లీగల్ సెల్ కార్యదర్శి జి. శివరాజ్, మాజీ కుడా చైర్మన్ మర్రి యాదవ్ రెడ్డి, సీనియర్ నాయకులు వద్దిరాజు గణేష్, టీ. శ్యామ్ సుందర్ రావు, అబ్దుల్ నబి, ఎం. రంజిత్, వసంత్ యాదవ్, శ్రీరామ్ కిరణ్, నాయిని రవి, చెన్నూరి రమేష్, పి. ప్రవీణ్ కుమార్, ఎం.కే. అంబేద్కర్, బొల్ల నాగరాజు, వేణు పటేల్‌తో పాటు పలువురు న్యాయవాదులు, పార్టీ నాయకులు, కార్యకర్తలు పాల్గొన్నారు.




## ఢిల్లీలో విద్యార్థులపై లాఠీచార్జీని ఖండిస్తూ బీఆర్ఎస్ ధర్నా

**ఇందిరా పార్క్ ధర్నా చౌక్‌లో నిరసనలో కేటీఆర్ తో పాల్గొన్న గోషామహల్ బీఆర్ఎస్ ఇంచార్జ్ ఆర్.వి. మహేందర్ కుమార్**

హైదరాబాద్: జూలై 24(వాయిస్ టుడే): ఢిల్లీలో నిరసన వ్యక్తం చేస్తున్న విద్యార్థులపై పోలీసులు లాఠీచార్జ్ చేయడాన్ని నిరసిస్తూ కేంద్ర ప్రభుత్వానికి వ్యతిరేకంగా బీఆర్ఎస్ పార్టీ ఆధ్వర్యంలో శుక్రవారం ఇందిరా పార్క్ ధర్నా చౌక్ వద్ద ఆందోళన కార్యక్రమం నిర్వహించారు. ఈ కార్యక్రమంలో బిఆర్ఎస్ పార్టీ వర్కింగ్ ప్రెసిడెంట్ కేటీఆర్ తో పాటు గోషామహల్ బీఆర్ఎస్ పార్టీ ఇంచార్జ్ ఆర్.వి. మహేందర్ కుమార్ పాల్గొని నిరసన తెలిపారు. ఈ సందర్భంగా ఆయన మాట్లాడుతూ, ప్రజాస్వామ్య దేశంలో తమ సమస్యలను శాంతియుతంగా వ్యక్తపరుస్తున్న విద్యార్థులపై లాఠీచార్జ్ చేయడం అత్యంత దురదృష్టకరమని అన్నారు. విద్యార్థుల గొంతును అణచివేసే చర్యలను బీఆర్ఎస్ పార్టీ తీవ్రంగా ఖండిస్తుందని పేర్కొన్నారు. విద్యార్థుల సమస్యలను బలప్రయోగంతో కాకుండా చర్చల ద్వారా పరిష్కరించాలని, నిరసన తెలిపే హక్కును గౌరవించాలని, కేంద్ర ప్రభుత్వం ఇటువంటి ఘటనలు పునరావృతం కాకుండా చర్యలు తీసుకోవాలని ఆయన డిమాండ్ చేశారు. ఈ నిరసన కార్యక్రమంలో షేకర్ చారి, క్రాంతి, నరేందర్ యాదవ్, మీ అనిల్, వికీ, శ్రీనివాస్ యాదవ్, బద్రి, రమేష్ గౌడ్ పాల్గొన్నారు.

## బాసర వ్యాస పూర్ణిమ ఉత్సవాలకు జిల్లా ఎస్పీ డా. జి. జానకి షర్మిలను ఆహ్వానించిన బాసర ఆలయ అధికారులు

నిర్మల్ జిల్లా ప్రతినిధి (వాయిస్ టుడే) జూలై 24: బాసర శ్రీ జ్ఞాన సరస్వతి అమ్మవారి ఆలయంలో ఈ నెల 27 నుంచి 29 వరకు నిర్వహించనున్న వ్యాస పూర్ణిమ ఉత్సవాలకు హాజరుకావాలని కోరుతూ బాసర ఆలయ ఈఓ అంజనీ దేవి, స్థానాచార్యులు ప్రవీణ్ పాఠక్, ఉప ప్రధానాచార్యులు శ్రీపాద్ దీక్షితులు నిర్మల్ జిల్లా ఎస్పీ డా. జి. జానకి షర్మిల, ఐపీఎస్ మర్యాదపూర్వకంగా కలిసి ఆహ్వానించారు. ఈ సందర్భంగా ఆలయ అధికారులు జిల్లా ఎస్పీకి వ్యాస పూర్ణిమ ఉత్సవాల ఆహ్వాన పత్రికను అందజేశారు. అనంతరం వేద పండితులు వేదాశీర్వచనాలతో ఆశీర్వదించి, వ్యాస పూర్ణిమ ఉత్సవాల ఆధ్యాత్మిక, వైదిక విశిష్టతను వివరించారు. ఉత్సవాలకు విచ్చేసి అమ్మవారి దర్శనం చేసుకోవాలని కోరారు. జిల్లా ఎస్పీ డా. జి. జానకి షర్మిల, ఐపీఎస్ వారి ఆహ్వానాన్ని సాదరంగా స్వీకరించి, ఆలయ అధికారులు, వేద పండితులకు కృతజ్ఞతలు తెలిపారు.



## కేటీఆర్ జన్మదిన వేడుకల్లో పాల్గొన్న ఎంపీ వద్దిరాజు

**తెలంగాణ భవన్‌లో కుస్తీ పోటీలకు ముఖ్య అతిథిగా హాజరు**

**-- కేటీఆర్‌కు జన్మదిన శుభాకాంక్షలు**

హైదరాబాద్, జూలై 24 (వాయిస్ టుడే న్యూస్): బీఆర్ఎస్ వర్కింగ్ ప్రెసిడెంట్ కే.టీ. రామారావు 50వ జన్మదినోత్సవం సందర్భంగా మాజీ మంత్రి తలసాని శ్రీనివాస్ యాదవ్ ఆధ్వర్యంలో శుక్రవారం హైదరాబాద్‌లోని తెలంగాణ భవన్‌లో కుస్తీ పోటీలు నిర్వహించారు. ఈ కార్యక్రమానికి బీఆర్ఎస్ పార్లమెంటరీ పార్టీ నాయకుడు, రాజ్యసభ సభ్యుడు వద్దిరాజు రవిచంద్ర ముఖ్య అతిథిగా హాజరయ్యారు. ఈ కార్యక్రమంలో బీఆర్ఎస్ వర్కింగ్ ప్రెసిడెంట్ కేటీఆర్, మాజీ మంత్రి శ్రీనివాస్ గౌడ్, పార్టీ ప్రధాన కార్యదర్శి, మాజీ ఎంపీ రావుల చంద్రశేఖర్ రెడ్డి, మాజీ ఎమ్మెల్యే ఆశన్నగారి జీవన్ రెడ్డి తదితర ప్రముఖులు పాల్గొన్నారు. కుస్తీ పోటీల్లో పాల్గొన్న క్రీడాకారులను ఎంపీ వద్దిరాజు, కేటీఆర్ తదితరులు అభినందించి వారి ప్రతిభను ప్రశంసించారు. ఈ కార్యక్రమంలో ఎమ్మెల్యే కోవా లక్ష్మీ, పార్టీ సీనియర్ నాయకులు చిరుమళ్ల రాకేష్, గెల్లు శ్రీనివాస్ యాదవ్, అల్లిపురం వెంకటేశ్వర రెడ్డి, గడ్డం శ్రీనివాస్ యాదవ్, తుల ఉమతో పాటు పెద్ద సంఖ్యలో పార్టీ నాయకులు, కార్యకర్తలు, అభిమానులు పాల్గొన్నారు.

**కేటీఆర్‌కు జన్మదిన శుభాకాంక్షలు తెలిపిన ఎంపీ వద్దిరాజు**

అనంతరం ఎంపీ వద్దిరాజు రవిచంద్ర తెలంగాణ భవన్‌లో కేటీఆర్‌ను మర్యాదపూర్వకంగా కలిసి పుష్పగుచ్ఛం అందజేసి జన్మదిన శుభాకాంక్షలు తెలిపారు. కేటీఆర్ ప్రజా జీవితంలో మరింత విజయవంతంగా ముందుకు సాగాలని ఆకాంక్షిస్తూ ఆయనకు హృదయపూర్వక అభినందనలు తెలిపారు.



## ఓటరు ప్రత్యేక సమగ్ర సవరణ ప్రక్రియను పరిశీలించిన కూచాడీ శ్రీహరి రావు



నిర్మల్ జిల్లా ప్రతినిధి (వాయిస్ టుడే)జూలై 24: నిర్మల్ పట్టణంలో కొనసాగుతున్న ఓటరు ప్రత్యేక సమగ్ర సవరణ (ఎస్ ఐ ఆర్) ప్రక్రియను ఈ రోజు నిర్మల్ నియోజకవర్గ కాంగ్రెస్ పార్టీ ఇంచార్జ్ కూచాడీ శ్రీహరి రావు పరిశీలించారు. ఈ సందర్భంగా ఆశ్రా కాలనీ, ఇంద్రానగర్, ద్యాగవాడ, ప్రియదర్శిని నగర్ తదితర ప్రాంతాల్లో కొనసాగుతున్న ఓటరు నమోదు ప్రక్రియను పరిశీలించి, బూత్ లెవల్ అధికారులను (బి ఎల్ ఓ లు) అడిగి వివరాలు తెలుసుకున్నారు. అలాగే ఓటరు నమోదు కోసం వచ్చిన ప్రజలతో సుదీర్ఘంగా మాట్లాడి, నమోదు ప్రక్రియపై వారి అభిప్రాయాలను అడిగి తెలుసుకున్నారు. అర్హత కలిగిన ప్రతి ఒక్కరి పేరు ఓటరు జాబితాలో తప్పనిసరిగా నమోదు అయ్యేలా చర్యలు తీసుకోవాలని, ఈ ప్రక్రియలో బీఎల్‌వోలు, బీఎల్ఏలు పరస్పర సమన్వయంతో పనిచేయాలని శ్రీహరి రావు సూచించారు. అదేవిధంగా, తమకు అందిన ప్రతి ఓటరు దరఖాస్తు (ఫారం) వివరాలను ఎన్నికల సంఘం నిర్దేశించిన విధి విధానాల ప్రకారం తప్పనిసరిగా ఆన్‌లైన్‌లో నమోదు చేయాలని సూచించారు. ఈ విషయంలో బీఎల్‌వోలు, బీఎల్ఏలు ఎలాంటి నిర్లక్ష్యానికి తావు ఇవ్వకుండా అత్యంత అప్రమత్తంగా వ్యవహరించాలని, ఆన్‌లైన్ ప్రక్రియలో ఖచ్చితత్వం పాటిస్తూ ప్రతి దరఖాస్తును సకాలంలో నమోదు చేయాలని కోరారు. చిన్నపాటి పొరపాటు వల్ల కూడా అర్హులైన ఓటర్లు ఇబ్బందులు పడే అవకాశం ఉన్నందున ప్రతి దరఖాస్తును క్షుణ్ణంగా పరిశీలించి పారదర్శకంగా నమోదు చేయాలని సూచించారు. ఈ కార్యక్రమంలో కాంగ్రెస్ నాయకులు ఎర్రవోతు రాజేందర్, వెంగ్వపేట రమేష్, కొట్టే శేఖర్, నాంపల్లి కిరణ్, పరిమండల్ అన్వార్, పుడారి శివ, ప్రశాంత్, గాయిదపల్లి సంతోష్ సర్పంచ్ వసంత్, దిల్వార్‌పూర్ రవి తదితరులు పాల్గొన్నారు.

## వాస్తాపూర్‌లో నూతన అంగన్వాడీ కేంద్రన్ని ప్రారంభించిన ఎమ్మెల్యే పవార్ రామారావు పటేల్

**వట్టోలిలో రూ.37 లక్షలతో పాఠశాల ప్రహరీ గోడ నిర్మాణానికి భూమిపూజ.**



నిర్మల్ జిల్లా ప్రతినిధి (వాయిస్ టుడే)జూలై 24: నిర్మల్ జిల్లా లోకేశ్వరం మండలంలోని వాస్తాపూర్ గ్రామంలో నూతనంగా నిర్మించిన అంగన్వాడీ కేంద్రాన్ని ముధోల్ శాసనసభ్యులు శ్రీ పవార్ రామారావు పటేల్ ముఖ్య అతిథిగా హాజరై ప్రారంభించారు.ఈ సందర్భంగా ఏర్పాటు చేసిన సభలో ఎమ్మెల్యే మాట్లాడుతూ గ్రామాల్లో నెలకొన్న రోడ్లు, డ్రైనేజీ, విద్యుత్ సమస్యలను దశలవారీగా పరిష్కరిస్తామని హామీ ఇచ్చారు.మండలంలోని అన్ని గ్రామాలకు నూతన ఈజీఎస్ పథకం కింద కమ్యూనిటీ హాళ్లు, కళ్యాణ మండపాలను మంజూరు చేయడానికి కృషి చేస్తామని తెలిపారు.అదేవిధంగా చెరువుల మరమ్మతులు, లిఫ్ట్ ఇరిగేషన్ పనులను చేపట్టి సాగునీటి సౌకర్యాలను మెరుగుపరుస్తామని, మండలంలోని అన్ని ప్రధాన రహదారుల అభివృద్ధి పనులను పూర్తి చేస్తామని ఎమ్మెల్యే పేర్కొన్నారు. అనంతరం వట్టోలి గ్రామంలో రూ.37 లక్షల వ్యయంతో నిర్మించనున్న ప్రభుత్వ పాఠశాల ప్రహరీ గోడ నిర్మాణ పనులకు ఎమ్మెల్యే పవార్ రామారావు పటేల్ భూమిపూజ నిర్వహించారు.

# ఢిల్లీలో విద్యార్థులపై లాఠీచార్జికి నిరసన

## సోన్‌లో విద్యా సంస్థల బంద్ సంపూర్ణం




నిర్మల్ జిల్లా ప్రతినిధి (వాయిస్ టుడే) జూలై 24 : సోన్ మండలం దేశ రాజధాని ఢిల్లీలో విద్యా హక్కుల కోసం, నీట్ పేపర్ లీకేజీలపై శాంతియుతంగా నిరసన తెలుపుతున్న విద్యార్థులపై కేంద్ర ప్రభుత్వ కనుసన్నల్లో ఢిల్లీ పోలీసులు అమానుషంగా జరిపిన లాఠీచార్జిని ఖండిస్తూ.. సోన్ మండల కేంద్రంలో విద్యా సంస్థల బంద్ విజయవంతమైంది. విద్యార్థి సంఘాల ఉమ్మడి పిలుపు మేరకు మండలంలోని అన్ని ప్రభుత్వ, ప్రైవేట్ పాఠశాలలు, జూనియర్ కళాశాలలు స్వచ్ఛందంగా మూతపడ్డాయి.ఉదయం నుంచే విద్యార్థి సంఘాల నాయకులు మండల కేంద్రంలోని ప్రధాన రహదారులు, విద్యా సంస్థల వద్దకు చేరుకుని కేంద్ర ప్రభుత్వ నిరంకుశ వైఖరికి వ్యతిరేకంగా పెద్ద పెట్టున నినాదాలు చేశారు. ఈ నిరసన ప్రదర్శనకు విద్యా సంస్థల యాజమాన్యాలు, ఉపాధ్యాయులు మరియు తల్లిదండ్రులు పూర్తి మద్దతు ప్రకటించి సహకరించారు.

**విద్యార్థుల ముఖ్య డిమాండ్లు**

ఢిల్లీలో విద్యార్థులు మరియు మహిళా నిరసనకారులపై అమానుషంగా లాఠీచార్జి చేసిన పోలీసులపై వెంటనే కఠిన చర్యలు తీసుకోవాలి.

నిరంతర పేపర్ లీకేజీలతో లక్షలాది మంది విద్యార్థుల భవిష్యత్తును అంధకారంలోకి నెట్టిన నేషనల్ టెస్టింగ్ ఏజెన్సీ (ఎన్ టి ఎ)ని రద్దు చేయాలి.

విద్యార్థుల సమస్యలను పరిష్కరించడంలో విఫలమైన కేంద్ర విద్యాశాఖ మంత్రి వెంటనే తన పదవికి రాజీనామా చేయాలి. విద్యార్థుల ప్రాథమిక మరియు రాజ్యాంగబద్ధమైన శాంతియుత నిరసన హక్కులను కాలరాయడం ఆపాలి.

ఈ సందర్భంగా కాంగ్రెస్ పార్టీ మండల అధ్యక్షుడు మొయినుద్దీన్ మాట్లాడుతూ.. ప్రజాస్వామ్య దేశంలో విద్యార్థులు తమ సమస్యలపై ప్రశ్నిస్తే లాఠీలతో సమాధానం చెప్పడం కేంద్ర ప్రభుత్వ అహంకారానికి నిదర్శనమన్నారు. చదువుకునే విద్యార్థులపై బలప్రయోగం చేయడం సభ్య సమాజం తలదించుకునేలా ఉందన్నారు. ఇప్పటికైనా కేంద్రం మొండివైఖరి వీడి విద్యార్థుల సమస్యలను పరిష్కరించకుంటే దేశవ్యాప్తంగా ఉద్యమాన్ని మరింత ఉధృతం చేస్తామని హెచ్చరించారు. ఈ కార్యక్రమంలో కాంగ్రెస్ పార్టీ నాయకులు కడ్తాల్ సర్పంచ్ గుర్రం రాము, అజహర్, ప్రేమ్, పోశెట్టి, జగన్ , భీమన్న, జంగం సర్వేశ్, మోహన్ తదితరులు పాల్గొన్నారు.

# అంతర్రాష్ట్ర సుపారీ గ్యాంగ్‌ను అరెస్ట్ చేసిన నిర్మల్ పోలీసులు

## ప్రత్యేక పోలీసు బృందాల చాకచక్యంతో సంచలన హత్య కేసు ఛేదన

నిర్మల్ జిల్లా ప్రతినిధి (వాయిస్ టుడే)జూలై 24: నిర్మల్ జిల్లాలో శాంతిభద్రతల పరిరక్షణకు కట్టుబడి ఉన్న నిర్మల్ జిల్లా పోలీసు సూపరింటెండెంట్ డా. జి. జానకి షర్మిల, ఐపీఎస్ ఆదేశాల మేరకు ఏర్పాటు చేసిన రెండు ప్రత్యేక పోలీసు బృందాలు హత్యకు సుపారీ తీసుకున్న నిందితులను చాకచక్యంగా అరెస్ట్ చేశాయి. విశ్వసనీయ సమాచారం, సాంకేతిక ఆధారాలు, సీసీటీవీ ఫుటేజీలు, కాల్ డేటా విశ్లేషణ తదితర ఆధారాలపై ప్రత్యేక బృందాలు విస్తృతంగా దర్యాప్తు చేపట్టి సుపారీ హంతకులను అదుపులోకి తీసుకున్నాయి. నిందితుల వద్ద నుంచి నేరానికి ఉపయోగించిన స్కార్పియో కారు, ఒక మోటార్ సైకిల్, రెండు కత్తులు, ఐదు సెల్‌ఫోన్లు స్వాధీనం చేసుకున్నాయి.

దర్యాప్తులో వెల్లడైన వివరాల ప్రకారం, ఈ హత్యకు ప్రధాన కుట్రదారుగా మృతుడు అస్లాం ఖాన్ సవితి తల్లి అన్వరీ బేగం ఉన్నట్లు పోలీసులు గుర్తించారు. విచారణలో ఆమె తన సవితి కుమారుడు అస్లాం ఖాన్‌తో అక్రమ సంబంధం కొనసాగించినట్లు తేలింది. ఇటీవల అస్లాం ఖాన్ తాను అందరిలాగే వివాహం చేసుకుని కుటుంబ జీవితం గడపాలని, పిల్లలను కనాలని నిర్ణయించుకున్నట్లు ఆమెకు చెప్పాడు. దీనికి అన్వరీ బేగం తీవ్ర అభ్యంతరం వ్యక్తం చేస్తూ, వివాహం చేసుకోవద్దని, తమ సంబంధం ఇలాగే కొనసాగాలని, అవసరమైన ఆర్థిక సహాయం అందిస్తానని, ఒకవేళ వివాహం చేసుకుంటే చంపిస్తానని హెచ్చరించినట్లు దర్యాప్తులో వెల్లడైంది. ఈ విషయాన్ని అస్లాం ఖాన్ తన బాబాయి అంజాద్ ఖాన్‌కు తెలియజేయడంతో కుటుంబ సభ్యులకు, బంధువులకు వీరి సంబంధం గురించి తెలిసి వివాదాలు చోటుచేసుకున్నాయి. అనంతరం అస్లాం ఖాన్ భయంతో వైఎస్సార్ కాలనీలో నివసిస్తున్న తన బాబాయి అంజాద్ ఖాన్ వద్దకు వెళ్లి అక్కడే ఉంటూ ఆటో నడుపుకుంటూ జీవనం సాగిస్తున్నాడు.

తన అక్రమ సంబంధం కుటుంబ సభ్యులకు, బంధువులకు, కాలనీలోని ఇతరులకు తెలిసి పరువు పోయిందనే ఆగ్రహంతో పాటు, అస్లాం ఖాన్ తనను విడిచి మరో యువతిని వివాహం చేసుకుని వెళ్లిపోతాడనే కక్షతో అన్వరీ బేగం అతనిని హత్య చేయాలని నిర్ణయించుకుంది.

ఈ క్రమంలో మహారాష్ట్రకు చెందిన తన పరిచయస్తుడు ముఖీద్‌తో అస్లాం ఖాన్‌ను హత్య చేస్తే రూ.6 లక్షలు ఇస్తానని సుపారీ ఒప్పందం కుదుర్చుకుంది. అందులో భాగంగా రూ.50 వేల అడ్వాన్స్ చెల్లించి, హత్య అనంతరం మిగిలిన మొత్తం చెల్లిస్తానని ఒప్పందం చేసుకుంది. అంతేకాకుండా అస్లాం ఖాన్‌కు సంబంధించిన ఫోటోలు, వ్యక్తిగత వివరాలను ముఖీద్‌కు అందజేసింది. అలాగే తన స్వంత తమ్ముడు షేక్ మహమ్మద్కు ఆర్థిక సహాయం చేస్తానని చెప్పి హత్య కుట్రలో భాగస్వామిని చేసినట్లు పోలీసులు వెల్లడించారు.




### మొదటి హత్యాయత్నం విఫలం

సుపారీ తీసుకున్న నిందితులు ముఖీద్, అఫ్రోజ్, సాయినాథ్ పవార్లు 01.07.2026న నిర్మల్‌కు వచ్చి ప్రభుత్వ ఆసుపత్రి వద్ద అస్లాం ఖాన్‌ను హత్య చేయడానికి ప్రయత్నించారు. అయితే అక్కడ ప్రజలు అధిక సంఖ్యలో ఉండటంతో తమ ప్రయత్నాన్ని విరమించుకుని తిరిగి మహారాష్ట్రకు వెళ్లిపోయారు.

### హత్య జరిగిన తీరు

మొదటి ప్రయత్నం విఫలమైన అనంతరం నిందితులు మరోసారి హత్యకు పక్కా ప్రణాళిక రూపొందించారు. తేదీ 14.07.2026న నిందితులు ముఖీద్, అఫ్రోజ్, షేక్ షాహిద్ ఏ సల్మాన్, సాయినాథ్ పవార్లు కిరాయికి తీసుకున్న స్కార్పియో వాహనంలో మహారాష్ట్ర నుంచి బయలుదేరి భోకర్, భైంసా మీదుగా 15.07.2026 ఉదయం సుమారు 5.00 గంటలకు దిలావర్‌పూర్ టోల్‌ప్లాజా వద్దకు చేరుకున్నారు. అక్కడ టోల్ రుసుము చెల్లించిన అనంతరం గుర్తింపు రాకుండా ఉండేందుకు వాహనం నంబర్ ప్లేట్ చివరి అంకె లిలి"6"లిలిను తొలగించారు.

అనంతరం నిర్మల్ పట్టణంలోని అంబేద్కర్ విగ్రహం వద్దకు చేరుకుని ప్రధాన కుట్రదారు అన్వరీ బేగం, ఆమె సోదరుడు షేక్ మహమ్మద్‌లను కలిశారు. వారి సూచనల మేరకు వైఎస్సార్ కాలనీలోని రోడ్ నెం.8 ప్రాంతంలో రెక్కీ నిర్వహించారు. అనంతరం అన్వరీ బేగంను అక్కడే దింపి, షేక్ మహమ్మద్‌ను అంబేద్కర్ విగ్రహం వద్ద దింపి, ఇండియన్ ఆయిల్ పెట్రోల్ బంకులో డీజిల్ నింపించుకుని తిరిగి వైఎస్సార్ కాలనీకి చేరుకున్నారు.

అన్వరీ బేగం అస్లాం ఖాన్ కదలికలను నిరంతరం నిందితులకు తెలియజేస్తూ, అతను నల్ల చొక్కా ధరించి ఉన్నాడని, అతని ఆటోకు నల్ల జెండాలు కట్టివున్నాయని సమాచారం అందించింది. దీంతో నిందితులు ఈడెన్ గార్డెన్ సమీపంలో సుమారు గంటసేపు మాటువేసి వేచి ఉన్నారు. అస్లాం ఖాన్ తన ఆటోలో ప్రయాణికులను తీసుకుని నిర్మల్ బస్టాండ్ వైపు వస్తుండగా, ముందస్తు ప్రణాళిక ప్రకారం ముఖీద్, అఫ్రోజ్ స్కార్పియో వాహనం నుంచి దిగి ఆటోను అడ్డగించి అస్లాం ఖాన్‌ను బయటకు లాగి కత్తులతో విచక్షణారహితంగా దాడి చేశారు. అదే సమయంలో షేక్ షాహిద్ ఏ సల్మాన్, సాయినాథ్ పవార్ ఎవరైనా అడ్డువస్తే వారిని భయపెట్టేందుకు సిద్ధంగా ఉన్నారు. తీవ్రంగా గాయపడిన అస్లాం ఖాన్ రక్తపు మడుగులో పడిపోగా, అతను మృతి చెందినట్లు భావించిన నిందితులు అక్కడి నుంచి సారంగాపూర్ మీదుగా మహారాష్ట్రలోని నాందేడ్ వైపు పరారయ్యారు. అనంతరం చికిత్స పొందుతూ అస్లాం ఖాన్ అదే రోజు మృతి చెందాడు.

### వేగంగా స్పందించిన నిర్మల్ పోలీసులు

సంఘటన జరిగిన వెంటనే నిర్మల్ పోలీసులు ప్రత్యేకంగా నాలుగు దర్యాప్తు బృందాలను ఏర్పాటు చేసి, సాంకేతిక ఆధారాలు, సీసీటీవీ ఫుటేజీలు, కాల్ డేటా, విశ్వసనీయ సమాచారాన్ని విశ్లేషించి నిందితుల ఆచూకీ కనుగొన్నారు. అనంతరం ా2 ముఖీద్, ా3 అఫ్రోజ్, ా4 షేక్ షాహిద్ ఏ సల్మాన్, ా5 సాయినాథ్ పవార్, ా6 షేక్ మహమ్మద్లను అరెస్ట్ చేసి వారి వద్ద నుంచి నేరానికి ఉపయోగించిన స్కార్పియో కారు (వీ౨ 22 = 9696), ఒక మోటార్ సైకిల్, రెండు కత్తులు, ఐదు సెల్‌ఫోన్లను స్వాధీనం చేసుకున్నారు. ఈ కేసులో ప్రధాన కుట్రదారు అన్వరీ బేగం (ా1)ను 17.07.2026న అరెస్ట్ చేసి విచారించగా, కేసుకు సంబంధించిన విషయాలను వెల్లడించినట్లు పోలీసులు తెలిపారు. అనంతరం ఆమెను న్యాయస్థానంలో హాజరుపరచగా, కోర్టు ఆమెను జ్యుడీషియల్ కస్టడీకి పంపింది. ఈ కేసును అత్యంత వేగంగా ఛేదించి నిందితులను అరెస్ట్ చేయడంలో పర్యవేక్షణ వహించిన నిర్మల్ ఎస్‌డీపీఓ పి. శ్రీనివాస్, ప్రత్యేక బృందాల అధికారులు ఎం. కృష్ణ (సీఐ, నిర్మల్ రూరల్), జి. లింబాద్రి (ఎస్ఐ, నిర్మల్ రూరల్), ఎస్. శ్రీకాంత్ (ఎస్ఐపీ, సారంగాపూర్), గోపీ (ఎస్ఐ, సోన్),గణేష్ ఎస్సై నర్సాపూర్ సాయి కృష్ణ ఆర్ఎస్ఐ, డీఏఆర్, నిర్మల్ తో పాటు దర్యాప్తులో పాల్గొన్న పోలీసు సిబ్బందిని జిల్లా ఎస్పీ డా. జి. జానకి షర్మిల, ఐపీఎస్ అభినందించారు.

ఈ కేసు ఛేదనలో విశేష కృషి చేసి, కీలక సమాచారాన్ని అందించి దర్యాప్తుకు సహకరించిన భైంసా ఏఎస్పీ శ్రీ సాయి కిరణ్, ఐపీఎస్, ముథోల్ సీఐ శ్రీ రవీంద్ర నాయక్, లోకేశ్వరం ఎస్సై శ్రీ అశోక్, కుబీర్ ఎస్సై శ్రీ కృష్ణారెడ్డిలను జిల్లా ఎస్పీ డా. జి. జానకి షర్మిల, ఐపీఎస్ ప్రత్యేకంగా అభినందించారు. భవిష్యత్తులో కూడా ఇదే విధమైన సమన్వయం, అంకితభావంతో విధులు నిర్వహించాలని ఆమె సూచించారు.




## నిర్మల్ జిల్లాలో సంపూర్ణ విజయవంతమైన బంద్ యు ఎస్ ఫ్ ఐ జిల్లా కమిటీ

నిర్మల్ జిల్లా ప్రతినిధి (వాయిస్ టుడే) జూలై 24: యు ఎస్ ఫ్ ఐ తెలంగాణ రాష్ట్ర కమిటీ పిలుపు మేరకు ఢిల్లీలో నీట్ పేపర్ లీకేజ్ అంశంపై శాంతియుతంగా నిరాహార దీక్ష చేస్తున్న వారిపై జరిగిన లాఠీచార్జ్‌కు నిరసనగా ఈరోజు నిర్వహించిన విద్యాసంస్థల బంద్ నిర్మల్ జిల్లాలో విజయవంతంగా నిర్వహించబడిందని యు ఎస్ ఫ్ ఐ నిర్మల్ జిల్లా కార్యదర్శి నామత్కర్ నవీన్ ఒక పత్రికా ప్రకటనలో తెలిపారు. నిర్మల్ పట్టణంలోని ప్రభుత్వ బాలుర జూనియర్ కళాశాల, ప్రభుత్వ బాలికల జూనియర్ కళాశాలతో పాటు వివిధ ప్రభుత్వ, ప్రైవేట్ విద్యాసంస్థలు బంద్‌కు సహకరించయని ఆయన పేర్కొన్నారు. విద్యార్థులు స్వచ్ఛందంగా బంద్‌లో పాల్గొని కేంద్ర ప్రభుత్వ నిరంకుశ వైఖరికి వ్యతిరేకంగా తమ నిరసనను తెలియజేశారని అన్నారు. నీట్ పేపర్ లీకేజ్ ఘటనపై పారదర్శక విచారణ జరిపి బాధ్యులపై కఠిన చర్యలు తీసుకోవాలని, విద్యార్థుల భవిష్యత్తుతో ఆటలాడుతున్న కేంద్ర ప్రభుత్వ వైఖరిని దేశ ప్రజలు గమనిస్తున్నారని పేర్కొన్నారు. శాంతియుతంగా నిరసన వ్యక్తం చేస్తున్న విద్యార్థులు, యువతపై లాఠీచార్జ్ చేయడం ప్రజాస్వామ్య విలువలను కాలరాయడమేనని తీవ్రంగా ఖండించారు. కేంద్ర ప్రభుత్వం వెంటనే విద్యార్థుల డిమాండ్లపై స్పందించి, నీట్ పేపర్ లీకేజ్‌కు బాధ్యులైన వారిని కఠినంగా శిక్షించాలని, విద్యార్థి ఉద్యమాలపై అణచివేత ధోరణిని విరమించాలని డిమాండ్ చేశారు. విద్యార్థుల హక్కుల పరిరక్షణ కోసం యు ఎస్ ఫ్ ఐ ఆధ్వర్యంలో భవిష్యత్తులో కూడా ఉద్యమాలు మరింత ఉధృతం చేస్తామని హెచ్చరించారు. ఈ బంద్‌ను విజయవంతం చేయడంలో సహకరించిన విద్యార్థులు, అధ్యాపకులు, ప్రజాసంఘాలు, ప్రజాస్వామ్యవాదులు మరియు అన్ని వర్గాల ప్రజలకు యు ఎస్ ఫ్ ఐ నిర్మల్ జిల్లా కమిటీ తరపున హృదయపూర్వక ధన్యవాదాలు తెలిపారు.



## ప్రాణ మిత్రుడు సాగర్ మరణం ఎంతో బాధాకరం : జస్టిస్ నగేష్ భీమపాక

భద్రాచలం, జూలై 24 : తన న్యాయ వృత్తి జీవితం విద్యాసాగర్ తో ఎంతో ముడిపడి వుందని, అవి మరిచిపోలేని జ్ఞాపకాలని తెలంగాణ హైకోర్టు న్యాయమూర్తి జస్టిస్ నగేష్ భీమపాక పేర్కొన్నారు. సీన ఇటీవల మరణించిన సీనియర్ న్యాయవాది కె విద్యాసాగర్ సంస్మరణ సభ బార్ అసోసియేషన్ ఆధ్వర్యంలో శుక్రవారం నిర్వహించారు. ముఖ్య అతిథి గా పాల్గొన్న జస్టిస్ నగేష్ భీమపాక మాట్లాడుతూ తాను న్యాయవాది గా వృత్తి ప్రారంభించిన నాటి నుండి నేటి వరకు విద్యా సాగర్ తో ఉన్న అనుబంధం ను గుర్తు చేసుకున్నారు. తాను ఒక మంచి ప్రాణ మిత్రుడిని కోల్పోయానని ఆవేదన వ్యక్తం చేసారు. సాగర్ కుటుంబ సభ్యులకు తన ప్రగాఢ సానుభూతిని తెలియజేస్తూ, తాను అన్నీ వేళలా కుటుంబానికి అండ గా ఉంటానని అన్నారు. సీనియర్ న్యాయవాది అయిన రమణారావు వద్ద ఇద్దరం పనిచేశామని, ఇద్దరు కలిసి ప్రతివారం చింతూరు, వెంకటాపురం పలు ప్రాంతాల్లో తిరిగిన సంగతులు, జ్ఞాపకాలను గుర్తు చేసుకున్నారు. అటువంటి మిత్రుడు ఇక లేడనేది ఊహించలేక పోతున్నానని చెప్పారు. పైకి మాట్లాడుతున్నా గుండెలో ఎంతో భాధగా వుందని అన్నారు. న్యాయవాది విద్యాసాగర్ స్నేహాన్ని, కల్మషం లేని ఆయన వ్యక్తిత్వాన్ని, మంచితనాన్ని మిత్రులతో పంచుకున్నారు. గడిచిన సంవత్సరం కాలంలోనే భద్రాచలం లో తనకు అత్యంత సన్నిహితులు, ప్రాణ మిత్రులు గా ఉన్న బొద్దులూరి శ్రీనివాసరావు, పాన్ షాప్ సీనన్న, స్వరూప్, షరీఫ్, సాగర్ వీరంతా మరణించడం తనకు తీరని వేదన మిగిల్చిందని జస్టిస్ నగేష్ తెలిపారు. సాగర్ కుటుంబానికి సాగర్ లేని లోటు తీర్చలేమని, వారికి ఎప్పుడూ అండగా వుంటామని హామి ఇచ్చి కుటుంబ సభ్యులకు ధైర్యం చెప్పారు. ఈ కార్యక్రమంలో జుడిషియల్ ఫస్ట్ క్లాస్ మెజిస్ట్రేట్ శివ నాయక్, జుడిధియల్సీనియర్ న్యాయవాదులు కృష్ణ కుమార్, ఎం వి రమణారావు, భద్రాచలం బార్ అసోసియేషన్ అధ్యక్షులు కొడాలి శ్రీనివాసన్, కార్యదర్శి పి. శ్రీనివాస చారి, నండూరి శ్రీనివాసరావు, రావి రామ్మోహనరావు, టి. వసంత్, టి. చైతన్య, శ్రీమన్నారాయణ, పలివెల నరసింహారావు, గోడపర్తి నాగరాజు, ఎస్.కె.అక్తర్ కృష్ణ కుమారి, శర్మ, బి. అరుణ్ చంద్, పేరాల వెంకటేశ్వర్లు, చంద్ పాల్గొన్నారు.



## ఏన్కూర్‌లో కేటీఆర్ జన్మదిన వేడుకలకు బీఆర్ఎస్ శ్రేణుల సందడి

**వైరా నియోజకవర్గ నాయకులు బాదావత్ బాలాజీ ఆధ్వర్యంలో కేక్ కట్**

**కేటీఆర్ నాయకత్వాన్ని కొనియాడిన నాయకులు**

వాయిస్ టుడే/వైరా ప్రతినిధి: బీఆర్ఎస్ వర్కింగ్ ప్రెసిడెంట్ శ్రీ కల్వకుంట్ల తారక రామారావు (కేటీఆర్) జన్మదినాన్ని పురస్కరించుకుని ఏన్కూర్ మండలంలో బీఆర్ఎస్ శ్రేణులు ఉత్సాహంగా వేడుకలు నిర్వహించాయి. వైరా నియోజకవర్గ నాయకులు బాదావత్ బాలాజీ ఆధ్వర్యంలో కేక్ కట్ చేసి కేటీఆర్‌కు జన్మదిన శుభాకాంక్షలు తెలిపారు. ఈ సందర్భంగా బాదావత్ బాలాజీ మాట్లాడుతూ తెలంగాణ అభివృద్ధిలో కేటీఆర్ కీలక పాత్ర పోషించారని, యువతకు ఉపాధి, ఐటీ రంగ విస్తరణ, పారిశ్రామికాభివృద్ధి కోసం ఆయన చేసిన కృషి ఆదర్శనీయమని పేర్కొన్నారు. ప్రజల ఆశయాలకు అనుగుణంగా బీఆర్ఎస్ పార్టీ మరింత బలోపేతం కావాలని ఆకాంక్షించారు. కార్యక్రమంలో యంద్రాతి మోహన్‌రావు, నామ వెంకయ్య, ఎస్.కే. ఖాసీం, భూక్య బాలాజీ, కొమ్మూరి వెంకటేశ్వర్లు, వాంకుడోత్ లక్ష్మణ్, హరికృష్ణ, ఈశ్వర్ నాయక్, మాదినేని సాయి, బబ్లు, ధరావత్ కృష్ణ, భూక్య రామ, నాగరాజు, బాలస్వామి, బాదావత్ నగేష్, కొర్ర కుమార్, ప్రవీణ్, రమేష్ తదితర నాయకులు, కార్యకర్తలు, అభిమానులు పెద్ద సంఖ్యలో పాల్గొన్నారు.




## సుల్తానాబాద్ సర్కిల్ కార్యాలయాన్ని తనిఖీ చేసిన డీసీపీ

**- ఫిర్యాదులపై వెంటనే స్పందించాలి**

**- నాణ్యమైన దర్యాప్తు తో ప్రజల విశ్వాసం పెంచాలి: డీసీపీ బి రామ్‌రెడ్డి**

సుల్తానాబాద్, పెద్దపెల్లి జిల్లా జూలై 24 (వాయిస్ టుడే): రామగుండం పోలీస్ కమిషనరేట్ పరిధిలోని పెద్దపల్లి జోన్ సుల్తానాబాద్ సర్కిల్ కార్యాలయాన్ని పెద్దపల్లి డీసీపీ బి. రామ్‌రెడ్డి శుక్రవారం వార్షిక తనిఖీలలో భాగంగా పరిశీలించారు. ఈ సందర్భంగా పోలీసులు గౌరవ వందనం సమర్పించగా, అనంతరం సర్కిల్ పరిధిలో నమోదైన గ్రేవ్ కేసులు, దర్యాప్తులో ఉన్న కేసుల సీడీ ఫైళ్లు, పెండింగ్ ట్రయల్ కేసుల వివరాలను పరిశీలించారు.గ్రేవ్ కేసులు, ముఖ్యంగా పోక్సో కేసుల్లో నిందితులకు శిక్షలు పడేలా నాణ్యమైన దర్యాప్తు నిర్వహించాలని అధికారులకు సూచించారు. కేసుల దర్యాప్తులో నాణ్యతతో పాటు వేగం కూడా ఉండేలా చర్యలు తీసుకోవాలని, సర్కిల్ పరిధిలోని పోలీస్ స్టేషన్లను తరచుగా తనిఖీ చేస్తూ సిబ్బంది పనితీరును నిరంతరం పర్యవేక్షించాలని సీఐ కి ఆదేశించారు.సర్కిల్ పరిధిలోని రౌడీ షీటర్లు, హిస్టరీ షీటర్లపై ప్రత్యేక నిఘా ఉంచి వారి కదలికలను ఎప్పటికప్పుడు గమనించాలని, ప్రతి నెల తాజా సమాచారాన్ని సేకరించి నమోదు చేయాలని సూచించారు.పోలీస్ స్టేషన్లకు వచ్చే ప్రతి ఫిర్యాదుదారుడిని గౌరవం తో స్వాగతించి, వారి సమస్యలను ఓర్పుతో విని వెంటనే స్పందించే విధంగా సిబ్బంది వ్యవహరించాలని డీసీపీ తెలిపారు. ప్రజలకు స్నేహపూర్వక పోలీసింగ్ అందించడంలో ప్రతి అధికారి బాధ్యతాయుతంగా వ్యవహరించాలని, క్రమశిక్షణ, పారదర్శకతతో సేవలు అందించడం ద్వారా పోలీస్ శాఖపై ప్రజల్లో విశ్వాసం పెంపొందించాలని సూచించారు.కమ్యూనిటీ పోలీసింగ్‌లో భాగంగా సైబర్ నేరాలు, ట్రాఫిక్ నియమాలు, ఇతర సామాజిక అంశాలపై ప్రజలకు అవగాహన కల్పించాలని, అలాగే సీసీ కెమెరాల ప్రాధాన్యతను గ్రామాల్లో వివరించి ప్రతి గ్రామంలో సీసీ కెమెరాల ఏర్పాటు కోసం ప్రజలను చైతన్యపరచాలని సూచించారు.అనంతరం డీసీపీ బి. రామ్‌రెడ్డి పోలీస్ అధికారులతో కలిసి పోలీస్ స్టేషన్ ఆవరణలో మొక్కలు నాటారు. ఈ తనిఖీల్లో పెద్దపల్లి ఏసీపీ గజ్జి కృష్ణ, సుల్తానాబాద్ సీఐ రంజిత్‌రావు, సర్కిల్ పరిధిలోని ఎస్ఐలు, ఇతర పోలీస్ అధికారులు పాల్గొన్నారు..

## ఎక్సైజ్ శాఖ ఆకస్మిక తనిఖీలు

**- నాటు సారా, పటిక విక్రయాలపై ఇద్దరు మహిళలపై కేసులు**

**- లక్ష రూపాయల పూచీకత్తుతో బైండోవర్**

సుల్తానాబాద్, పెద్దపల్లి జిల్లా జూలై-24 (వాయిస్ టుడే): ఎక్సైజ్ సీఐ గురునాథ్ రాథోడ్ ఆదేశాల మేరకు శుక్రవారం సుల్తానాబాద్ ఎక్సైజ్ ఎస్సై చిరంజీవి ఆధ్వర్యంలో నిర్వహించిన ప్రత్యేక తనిఖీల్లో నాటు సారా, పటిక విక్రయాలకు పాల్పడిన ఇద్దరు మహిళలపై కేసులు నమోదు చేశారు.ఈ సందర్భంగా ఎస్సై చిరంజీవి మాట్లాడుతూ, పెగడపల్లి గ్రామానికి చెందిన జట్ పట్ వసంత అంతటి లక్ష్మీలను కాల్వ శ్రీరాంపూర్ తహసీల్దార్ రాపెల్లి రాముడు ఎదుట హాజరుపరిచి, ఒక్కొక్కరిని లక్ష రూపాయల పూచీకత్తుపై బైండోవర్ చేసినట్లు తెలిపారు. అలాగే, వారి వద్ద నుంచి ఇరవై ఐదు కిలోల పటిక, ఎనిమిది లీటర్ల గుడుంబా నాటు సారా స్వాధీనం చేసుకున్నట్లు వెల్లడించారు.మండలంలో ఎవరైనా నాటు సారా తయారీ, విక్రయాలు లేదా అక్రమ రవాణాకు పాల్పడితే వారిపై చట్టపరంగా కఠిన చర్యలు తీసుకుంటామని ఎస్సై హెచ్చరించారు.

## విద్యార్థుల దీక్షకు న్యాయవాదుల మద్దతు




భద్రాచలం, జూలై 24 : పోటీ పరీక్ష పేపర్లు లీకేజీ లకు బాధ్యత వహిస్తూ కేంద్ర విద్యా శాఖ మంత్రి రాజీనామా చేయాలని న్యాయవాదులు డిమాండ్ చేసారు. ఈ డిమాండ్ తో దేశ రాజధాని ఢిల్లీలో జంతర్ మంతర్ వద్ద శాంతియుతంగా నిరసన తెలుపుతున్న విద్యార్థులు పై పోలీసుల లాఠీచార్జి ని తీవ్రం గా ఖండించారు. భద్రాచలం కోర్టు ఆవరణ లో స్థానిక న్యాయవాదులు శుక్రవారం విద్యార్థుల ఆందోళన కు తమ మద్దతు తెలుపుతూ నిరసన వ్యక్తం చేసారు. విద్యార్థులు, యువకులు తమ భవిష్యత్ కోసం శాంతియుతంగా నిరసన తెలిపే హక్కు ఉందని అన్నారు. ప్రజాస్వామ్యం లో విద్యార్థులు పై పోలీసుల లాఠీచార్జి చేయడం, విచక్షణ రహితంగ దాడి చేయడం సమర్థనీయం కాదని న్యాయవాదులు పేర్కొన్నారు. తక్షణమే కేంద్ర ప్రభుత్వం స్పందించి విద్యార్థుల న్యాయమైన డిమాండ్లు ను నెరవేర్చాలని న్యాయవాదులు కోరారు. ఈ కార్యక్రమం లో న్యాయవాదులు టి చైతన్య, జయరాజు, బి. అరుణ్ చంద్, పడిసిరి శ్రీనివాసరావు, దన్నాన రాము, కిషోర్, మస్తాన్, వర్ధన్, కార్తీక్, డి. సంధ్య, నర్మద తదితరులు పాల్గొన్నారు.

## ఝరాసంగంలో ఎస్ఐఆర్‌పైన ప్రత్యేక సమీక్షా సమావేశం

**అర్హులైన ప్రతి ఒక్కరికి ఓటు హక్కు కల్పించడమే లక్ష్యం**

**మాజీ మంత్రి డాక్టర్ ఏ. చంద్రశేఖర్**

**జహీరాబాద్ అసెంబ్లీ కో-ఆర్డినేటర్ మొహమ్మద్ గౌస్**



ఝరాసంగం జూలై 24 (వాయిస్ టుడే) : ఝరాసంగంమండలంలోని లింగాయత్ సత్రంలో మాజీ మంత్రివర్యులు, జహీరాబాద్ ఇన్‌చార్జి డాక్టర్ ఏ. చంద్రశేఖర్ ఆధ్వర్యంలో బూత్ స్థాయి ఏజెంట్లు (బీఎల్ఏలు) మరియు పార్టీ నాయకులతో లిలిప్రత్యేక ఓటరు జాబితా సవరణ (ఎస్ఐఆర్)లిలిపై సమీక్ష సమావేశం నిర్వహించారు. ఈ సమావేశంలో ఓటరు జాబితా ప్రత్యేక సవరణ కార్యక్రమం పురోగతి, ప్రతి బూత్‌లో చేపట్టాల్సిన కార్యాచరణ, దరఖాస్తు పత్రాల సేకరణ, ప్రజలకు అవగాహన కల్పించడం, పార్టీ శ్రేణుల సమన్వయంతో లక్ష్యాలను విజయవంతంగా పూర్తి చేయడంపై డాక్టర్ ఏ. చంద్రశేఖర్ సమగ్రంగా సమీక్షించారు. ప్రతి బూత్ స్థాయి ఏజెంట్, పార్టీ నాయకులు బాధ్యతాయుతంగా పనిచేసి అర్హులైన ప్రతి ఓటరికి న్యాయం జరిగేలా కృషి చేయాలని పిలుపునిచ్చారు. పార్టీ బలోపేతంతో పాటు ప్రజాసేవే లక్ష్యంగా ముందుకు సాగాలని సూచించారు.....ఈ సమీక్ష సమావేశంలో జిల్లా కాంగ్రెస్ కమిటీ ఛైర్మన్ ముబీన్, మాజీ పారిశ్రామిక సంస్థ ఛైర్మన్ తన్వీర్,ఝరాసంగం మాజీ ఎంపీపీ హనుమంతరావు పాటిల్. ఝరాసంగం మండల అధ్యక్షులు ఉదయ్ శంకర్ పాటిల్, , మాజీ పట్టణ అధ్యక్షులు.కండేం నర్సింలు, కాంగ్రెస్ నాయకులు ఉజ్వల్ రెడ్డి, జహీరాబాద్ నియోజకవర్గ మహిళా కాంగ్రెస్ అధ్యక్షురాలు అస్మా తబస్సుమ్, యువజన కాంగ్రెస్ నియోజకవర్గ అధ్యక్షులు నాగిరెడ్డి, ఝరాసంగం మండల నాయకులు, సర్పంచులు, బూత్ స్థాయి ఏజెంట్లు, పార్టీ ముఖ్య కార్యకర్తలు పెద్ద ఎత్తున పాల్గొని కార్యక్రమాన్ని విజయవంతం చేశారు.

## కోవలేంట్ కాలుష్యంపై పంచాయతీ పాలకవర్గం ఆగ్రహం

**... పిసిబి అధికారులకు పిర్యాదు చేసిన వైనం**



నర్సాపూర్ (వాయిస్ టుడే) : హత్నూర, హత్నూర మండలం గుండ్ల మాచునూర్ గ్రామ శివా రు లోని కోవాలేంట్ పరిశ్రమ విచ్చవిడిగా విడుదల చేస్తున్న విశ వాయువులపై గ్రామపంచాయతీ పాలకవర్గ సభ్యులు ఆగ్రహం వ్యక్తం చేశారు. శుక్రవారం ఉదయం కోవాలంటే పరిశ్రమ నుంచి ఒక్కసారిగా విశ వాయువులు విడుదల చేయడంతో గ్రామంలో ప్రజలు తీవ్ర ఇబ్బందులకు గురయ్యారు. ఒక దశలో ఊపిరాడలేని పరిస్థితి నెలకొంది. పరిశ్రమ విడుదల చేసిన వాయువులను వెంటనే గమనించిన పాలకవర్గ సభ్యులు పరిశ్రమ వద్దకు చేరుకొని పరిశ్రమ ప్రతినిధులపై ఆగ్రహ వ్యక్తం చేశారు. ఇష్టానుసారంగా వాయు ,జల కాలుష్యాన్ని విడుదల చేయడంతో గ్రామంలో ఉండలేని పరిస్థితి నెలకొందని మండిపడ్డారు. అంతేకాకుండా ఈ విషపూరిత వాయువుల వల్ల గ్రామస్తులు అవస్థలు పడుతున్నట్లు తెలిపారు. పలుమార్లు కోవలేంట్ పరిశ్రమ తీరుపై పరిశ్రమ యాజమాన్యానికి సూచించిన పట్టించుకోకాపోవటమేమిటని పరిశ్రమ ప్రతినిధులను నిలదీశారు. ప్రధానంగా బాయిలర్ నుంచి వచ్చే దట్టమైన దుమ్ముతో కూడిన పొగ వల్ల గ్రామంలోని ఇళ్ళ దాబాలపై దుమ్ము ధూళి పెద్ద ఎత్తున మే టలు వేస్తుందని దుయ్యబట్టారు. ఇప్పటికైనా తీరు మార్చుకోకపోతే పరిశ్రమ ముట్టడి కార్యక్రమం చేపడతామని హెచ్చరించారు. అనంతరం అక్కడి నుంచి తరలి వెళ్లి సంగారెడ్డి లోని బిసిబి కార్యాలయంలో ఈ ఈ కి ఫిర్యాదు చేశారు. ఈ కార్యక్రమంలో సర్పంచ్ శ్రీహరి ఉపసర్పంచ్ శంకర్ వార్డు సభ్యులు భద్రేశ్ అంకిత ప్రభాకర్, లక్ష్మీ శ్రీనివాస్, తదితరులు పాల్గొన్నారు



## సామాజిక చైతన్య గీతికలు.. జాషువా కవితలు

మిర్యాలగూడ, జూలై 24 (వాయిస్ టుడే ): సామాజిక అసమాన తలను తొలగించేందుకు ప్రజల్లో చైతన్యం రగిల్చే స్ఫూర్తిదయాక మైన అందించిన కవి చక్రవర్తి గుర్రం జాషువా కవితలు పలువురికి ఆదర్శమని ప్రముఖ సామాజికవేత్త డాక్టర్ జాడీ రాజు అన్నారు. శుక్రవారం విశ్వమానవకవి చక్రవర్తి గుర్రం జాషువా 55వ వర్ధంతి సందర్భంగా స్థానికంగా షెడ్యూల్ కులాల సంక్షేమ సంఘం అధ్యక్షులు మాడుగుల శ్రీనివాస్ ఆధ్వర్యంలో నిర్వహించిన కార్యక్రమంలో ఆయన పాల్గొని జాషువా చిత్రపటానికి పూలమాలలు వేసి ఘనంగా నివాళులర్పించారు. ఈ సందర్భంగా ఆయన మాట్లాడుతూ అగ్రవర్ణ కవుల బుద్ధిహీనతను వేలెత్తి చూపిన మహనీయుడు జాషువా అన్నారు. అనంతరం ఆయన జాషువా రచించిన కవితలను చదివి వినిపించారు. ఈ కార్యక్రమంలో మాల మహానాడుజాతీయ అధ్యక్షులు తాళ్లపల్లి రవి, జిల్లా అధ్యక్షులు బొప్పని నగేష్, పట్టణ అధ్యక్షులు మర్రి జోజి కుమార్, ఐ ఎన్ టి యు సి జిల్లా అధ్యక్షులు అంబటి సోమయ్య, బీసీ సంక్షేమ సంఘం పట్టణ అధ్యక్షులు దాసరాజు జయరాజు, విశ్రాంత తహశీల్దార్ దైద నాగయ్య, షెడ్యూల్ కులాల సంక్షేమ సంఘం పెద్దలు సిహెచ్. గోపయ్య, కోడి రెక్క మట్టయ్య, పిడి ఎడ్విన్, శ్రీరాములు తదితరులున్నారు.

## పారిశుద్ధ్య పనులను మెరుగుపరిచేందుకు చర్యలు తీసుకుంటాం

**- కమిషనర్ నర్రా శ్రీజా రెడ్డి**



మిర్యాలగూడ, జులై 24(వాయిస్ టుడే ): మిర్యాలగూడ మున్సిపాలిటీ పరిధిలోని వార్డుల వారి సమస్యలను తెలుసుకొని పరిష్కరించేందుకు మున్సిపల్ కమిషనర్ నర్రా శ్రీజా రెడ్డి, కౌన్సిలర్ జావిద్, డిసిసి ప్రధాన కార్యదర్శి చిలుకూరి బాలకృష్ణ తో కలిసి 29వ వార్డును సందర్శించారు. వార్డు పరిధిలోని ప్రతి గల్లి, గల్లి కి తిరిగి కాలనీ వాసులతో పారిశుద్ధ్య సమస్యలపై అడిగి తెలుసుకున్నారు. పారిశుద్ధ్యన్ని మెరుగుపరిచేందుకు తగు చర్యలు తీసుకుంటామన్నారు.

## కళాశాలల బంద్ విజయవంతం

రాయికల్( వాయిస్ టుడే): కేంద్ర ప్రభుత్వం దేశవ్యాప్తంగా నిర్వహించిన నీట్ పరీక్ష ప్రశ్నాపత్రాల లీకేజీని నిరసిస్తూ ఢిల్లీలోని జంతర్ మంతర్ వద్ద ధర్నా చేస్తున్న విద్యార్థులపై పోలీసుల లాఠీ చార్జ్ లతో గాయపడిన విద్యార్థులకు మద్దతుగా, కేంద్ర ప్రభుత్వ వైఖరికి నిరసనగా శుక్రవారం ఎన్ఎస్ యు ఐ,యూత్ కాంగ్రెస్ బందు పిలుపుమేరకు రాయికల్ పట్టణంలోని జూనియర్ కళాశాలల బందు విజయవంతమైంది.ఈ సందర్భంగా మాట్లాడుతూ నీట్ పేపర్ లీకేజ్ కి కారకులైన వారిపై అదేవిధంగా లీకేజ్ గా నైతిక బాధ్యత వహిస్తూ కేంద్ర విద్యా శాఖ మంత్రి ధర్మేంద్ర రాజీనామా రాజీనామా చేయాలని డిమాండ్ చేశారు. ఢిల్లీ కేంద్రంగా విద్యార్థులు జంతర్ మంతర్లో ధర్నా చేస్తుంటే విద్యార్థులపై పోలీసులు లాఠీ చార్జ్ చేయడం అత్యంత దారుణమని బాధను వ్యక్తం చేశారు.ఈ కార్యక్రమంలో కాంగ్రెస్ పట్టణ అధ్యక్షులు వాసం రాజేందర్,మున్సిపల్ కౌన్సిలర్ పల్లికొండ గంగాధర్,కాంగ్రెస్ నాయకులు అల్లే పురుషోత్తం, సుధ వేణి మురళి గౌడ్,అనుమండ్ల తేజ,కాశ వేణి రాజేష్,గట్టు నవీన్,పడిగెల నరసింహ,కొత్తపెల్లి అరవింద్, శ్రీరాముల సాయి, విద్యార్థులు తదితరులు పాల్గొన్నారు.

# రాహుల్ గాంధీ అరెస్ట్ ప్రజాస్వామ్యంపై దాడి

**కేంద్ర ప్రభుత్వం విద్యార్థుల గొంతును అణిచివేయాలని చూస్తుంది**

**యూత్ కాంగ్రెస్ జిల్లా ప్రధాన కార్యదర్శి వరిగంతం కృష్ణ**




నర్సాపూర్ (వాయిస్ టుడే) : ఏఐసీసీ అగ్రనేత లోక్సభ ప్రతిపక్ష నాయకులు రాహుల్ గాంధీ ఢిల్లీలో శాంతి యుతంగా నిర్వహిస్తున్న నిరసన కార్యక్రమం సందర్భంగా ఆయనను అరెస్టు చేయడం పై హత్నూర మండల్ దౌల్తాబాద్ గ్రామంలో యూత్ కాంగ్రెస్ మరియు ఎన్ఎస్యుఐ ఆధ్వర్యంలో ప్రధానమంత్రి నరేంద్ర మోడీ దిష్టిబొమ్మను దహనం చేయడం జరిగింది ఈ సందర్భంగా యూత్ కాంగ్రెస్ డిస్టిక్ జనరల్ సెక్రెటరీ వరిగుంతం కృష్ణ మాట్లాడుతూ ప్రజాస్వామ్య విలువలకు రాజ్యాంగం స్ఫూర్తికి విరుద్ధమని వరిగుంతం కృష్ణ తీవ్రంగా ఖండించారు ఈ సందర్భంగా విలేకరుల సమావేశంలో మాట్లాడుతూ దేశంలో ప్రతిపక్ష నాయకులు సైతం శాంతియుతంగా నిరసన తెలిపే హక్కును హరిస్తూ కేంద్ర ప్రభుత్వం వ్యవహరించడం ఆందోళనకరమనే అన్నారు రాహుల్ గాంధీ వంటి జాతీయ నాయకుడికి భద్రత ప్రజాస్వామ్య హక్కులకు గౌరవంలేని పరిస్థితి ఉంటే సామాన్య ప్రజలు విద్యార్థులకు ఎలాంటి రక్షణ కల్పిస్తారు అని కేంద్రాన్ని ప్రశ్నించారు అదేవిధంగా యూత్ కాంగ్రెస్ నియోజకవర్గ అధ్యక్షులు సందీప్ మాట్లాడుతూ దేశవ్యాప్తంగా లక్షలాదిమంది విద్యార్థులు భవిష్యత్తును ప్రభావితం చేసే నీట్ పరీక్షల నిర్వహణలో మోడీ ప్రభుత్వం పదేపదే విఫలం అవుతుందని విమర్శించారు ప్రశ్న పత్రాల లీకేజీలు నిర్వహణలో లోపాలు విద్యార్థుల ఆందోళనను పట్టించుకోకపోవడం వంటి అంశాలను పూర్తి బాధ్యత వహిస్తూ కేంద్ర విద్యా శాఖ మంత్రి ధర్మేంద్ర ప్రధాన్ వెంటనే తన పదవికి రాజీనామా చేయాలని డిమాండ్ చేశారు గత కొన్ని రోజులుగా దేశ రాజధాని ఢిల్లీలో వివిధ రాష్ట్రాల నుంచి వచ్చి విద్యార్థులను తమ న్యాయమైన డిమాండ్లను కోసం శాంతియుతంగా నిరసన వ్యక్తం చేస్తుంటే వారి దేశద్రోహులుగా శత్రీకరించే ప్రయత్నాలు చేయడం ప్రజాస్వామ్యానికి మచ్చ తెచ్చే చర్య అని సందీప్ పేర్కొన్నారు ప్రజాస్వామ్యంలో నిరసన తెలిపే హక్కు ప్రతి ఒక్క పౌరునికి రాజ్యాంగం కల్పించిన మౌలిక హక్కులను అన్ని దానిని అణచివేయడం రాజ్యాంగ విరుద్ధమని అన్నారు ప్రజల గొంతులను నిలిచివేయడం ప్రతిపక్షాలపై కక్ష సాధింపు రాజకీయాలు చేయడం విద్యార్థులను సమస్యల నిర్లక్ష్యం చేయడం వంటి చర్యలతో కేంద్రంలోని బిజెపి ప్రభుత్వం ప్రజా విశ్వాసాన్ని కోల్పోతుందని అన్నారు ప్రజాస్వామ్య ని రాజ్యాంగాన్ని దేశ ప్రజలు సిద్ధంగా ఉన్నారని ప్రజా వ్యతిరేక విధానాలను తగిన సమయంలో ప్రజలే ప్రజాస్వామ్య బద్ధంగా సమాధానం చెప్తారని యూత్ కాంగ్రెస్ జిల్లా ప్రధాన కార్యదర్శి వరిగుంతం కృష్ణ అన్నారు ప్రజాస్వామ్యంలో నిరసన తెలిపే హక్కులను అనుసరించడం దేశ రాజ్యాంగ స్ఫూర్తి విరుద్ధం విద్యార్థుల భవిష్యత్తులతో రాజీ పడే ప్రభుత్వాన్ని ప్రజలు క్షమించరు అన్నారు అదేవిధంగా యూత్ కాంగ్రెస్ ఎన్ ఎస్ యు ఐ రాహుల్ గాంధీ గారి కోసం నిరంతరం ప్రధానమంత్రి చేయడం కోసం కష్టపడతారని తెలిపారు ఈ కార్యక్రమంలో నర్సాపూర్ యూత్ కాంగ్రెస్ పాల్గొన్నవారు యూత్ కాంగ్రెస్ నియోజకవర్గ ఉపాధ్యక్షులు అరిగేసాయి నియోజవర్గ యూత్ కాంగ్రెస్ ప్రధాన కార్యదర్శి ప్రసాద్ నాయకులు కృష్ణారెడ్డిహత్నూర మండల్ ఉపాధ్యక్షులు మధు మరియు అశ్విని ఎన్ ఎస్ యు ఐ జిల్లా నాయకులు ఆంజనేయులు మరియు వల్లి గారి సాయి నర్సాపూర్ నియోజకవర్గ యూత్ కాంగ్రెస్ ప్రధాన కార్యదర్శి ప్రసాద్ మరియు దౌల్తాబాద్ వాడు సభ్యులు శ్రీను యూత్ కాంగ్రెస్ నియోజకవర్గ ప్రధాన కార్యదర్శి అడ్డు యూత్ కాంగ్రెస్ నియోజకవర్గ నాయకులు సతీష్ పటేల్ మహేందర్ యాదవ్ తర్కంపేట్ వార్డు సభ్యులు విక్రమ్ మండల యూత్ కాంగ్రెస్ నాయకులు ఫరూక్ మరియు ఎన్ ఎస్ యు ఐ మరియు యూత్ కాంగ్రెస్ నాయకులు తదితరులు పాల్గొన్నారు



## ఉద్యమకారుల ఫోరం నందికొండ ప్రధాన కార్యదర్శిగా బూసరాజుల కృష్ణయ్య

**- ఉద్యమ ఆశయ సాధనకోసం ఐక్యంగా ముందుకు సాగాలి**

**- ఉద్యమకారుల రాష్ట్ర నాయకులు జిల్లా నాయకులు పిలుపు**

నాగార్జునసాగర్ జులై 24 (వాయిస్ టుడే) : ఉద్యమకారుల ఫోరం నందికొండ ప్రధాన కార్యదర్శిగా బూసరాజుల కృష్ణయ్యను తెలంగాణ ఉద్యమకారుల ఫోరం రాష్ట్ర అధ్యక్షులు చీమ శ్రీనివాస్ నియమించినట్లు తెలిపారు. శుక్రవారం నాగార్జునసాగర్ పైలాన్ కాలనీలో ఈ నియామక పత్రాన్ని బూసరాజుల కృష్ణయ్యకు అందజేశారు.ఈ సందర్భంగా ఉద్యమకారుల ఫోరం రాష్ట్ర కార్యదర్శి, నాగార్జునసాగర్ నియోజకవర్గ ఇంచార్జ్ కర్ణ బ్రహ్మానందరెడ్డి,జిల్లా ప్రధాన కార్యదర్శి చెంగళ జంగన్న,రాష్ట్ర కమిటీ కార్యవర్గ సభ్యులు సిరికొండ మధు,పెద్దవూర మండల అధ్యక్షులు చెరుకుపల్లి శ్రీనివాస్,కృష్ణారెడ్డి మాట్లాడుతూ తెలంగాణ సాధనలో ఉద్యమకారులు కీలక పాత్ర పోషించారని, భవిష్యత్తులో కూడా ఉద్యమకారుల హక్కుల సాధన కోసం,సంక్షేమం కోసం అందరూ ఐక్యంగా ముందుకు సాగాలని పిలుపునిచ్చారు.నందికొండ ప్రధాన కార్యదర్శిగా నియమితులైన బూసరాజుల కృష్ణయ్య స్థానికంగా ఉద్యమ స్ఫూర్తితో ఆయన మరిన్ని సేవలు అందించాలని ఆశాభావం వ్యక్తం చేస్తూ ఆయనకు శుభాకాంక్షలు తెలిపారు.

## ఘనంగా కేటీఆర్ పుట్టినరోజు వేడుకలు

**- పట్టణంలో కేక్ కట్ చేసి మిఠాయిలు పంచుకున్న బీఆర్ఎస్ నాయకులు**

**- తెలంగాణ అభివృద్ధిలో కేటీఆర్ సేవలు చిరస్మరణీయం బిఆర్ఎస్ శ్రేణులు**




నాగార్జునసాగర్ జూలై 24 (వాయిస్ టుడే) : బిఆర్ఎస్ పార్టీ వర్కింగ్ ప్రెసిడెంట్ మాజీ ఐటీ శాఖ మంత్రి కేటీఆర్ పుట్టినరోజును పురస్కరించుకుని శుక్రవారం నాగార్జున సాగర్ పట్టణంలోని పైలాన్ కాలనీ పిల్లర్ వద్ద బిఆర్ఎస్ పార్టీ నాయకులు కేక్ కట్ చేసి జన్మదిన వేడుకలను ఘనంగా నిర్వ హించారు.ఈ సందర్భంగా నాయకులు కేక్ కట్ చేసి మిఠాయిలు పంపిణీ చేశారు, అనంతరం మాట్లాడుతూ తెలంగాణ ఉద్యమంలో,రాష్ట్ర సాధనలో కేటీఆర్ కీలక పాత్ర పోషించారని,మంత్రిగా రాష్ట్ర అభివృద్ధికి ఆయన చేసిన సేవలు చిరస్మరణీయమని కొనియాడారు.కేటీఆర్ నాయకత్వం పార్టీ శ్రేణులకు ఎప్పుడూ స్ఫూర్తిదాయకమని పేర్కొంటూ,ఆయన మరిన్ని పుట్టినరోజులు జరుపుకోవాలని, నిండు నూరేళ్ల ఆయురారోగ్యాలతో వర్ధిల్లాలని ఆకాంక్షించారు.ఈ కార్యక్రమంలో బిఆర్ఎస్ పార్టీ నాయకులు ఉద్యమకారు లు మాజీ కౌన్సిలర్ రమేష్ జి,చంద్రమౌళిమాజీ ,1 వార్డు ఇన్చార్జ్ జనార్దన్ రెడ్డి,2 వార్డు ఇన్చార్జ్ మహమ్మద్ గని, 4 వార్డు ఇన్చార్జ్ విజయ్, 6 వార్డు ఇంచార్జ్ చంద్రమౌళి నాయక్,7వార్డు ఇంచార్జ్ మక్సుద్ , అర్జున్ నాయక్, లక్ష్మణ్ నాయక్, షరీఫ్, నసీర్, అస్గర్, బిఆర్ టియు జిల్లా సెక్రెటరీ నజీర్, ధారా రవి, కేశవ్, బిశివ, అశోక్ జి, రామస్వామి, యూత్ నాయకులు శివ, బహదూర్, కోడాకోదండరావు, మాక్సూద్, జిలాని,,నజీర్, షరీఫ్,మన్సూర్,శేఖరాచారి అర్జున్,శివ కుమార్,షబ్బీర్,కోట్ల సైదులు, షరీఫ్, తదితరులు పాల్గొన్నారు.

# బీఎస్పీ పార్టీ ఆధ్వర్యంలో ట్యాంక్ బండ్ వద్ద నీట్ పేపర్ లీకేజీకి వ్యతిరేకంగా నిరసన కార్యక్రమం

**అడ్వకేట్ జగన్ మోహన్**

**బిఎస్పీ నిర్మల్ జిల్లా అధ్యక్షులు**




నిర్మల్ జిల్లా ప్రతినిధి (వాయిస్ టుడే) జూలై 24: నిర్మల్ జిల్లా కేంద్రంలోని ట్యాంక్ బండ్ వద్ద బాబాసాహెబ్ డా. అంబేద్కర్ విగ్రహం వద్ద బహుజన సమాజ్ పార్టీ దేశ ప్రధాని నరేంద్ర మోడీ రాజీనామా చేయాలనీ డిమాండ్ చేస్తూ పార్టీ ఆధ్వర్యంలో నిరసన కార్యక్రమం చేపట్టారు.ఈ కార్యక్రమంలో నిర్మల్ జిల్లా అధ్యక్షులు అడ్వకేట్ జగన్ మోహన్ మాట్లాడుతూ.. నీట్ పేపర్ లీకేజికి వ్యతిరేకంగా ఈరోజు బిఎస్పీ జాతీయ అధ్యక్షురాలు - మాజీ సీఎం యూ పి మాయావతి నాయకత్వంలో,రాష్ట్ర అధ్యక్షులు ఇబ్రాం శేఖర్ గారి ఆదేశాల మేరకు బిఎస్పీ పార్టీ ఆధ్వర్యంలో రాష్ట్ర వ్యాప్తంగా జిల్లా కేంద్రాల్లో నిరసన కార్యక్రమాలు చేపట్టినట్లు తెలిపారు. నీట్ పేపర్ లీకేజికి నైతిక బాధ్యత వహిస్తూ కేంద్ర విద్యా శాఖమంత్రి దర్మేంద్ర ప్రధాన్ తో పాటు,దేశ ప్రధాని నరేంద్ర మోడీ రాజీనామా చేయాలనీ డిమాండ్ చేశారు. ఎందుకంటే బీజేపీ 12 ఏండ్ల పాలనలో,వివిధ పరీక్షలకు సంబంధించిన దాదాపు 152 పైగా పేపర్స్ లీక్ అయినట్లు సమాచారం తెలుస్తుందన్నారు. వందలాది పరీక్ష పేపర్స్ లీక్ అవుతుంటే కేంద్ర ప్రభుత్వం మొద్దు నిద్ర పోతుందా అనీ ప్రశ్నించారు. జూలై 20న ఢిల్లీలోని జంతర్ మంతర్ దగ్గర లక్షలాది మంది విద్యార్థులు స్వచ్ఛందంగా తరలి వచ్చి ప్రభుత్వంపై శాంతియుత నిరసన తెలుపుతుంటే ఆకారణంగా లాఠీ ఛార్జ్ చేయడం ఏంటని మండిపడ్డారు.

భారత రాజ్యాంగం దేశ ప్రజలకు శాంతియుత నిరసన తెలిపే హక్కు ఇచ్చిందని గుర్తు చేశారు. ఈ హక్కును విద్యార్థులు ఉపయోగించుకుంటే, కేంద్ర ప్రభుత్వ పోలీసులకు,కేంద్ర ప్రభుత్వ పెద్దలకు భయం ఎందుకని నిలదీశారు! నిరసన కారులను దేశ ద్రోహులుగా చీూా జాతీయ భద్రత చట్టం చిత్రికరించడం ఏంటని వెంటనే ఉపసంహరించాలని జగన్ మోహన్ డిమాండ్ చేశారు. బీజేపీ జాతీయ నాయకులు మురళి మనోహర్ జోషి భారతరత్న పురస్కార గ్రహిత - క్రికెటర్ సచిన్ టెండూల్కర్ ,బాలీవుడ్ హీరో సల్మాన్ ఖాన్, బాలీవుడ్ నుండి అనేక మంది సెలబ్రేటిస్ విద్యార్థులకు మద్దత్తుగా గళం విప్పుతున్నారని పేర్కొన్నారు. వీరంతా కూడా దేశ ద్రోహులేనా అనీ నిలదీశారు. సమస్యను పరిష్కరించకుండా పీఎం నరేంద్ర మోడీ వీడియో రిలీజ్ చేయడం ఏంటని ప్రశ్నించారు.

.పీఎం గారి వీడియోలో 27 మంది చనిపోయిన విద్యార్థుల కుటుంబాలకు కనీసం సానుభూతి తెలపరా అనీ ఇది దారుణం అని మండిపడ్డారు. సానుభూతి తెలపకున్న విద్యార్థులపై అక్రమ కేసులు నమోదు చేస్తామని పీఎం వీడియోలో తెలపడంపై నిరసించారు. తక్షణమే విద్యార్థులపై పెట్టిన అక్రమ కేసులను ఎత్తివేసి, బాధిత కుటుంబాలకు కోటి రూపాయల నష్టపరిహారం ఇవ్వాలని,విద్యార్థులపై అక్రమ లాఠీఛార్జ్ చేసిన పోలీసులపై కఠిన చర్యలు తీసుకోవాలనీ డిమాండ్ చేశారు.ఈ కార్యక్రమంలో పార్టీ జిల్లా అధ్యక్షులు అడ్వకేట్ జగన్ మోహన్,ఉపాధ్యక్షులు లక్ష్మీ యాదవ్,జిల్లా ప్రధాన కార్యదర్శి చింతకుంట రాజేశ్వర్,కార్యదర్శి చెరుకురాజ్యం,సభ్యులు కాటం ప్రభాకర్, ఖానాపూర్ నియోజకవర్గాల నియోజకవర్గం ఇంచార్జ్ జోసెఫ్ గంగారాం,ముదోల్ నియోజకవర్గం ఇంచార్జ్ పవార్ లక్మణ్,నిర్మల్ ఉపాధ్యక్షులు, సంజయ్,నాయకులు లక్ష్మీ నారాయణ,రుక్మిత గైక్వాడ్,దగ్గే కరణ్ లతో పాటు పార్టీ నాయకులు పాల్గొన్నారు.

Printed by Published by : **Kotha Laxman** on behalf of Kotha Laxman, printed at and published at 10-5-336/2-1, Kishan Nagar, **Editor: Kotha Laxman.**

# అన్యాయానికి గురవుతున్న అభాగ్యులకు అండగా కే.టి.రామారావు

### యువతకు ఆదర్శం.. ప్రజల తరపున అలుపెరగని పోరాటం చేస్తున్న నాయకుడు

### మాజీ ఛీఫ్ విప్, మాజీ ఎమ్మెల్యే వినయ్ భాస్కర్

### కేటీఆర్ జన్మదినం సందర్భంగా కాజీపేట హౌజ్ ఆఫ్ జాయ్‌లో పండ్ల పంపిణీ




కాజీపేట, జూలై 24(వాయిస్ టుడే):లి అన్యాయానికి గురవుతున్న అభాగ్యులకు అండగా మా నాయకుడు కేటీఆర్ నిలుస్తున్నారని ప్రభుత్వ మాజీ చీఫ్ విప్, మాజీ ఎమ్మెల్యే దాస్యం వినయ్ భాస్కర్ అన్నారు. భారత రాష్ట్ర సమితి పార్టీ కార్యనిర్వాహక అధ్యక్షులు, మాజీ మంత్రి, సిరిసిల్ల ఎమ్మెల్యే కల్వకుంట్ల తారక రామారావు (కేటీఆర్) 50వ జన్మదినాన్ని పురస్కరించుకొని బీఆర్ఎస్ పార్టీ సీనియర్ నాయకులు గబ్బెట శ్రీనివాస్ ఆధ్వర్యంలో ఫాతిమా నగర్ లోని హౌజ్ ఆఫ్ జాయ్ లో నిర్వహించిన పండ్ల పంపిణీ కార్యక్రమంలో వినయ్ భాస్కర్ పాల్గొని పండ్లు పంపిణీ చేశారు.

ఈ సందర్భంగా ఆయన మాట్లాడుతూ నీట్ పేపర్ లీకేజీ కారణంగా ఆందోళన చేస్తున్న విద్యార్థులకు కేటీఆర్, బీఆర్ఎస్ పార్టీ అండగా నిలుస్తున్నాయని అన్నారు. విద్యార్థుల సమస్యల నేపథ్యంలో కేటీఆర్ తన జన్మదిన వేడుకలకు దూరంగా ఉండగా, పార్టీ శ్రేణులు కూడా సంబరాలకు బదులుగా సేవా కార్యక్రమాలు నిర్వహిస్తున్నాయని తెలిపారు. వరంగల్ పశ్చిమ నియోజకవర్గ పరిధిలో అంగన్‌వాడీ చిన్నారులకు ఆటవస్తువులు, వృద్ధులు, దివ్యాంగులకు పండ్ల పంపిణీ, మున్సిపల్ కార్మికులకు చీరల పంపిణీ, చిరు వ్యాపారులకు గొడుగుల పంపిణీ, యువత రక్తదాన శిబిరాలు నిర్వహించడం వంటి కార్యక్రమాలు చేపట్టినట్లు వివరించారు. కేటీఆర్ తెలంగాణ యువతకు ఆదర్శంగా, ప్రజల తరపున అలుపెరగని పోరాటం చేస్తున్న నాయకుడు కేటీఆర్ అని, తెలంగాణ రాష్ట్ర సాధన ఉద్యమంలో కేసీఆర్ వెంట నడిచిన సైనికుడిగా అనంతరం పరిశ్రమలు, ఐటీ, మున్సిపల్ శాఖల మంత్రిగా రాష్ట్ర అభివృద్ధికి విశేష సేవలు అందించారని అన్నారు. ఐటీ రంగంలో తెలంగాణను దేశంలో అగ్రస్థానంలో నిలిపిన ఘనత కేటీఆర్‌కే దక్కుతుందని అన్నారు. ప్రజాస్వామ్య విలువల పరిరక్షణ, పేదలు, అన్యాయానికి గురవుతున్న ప్రజల పక్షాన ప్రతిపక్ష నాయకుడిగా గత రెండున్నరేళ్లుగా కేటీఆర్ అలుపెరగని పోరాటం చేస్తున్నారని అన్నారు. కేటీఆర్ స్ఫూర్తితో బీఆర్ఎస్ శ్రేణులందరూ పేదల పక్షాన నిలుస్తూ, ఎక్కడ అన్యాయం జరిగినా ప్రశ్నిస్తూ పోరాడుతున్నారని తెలిపారు. కేటీఆర్ నాయకత్వంలో బీఆర్ఎస్ పార్టీని మరింత బలోపేతం చేసి, కేసీఆర్‌ను మరోసారి ముఖ్యమంత్రిగా చేయడానికి కృషి చేస్తామని స్పష్టం చేశారు. ఈ కార్యక్రమంలో బీఆర్ఎస్ రాష్ట్ర మాజీ కార్యదర్శి నార్లగిరి రమేష్, మాజీ కార్పొరేటర్ సంకు నర్సింగ్‌రావు, సుంచు కృష్ణ, ఎండీ అఫ్జల్, కుమ్మరి కోటిలింగం, పాలడుగుల శివకుమార్, దువ్వ కనుకరాజ్, ఎండీ హుస్సేన్, సుంచు అశోక్, ఎండీ మహమూద్, గబ్బెట కరుణ్ (సిద్దు), కాళేశ్వరం శ్రీకాంత్, బస్వా యాదగిరి, తేలు సారంగపాణి, మాచర్ల ప్రభాకర్, పాము రాజేష్, గాదెపాక రమేష్, మర్యాల కృష్ణ, తండమళ్ల వేణు, కొంతం మల్లేష్, కొండేటి వివేక్, మంద రాజ్‌కుమార్, కుమ్మరి రాజ్‌కుమార్, పర్లపెల్లి రాజేష్, బిల్డర్ రాజ్‌కుమార్ తదితరులు పాల్గొన్నారు.

## న్యాల్కల్ మండల బీఎల్ఏల (ఎస్ఐఆర్) సమీక్ష సమావేశం విజయవంతం

### సహకరించిన ప్రతి ఒక్కరికీ కాంగ్రెస్ పార్టీ అధ్యక్షులు భాస్కర్ రెడ్డి కృతజ్ఞతలు



ఝరాసంగం జూలై 24 (వాయిస్ టుడే) : న్యాల్కల్ మండలంలో నిర్వహించిన బూత్ లెవల్ ఏజెంట్ల (ప్రాథమిక స్థాయి ప్రతినిధులు) ప్రత్యేక ఓటరు జాబితా సవరణ సమీక్ష సమావేశం విజయవంతంగా ముగిసిందని న్యాల్కల్ మండల కాంగ్రెస్ పార్టీ అధ్యక్షులు కొత్తపల్లి భాస్కర్ రెడ్డి తెలిపారు. ఈ సందర్భంగా సమావేశం విజయవంతం కావడానికి సహకరించిన పార్టీ నాయకులు, ప్రజాప్రతినిధులు, మండల, గ్రామ స్థాయి నాయకులు, బూత్ లెవల్ ఏజెంట్లు, కార్యకర్తలు, కాంగ్రెస్ పార్టీ శ్రేణులకు ఆయన పేరుపేరునా హృదయపూర్వక ధన్యవాదాలు తెలిపారు. అర్హులైన ప్రతి ఒక్కరికీ ఓటు హక్కు కల్పించడమే ఈ ప్రత్యేక ఓటరు జాబితా సవరణ కార్యక్రమం లక్ష్యమని ఆయన పేర్కొన్నారు. ఈ కార్యక్రమాన్ని విజయవంతం చేయడంలో ప్రతి ఒక్కరూ చూపిన సహకారం అభినందనీయమని కొనియాడారు. ఇదే ఐకమత్యంతో పార్టీ బలోపేతానికి, ప్రజా సమస్యల పరిష్కారానికి అందరూ కలిసి పనిచేయాలని ఆయన పిలుపునిచ్చారు.



## పోలింగ్ బూత్‌లను పరిశీలించిన హనుమకొండ డీసీసీ అధ్యక్షులు ఇనగాల

హనుమకొండ, జులై 24(వాయిస్ టుడే): వరంగల్ వెస్ట్ నియోజకవర్గ పరిధిలోని 114 మరియు 52/8 పోలింగ్ బూత్‌లను హనుమకొండ జిల్లా కాంగ్రెస్ కమిటీ అధ్యక్షులు ఇనగాల వెంకట్రామ్ రెడ్డి శుక్రవారం సందర్శించారు. ఈ సందర్భంగా ఆయా బూత్‌లలో ప్రత్యేక ముమ్మర తనిఖీ నివేదిక (ఎస్ఐఆర్) ను ఆయన క్షుణ్ణంగా పరిశీలించారు. ఓటర్ల జాబితా నమోదు ప్రక్రియ, బూత్ స్థాయి ఏర్పాట్లను అడిగి తెలుసుకున్న ఆయన నివేదికలోని పలు అంశాలపై స్థానిక నాయకులకు, బూత్ లెవెల్ ఏజెంట్లకు (బీఎల్ఏ) కీలక సూచనలు చేశారు. ఎన్నికల నిబంధనల ప్రకారం ఓటరు జాబితాలో ఎలాంటి తప్పులు లేకుండా చూసుకోవాలని, అర్హులైన ప్రతి ఒక్కరికీ ఓటు హక్కు కల్పించేలా క్షేత్రస్థాయిలో చురుగ్గా పనిచేయాలని పార్టీ శ్రేణులకు పిలుపునిచ్చారు.

## ఆయుష్ వైద్య సేవల అభివృద్ధిపై లోక్‌సభలో ప్రశ్నించిన ఎంపీ కావ్య

### ఆయుష్ కేంద్రాలు, ఆసుపత్రుల అభివృద్ధికి కేంద్రం నిధులు విడుదల చేసినట్లు మంత్రి వెల్లడి



హనుమకొండ జిల్లా, జులై 24(వాయిస్ టుడే):లి వరంగల్ జిల్లాలో ఆయుష్ వైద్య సేవల అభివృద్ధి, మౌలిక వసతుల కల్పన, కేంద్ర ప్రభుత్వం అందిస్తున్న నిధులపై వరంగల్ ఎంపీ డాక్టర్ కడియం కావ్య లోక్‌సభలో ప్రశ్నించారు. జిల్లాలో ఆయుష్ సేవల అభివృద్ధికి కేంద్ర ప్రభుత్వం ఎంత మేర నిధులు కేటాయించిందని, ఎలాంటి మౌలిక వసతులు కల్పించిందని, ఆయుష్ సేవలను సాధారణ వైద్య వ్యవస్థతో ఎలా అనుసంధానం చేస్తోందని ఆమె కేంద్ర ప్రభుత్వాన్ని ప్రశ్నించారు. ఈ ప్రశ్నకు కేంద్ర ఆయుష్ శాఖ సహాయ మంత్రి ప్రతాప్‌రావు జాధవ్ లిఖితపూర్వక సమాధానం ఇచ్చారు. జాతీయ ఆయుష్ మిషన్ (నామ్) కింద వరంగల్ జిల్లాలోని తొమ్మిది ఆయుష్మాన్ ఆరోగ్య కేంద్రాల్లో భవనాల మరమ్మతులు, తాగునీటి సదుపాయం, మరుగుదొడ్లు, శాశ్వత యోగా షెడ్ల నిర్మాణానికి కేంద్ర ప్రభుత్వం మద్దతు అందించినట్లు తెలిపారు. అలాగే ప్రభుత్వ ఆయుర్వేద ఆసుపత్రిలో అదనపు బ్లాక్ నిర్మాణాన్ని పూర్తి చేసినట్లు వెల్లడించారు. ప్రభుత్వ ఆయుర్వేద బోధనా ఆసుపత్రి, ప్రభుత్వ ఆయుర్వేద కళాశాల అభివృద్ధితో పాటు తొమ్మిది ఆయుష్మాన్ ఆరోగ్య కేంద్రాలు, రెండు ప్రభుత్వ ఆయుర్వేద డిస్పెన్సరీలకు అవసరమైన ఔషధాల సరఫరా కోసం గత మూడు ఆర్థిక సంవత్సరాల్లో కేంద్రం గణనీయమైన నిధులు విడుదల చేసినట్లు మంత్రి పేర్కొన్నారు. ఆ వివరాల ప్రకారం 2023--24లో రూ.56.16 లక్షలు, 2024--25లో రూ.24.32 లక్షలు, 2025--26లో రూ.3.23 కోట్లు మంజూరు చేసినట్లు వెల్లడించారు. ఈ సందర్భంగా ఎంపీ డాక్టర్ కడియం కావ్య మాట్లాడుతూ వరంగల్ ప్రజలకు మెరుగైన ఆరోగ్య సేవలు అందించడంలో ఆయుష్ వ్యవస్థ కీలక పాత్ర పోషించాలని అన్నారు. జిల్లాలో ఆయుర్వేదం, యోగా, హోమియోపతి తదితర ప్రత్యామ్నాయ వైద్య విధానాల విస్తరణకు మరింత నిధులు, మౌలిక వసతులు కల్పించాల్సిన అవసరం ఉందన్నారు. ప్రజలకు నాణ్యమైన ఆయుష్ వైద్య సేవలు అందుబాటులోకి తీసుకురావడంతో పాటు గ్రామీణ ప్రాంతాల్లో కూడా ఈ సేవలను విస్తరించేలా కేంద్ర ప్రభుత్వం మరింత కృషి చేయాలని ఎంపీ డాక్టర్ కడియం కావ్య కోరారు.



## సీపీఐ కార్యాలయం ప్రారంభోత్సవం పాల్గొన్న ఎమ్మెల్యే కే.ఆర్ నాగరాజు

హనుమకొండ జిల్లా, జులై24(వాయిస్ టుడే):లి వరంగల్ మర్కండేయ నగర్ లో నూతనంగా నిర్మించిన సిపిఐ పార్టీ కార్యాలయం ను సిపిఐ తెలంగాణ రాష్ట్ర కార్యదర్శి, కొత్తగూడెం శాసనసభ్యులు కూనంనేని సాంబశివరావుతో కలిసి వర్ధన్నపేట ఎమ్మెల్యే అధికారి కేఆర్ నాగరాజు శుక్రవారం ప్రారంభించారు. అనంతరం అంబేద్కర్ చిత్రపటానికి పూలమాల వేసి నివాళులర్పించారు. ఈ సందర్భంగా ఎమ్మెల్యే కు సీపీఐ పార్టీ నాయకులు పుష్పగుచ్ఛం అందజేసి శాలువాలతో సత్కరించారు. వారి వెంట వరంగల్ జిల్లా కాంగ్రెస్ పార్టీ అధ్యక్షుడు మహమ్మద్ ఆయుబ్, సీపీఐ తెలంగాణ రాష్ట్ర సహాయ కార్యదర్శి తక్కళ్ళపల్లి శ్రీనివాసరావు, జిల్లా కార్యదర్శి షేక్ భాష్మియా, మండల కార్యదర్శి దండు లక్ష్మణ్, సహాయ కార్యదర్శి ఒర్సు రాజు, మార్కండేయ నగర్ కార్యదర్శి అక్బర్ పాషా, తదితరులు పాల్గొన్నారు.



## విద్యార్థులకు మద్దతుగా కాంగ్రెస్ నాయకులు ధర్నా

మక్తల్ జులై కూడా 24వాయిస్ టుడే ప్రతినిధి: తెలంగాణ రాష్ట్ర పీసీసీ అధ్యక్షులు గౌరవ శ్రీ మహేష్ కుమార్ గౌడ్ గారి పిలుపుమేరకు తెలంగాణ రాష్ట్ర మంత్రివర్యులు డాక్టర్ వాకిటి శ్రీహరి గారి ఆదేశాల మేరకు నేడు మక్తల్ నియోజకవర్గం కాంగ్రెస్ పార్టీ కార్యాలయం నుండి పెద్ద సంఖ్యలో ర్యాలీగా బయలుదేరి కేంద్ర ప్రభుత్వ నిరసన వైఖరికి ప్రధానమంత్రి నరేంద్ర మోదీ గారి నిరంకుశ పాలనకు వ్యతిరేకంగా మక్తల్ పట్టణంలో నేడు కాంగ్రెస్ పార్టీ అగ్రనేత మరియు రాహుల్ గాంధీని ప్రియాంక గాంధీ గార్లను అరెస్ట్ చేయడాన్ని తీవ్రంగా ఖండిస్తూ ప్రజాస్వామ్యంపై దాడిగా, నిరంకుశ పాలనకు నిదర్శనంగా పేర్కొంటూ మక్తల్ పట్టణ మరియు మండల కాంగ్రెస్ పార్టీ ఆధ్వర్యంలో అంబేద్కర్ చౌరస్తాలో నిరసన కార్యక్రమం నిర్వహించడం జరిగింది.

NEET పరీక్ష పత్రం లీకేజీ కారణంగా లక్షలాది మంది విద్యార్థుల భవిష్యత్తు అనిశ్చితిలో పడిందని ఆందోళన వ్యక్తం చేస్తూ, కేంద్ర ప్రభుత్వం విద్యా వ్యవస్థపై తన వైఖరిని మార్చుకోవాలని, పరీక్ష పత్రాల లీకేజీకి నైతిక బాధ్యత వహిస్తూ కేంద్ర విద్యాశాఖ మంత్రి శ్రీ ధర్మేంద్ర ప్రధాన్ గారు తన పదవికి రాజీనామా చేయాలని డిమాండ్ చేయడం జరిగింది. పరీక్ష పత్రాల లీకేజీ నేపథ్యంలో ఆత్మహత్య చేసుకున్న విద్యార్థుల కుటుంబాలకు రూ.1 కోటి చొప్పున ఎక్స్‌గ్రేషియా అందించాలని కేంద్ర ప్రభుత్వాన్ని డిమాండ్ చేయడం జరిగింది. ఈ నిరసన కార్యక్రమంలో కాంగ్రెస్ పార్టీ నాయకులు బాలకృష్ణారెడ్డి, మార్కెట్ కమిటీ వైస్ చైర్మన్ బి .గణేష్ కుమార్, మక్తల్ మున్సిపల్ చైర్మన్ వాకిటి మానస హనుమంతు, మక్తల్ మండలం కాంగ్రెస్ పార్టీ అధ్యక్షులు శ్రీనివాస్ గౌడ్ , మక్తల్ టౌన్ అధ్యక్షులు ఏ. రవికుమార్, మక్తల్ మండలం సర్పంచులు, ఉప సర్పంచులు ,మున్సిపల్ కౌన్సిలర్లు, మార్కెట్ కమిటీ డైరెక్టర్లు, మక్తల్ మున్సిపల్ కోఆప్షన్ సభ్యులు, జిల్లా కాంగ్రెస్ పార్టీ నాయకులు, మక్తల్ మండలం కాంగ్రెస్ పార్టీ నాయకులు ,యూత్ కాంగ్రెస్ నాయకులు, పార్టీ కార్యకర్తలు, మాజీ ప్రజాప్రతినిధులు ,మరియు కాంగ్రెస్ శ్రేణులు పెద్ద ఎత్తున పాల్గొన్నారు.

## వంతెన మంజూరు చేయండి



రాయికల్( వాయిస్ టుడే): రాయికల్ మండలం బోర్న పల్లి నుండి జగన్నాథ్ పూర్ వరకు రహదారిపై హైలెవల్ బ్రిడ్జి మంజూరు చేయాలని రాష్ట్ర సంక్షేమ శాఖ మంత్రివర్యులు అడ్లూరి లక్ష్మణ్ కుమార్ ను కలిసి వినతి పత్రాన్ని అందజేశారు.

ఇట్టి సందర్భంగా ఆయన జగిత్యాల జగన్నాథ్ పూర్ గ్రామం నది, దట్టమైన అడవిలో నెలకొని ఉందని ఈ గ్రామం సూటికి నూరు శాతం గిరిజన గ్రామం అని ఇది పెద్దవాగు నది ద్వారా మండలం నుండి వేరు చేయబడింది. ఈ గ్రామ ప్రజలు తమ ప్రతి అవసరం కోసం మండల కేంద్రమైన రాయికల్ కు చేరుకోవడానికి దాదాపు 15 కిలోమీటర్లు ప్రయాణించవలసి ఉంటుంది.వారికి మండల ప్రధాన కార్యాలయానికి చేరుకునే సౌకర్యాన్ని కల్పించే ఉద్దేశ్యంతో, బోర్నపల్లి నుండి జగన్నాథపూర్ గ్రామం వెళ్లే రహదారిపై రూ. 16.20 కోట్ల అంచనా వ్యయంతో ఒక ఎత్తైన వంతెనను ప్రతిపాదించడం జరిగింది. ఈ వంతెన గ్రామస్తులకు బోర్నపల్లి మీదుగా రాయికల్ మండల ప్రధాన కార్యాలయానికి నేరుగా రవాణా సౌకర్యాన్ని కల్పిస్తుంది, ఇది చాలా ఉపయోగకరంగా ఉంటుంది అని జగన్నాథపూర్ గ్రామ గిరిజన ప్రజలకు కలిగే ఇబ్బందులను నివారించడానికి, బోర్నపల్లి నుండి జగన్నాథపూర్ వరకు ఉన్న రహదారిపై సుమారు రూ.16.20 కోట్ల అంచనా వ్యయంతో ఒక ఎత్తైన వంతెన మంజూరు కోసం ఈ విషయాన్ని కేంద్ర గిరిజన వ్యవహారాల మంత్రిత్వ శాఖ దృష్టికి తీసుకెళ్లి వంతెన మంజూరు కి కృషి చేయాలని వినతి పత్రాన్ని అందజేశారు.



## కేటీఆర్ జన్మదిన వేడుకలు

మహబూబ్‌నగర్ జిల్లా జూలై 24 (జడ్చర్ల) : నవాబు పేట మండలంలో బి ఆర్ ఎస్ పార్టీ వర్కింగ్ ప్రెసిడెంట్. కల్వకుంట్ల తారకరామారావు. జన్మదిన వేడుకలు. మండల బి ఆర్ ఎస్ పార్టీ. ఆధ్వర్యంలో ఘనంగా నిర్వహించారు. కేటీఆర్ జన్మదిన సందర్భంగా స్థానిక బి ఆర్ ఎస్ నాయకులు. యన్మన్ గండ్ల ప్రాథమిక సహాకార కేంద్రంలో చైర్మన్. మండల పార్టీ అధ్యక్షులు. మాడెమోని. నర్సిములు. పార్టీ నాయకులు మాజీ ప్రజా ప్రతినిధులు ఆధ్వర్యంలో మొక్కలు. నాటారు. అలాగే నవాబు పేట. ప్రభుత్వ ఆసుపత్రి ల్లో రోగులకు పండ్లు. బ్రేడ్లు పంపిణీ చేశారు. ఈ కార్యక్రమం ల్లో నవాబు పేట మండల బి ఆర్ ఎస్ పార్టీ నాయకులు పాల్గొన్నారు.



## ఉదండాపూర్ రిజర్వాయర్ కాల్వ సర్వేలు ప్రారంభం

మహబూబ్‌నగర్ జిల్లా జూలై 24 (వాయిస్ టుడే) : జడ్చర్ల మండల్ ఉదండాపూర్ రిజర్వాయర్ నుంచి లక్ష్మీదేవిపల్లి రిజర్వాయర్ వరకు ప్రతిపాదిత కాల్వ సర్వే పనులు శుక్రవారం ప్రారంభమైనట్లు తహసీల్దార్ సురేష్ తెలిపారు. నవాబుపేట్ మండలంలోని కారుకొండ,రుద్రారం,యన్మనగండ్ల,కామారం,అమ్మాపూర్ రెవెన్యూ గ్రామాల పరిధిలో ఈ సర్వే నిర్వహిస్తున్నట్లు ఆయన తెలిపారు సర్వే ప్రక్రియ విజయవంతంగా సాగేందుకు సంబంధిత గ్రామాల రైతులు తమ భూముల వద్ద అందుబాటులో ఉండి రెవెన్యూ అధికారులకు సహకరించాలని తహసీల్దార్ సురేష్ కోరారు.కాల్వ నిర్మాణానికి సంబంధించిన భాగంగానే ఈ సర్వే నిర్వహిస్తున్నట్లు తెలిపారు.

# నీట్ పేపర్ లీక్‌పై కాంగ్రెస్ పార్టీ ఆధ్వర్యంలో నిరసన

### రాహుల్ గాంధీ, ప్రియాంక గాంధీ అరెస్టులను ఖండిస్తూ రాస్తారోకో

### పలువురు కాంగ్రెస్ నాయకులను పోలీస్ స్టేషన్‌కు తరలింపు




కాజీపేట, జులై 24(వాయిస్ టుడే): నీట్ పేపర్ లీక్ వ్యవహారంపై విద్యార్థులకు మద్దతుగా, అలాగే కాంగ్రెస్ అగ్రనేతలు రాహుల్ గాంధీ, ప్రియాంక గాంధీతో పాటు ఇతర ప్రతిపక్ష నాయకుల అరెస్టులను ఖండిస్తూ కాజీపేట చౌరస్తాలో కాజీపేట కాంగ్రెస్ పార్టీ ఆధ్వర్యంలో శుక్రవారం నిరసన కార్యక్రమం నిర్వహించారు. టీపీసీసీ అధ్యక్షుడు మహేష్ కుమార్ గౌడ్, పశ్చిమ నియోజకవర్గ ఎమ్మెల్యే నాయిని రాజేందర్ రెడ్డి, హనుమకొండ జిల్లా కాంగ్రెస్ కమిటీ అధ్యక్షుడు ఇనగాల వెంకట్రామిరెడ్డి పిలుపు మేరకు నిర్వహించిన కార్యక్రమంలో కాంగ్రెస్ నాయకులు, కార్యకర్తలు పెద్ద ఎత్తున పాల్గొన్నారు.

ఈ సందర్భంగా నిరసనకారులు కేంద్ర ప్రభుత్వం తీరును తప్పుబడుతూ నీట్ పేపర్ లీక్ వ్యవహారానికి నైతిక బాధ్యత వహిస్తూ కేంద్ర విద్యాశాఖ మంత్రి ధర్మేంద్ర ప్రధాన్ వెంటనే తన పదవికి రాజీనామా చేయాలని డిమాండ్ చేశారు. విద్యార్థుల భవిష్యత్తును దృష్టిలో ఉంచుకుని పారదర్శక చర్యలు తీసుకోవాలని కోరారు.

అనంతరం కాజీపేట చౌరస్తాలో రాస్తారోకో నిర్వహించిన కాంగ్రెస్ నాయకులను పోలీసులు అదుపులోకి తీసుకుని పోలీస్ స్టేషన్‌కు తరలించారు. మాజీ కార్పొరేటర్ జక్కుల రవీందర్ యాదవ్‌తో పాటు పలువురు కాంగ్రెస్ నాయకులు, కార్యకర్తలను కాజీపేట సీఐ శ్యాంసుందర్ ఆధ్వర్యంలో పోలీసులు పోలీస్ స్టేషన్‌కు తరలించారు. ఈ కార్యక్రమంలో హనుమకొండ జిల్లా ఎస్సీ సెల్ అధ్యక్షుడు ఆరూరి సాంబయ్య, 62వ డివిజన్ మాజీ కార్పొరేటర్ జక్కుల రవీందర్ యాదవ్, 63వ డివిజన్ మాజీ కార్పొరేటర్ విజయశ్రీ రజాలీ, మాజీ కార్పొరేటర్లు సుంచు అశోక్, గుంటి కుమారస్వామి, డాక్టర్ శ్రవణ్, దొంగల కుమార్, సీలోల్ లారెన్స్, షేక్ అజ్గర్, షబ్బీర్ (తబ్బు), తమ్మడి మానస మధు, మాచర్ల జయాకర్, బద్ద రాజ్‌కుమార్, పోగుల శ్రీనివాస్, మంతుర్తి బొంద్యాలు, శివారం, రవికిరణ్, సుంచు ప్రవీణ్, ప్రశాంత్, రజియా, కొండ శివ, జైరాజ్, ఎం.డి. షాకీర్, బొద్దు రాము, గాలి శీను, మాతంగి స్వామి, దార్ల రాజకుమార్, గోరుకాటి రవి, గుగ్గిళ్ల అనిల్, శ్రీను తదితర కాంగ్రెస్ నాయకులు, కార్యకర్తలు పాల్గొన్నారు.

వాయిస్ టుడే
జనగాత్రం - మననేత్రం
హైదరాబాద్
శనివారం 25 జూలై 2026



## ఉపాధ్యాయ సమస్యలను పరిష్కరించాలి

### తపస్ మహాధర్నా పోస్టర్ ఆవిష్కరణ

తొర్రూరు, జులై 24 వాయిస్ టుడే : తెలంగాణ ప్రాంత ఉపాధ్యాయ సంఘం మూడు అంచల ఉద్యమ కార్యచరణ భాగంగా శుక్రవారం మానుకోట జిల్లా కేంద్రంలోని తెలంగాణ ఆదర్శ పాఠశాలలో ఆగస్టు 1వ తేదీన హైదరాబాద్ లోని ఇందిరా పార్క్ వద్ద జరిగే ధర్నా కార్యక్రమ పోస్టర్ ను ఆవిష్కరించారు. ఈ సందర్భంగా జిల్లా అధ్యక్షులు జంజిరాల నాగరాజు మాట్లాడుతూ ప్రభుత్వం మేనిఫెస్టోలో పేర్కొన్న విధంగా ఉద్యోగ ఉపాధ్యాయుల అపరిష్కృత సమస్యలైన పిఆర్సి ని 51శాతంతో ప్రకటించాలని, పెండింగ్ డి ఏ లను విడుదల చేయాలని, సిపిఎస్ ని రద్దుచేసి ఓపీఎస్ ను అమలు, 2003 డీఎస్సీ ద్వారా నియామకమైన ఉపాధ్యాయులకు పాత పెన్షన్ విధానం వర్తింపజేయాలని, కస్తూర్బా గాంధీ బాలికల విద్యాలయంలో పనిచేస్తున్న ఉపాధ్యాయునులకు టైం స్కేల్ వర్తింపజేయాలని, ఆదర్శ పాఠశాలలో పనిచేస్తున్న ఉపాధ్యాయినీ,ఉపాధ్యాయులకు 010 కింద వేతనాలు అందజేయాలని అన్ని రకాల పెండింగ్ బిల్లులను వెంటనే విడుదల చేయాలని, 2008 డీఎస్సీ ద్వారా కాంటాక్ట్ పద్ధతిలో నియామకమైన ఉపాధ్యాయులను రెగ్యులరైజ్ చేయాలని, ఈ కార్యక్రమంలో జిల్లా ఉపాధ్యక్షులు మాలి బాలాజి, ఉపాధ్యాయినీ ఉపాధ్యాయులు పాల్గొన్నారు.



## గుర్తూరులో ఘనంగా గుంజేడు ముసలమ్మ జాతర

తొర్రూరు, జులై 24 వాయిస్ టుడే : తొర్రూరు మండలం గుర్తూరు గ్రామంలో గుంజేడు ముసలమ్మ జాతరను శుక్రవారం కన్నుల పండుగగా జరుపుకున్నారు. ప్రధానంగా నైవేద్యం తో కూడిన బోనాలతో డప్పు చప్పుళ్ళ నడుమ ఆట పాటలతో నృత్యాలు చేస్తూ దేవాలయానికి చేరుకొని పసుపు, కుంకుమ, కొత్త బట్టలు సమర్పించి, కొబ్బరి కాయలు కొట్టి, కోళ్లు, గొర్రె పోతుల ను బలి ఇచ్చి మొక్కుల ను చెల్లించారు. ఈ కార్యక్రమంలో సర్పంచ్ విస్సాశీ పెల్లి కవిత బాల కృష్ణ, ఉప సర్పంచ్ పంజాల మహేష్ గౌడ్, నిర్వహణ కమిటీ సభ్యులు గుర్రం ఉప్పలయ్య, మునుకుంట్ల సోమయ్య మెరుగు సోములు, సింగారం కుమార్, సింగారం శ్రీనివాస్, గుద్దేటి మధుకర్, కొత్తూరు ఐలయ్య, అక్కపెల్లి పరమేశ, గంగినేని యాకయ్య, కాసర్ల రవి కుమార్, పంజాల రవి, భక్తులు పాల్గొన్నారు.



## వీటీఏడీఏ పనులను వేగవంతం చేయాలి

**గడువు లోగా ప్రణాళిక ప్రకారం పనులు చేపట్టాలి.**

**గుడి చెరువు సుందరీకరణ తుది దశ పనులు పూర్తి చేయాలి.**

**రాజన్న సిరిసిల్ల జిల్లా కలెక్టర్ గరిమ అగ్రవాల్.**

**వేములవాడ పట్టణంలో వీటీఏడీఏ అభివృద్ధి పనులను క్షేత్ర స్థాయిలో పరిశీలించిన జిల్లా కలెక్టర్**

వేములవాడ, జూలై -24 (వాయిస్ టుడే): వేములవాడ టెంపుల్ ఏరియా డెవలప్ మెంట్ అథారిటీ (వీ టీఏడీఏ) ఆధ్వర్యంలో చేపడుతున్న అభివృద్ధి పనులను వేగవంతంగా పూర్తి చేసేందుకు చర్యలు చేపట్టాలని జిల్లా కలెక్టర్ గరిమ అగ్రవాల్ ఆదేశించారు వేములవాడ పట్టణం లో వీటీఏడీఏ ఆధ్వర్యం లో చేపడుతున్న శ్రీ రాజ రాజేశ్వర స్వామి దేవస్థానం విస్తరణ, అభివృద్ధి, నిత్యాన్నదాన సత్రం నిర్మాణం, గుడి చెరువు బండ్ పార్క్ అభివృద్ధి, సుందరీకరణ, బద్ది పోచమ్మ ఆలయ విస్తరణ, 80 ఫీట్ల రహదారి నిర్మాణ పనులను జిల్లా కలెక్టర్ శుక్రవారం క్షేత్ర స్థాయి లో పరిశీలించి, సంబంధిత అధికారులకు పలు సూచనలు చేశారు.శ్రీ రాజరాజేశ్వర దేవస్థానం విస్తరణ, అభివృద్ధి పనులను ప్రణాళిక ప్రకారం దశల వారీగా చేపట్టి, వేగవంతంగా, నిర్దేశిత గడువులోగా పూర్తి చేయాలని ఆదేశించారు. ఇప్పటివరకు జరిగిన పురోగతిని అధికారులను అడిగి జిల్లా కలెక్టర్ తెలుసుకున్నారు. అధికారులు సమన్వయంతో పని చేయాలని, నిర్మాణ ప్రక్రియలో జాప్యం జరగకుండా చర్యలు తీసుకోవాలని సూచించారు. నిత్యాన్నదాన సత్రం నిర్మాణ పనులను వేగవంతంగా చేపట్టాలన్నారు. అనంతరం గుడిచెరువు అభివృద్ధి, సుందరీకరణ పనులను కలెక్టర్ పరిశీలించారు. ఆర్చ్, తదితర తుది దశ పనులు సాధ్యమైనంత త్వరగా పూర్తి చేసి, ప్రారంభానికి సిద్ధంగా చేయాలని ఆదేశించారు.అనంతరం బద్దిపోచమ్మ ఆలయ విస్తరణ పనులను పరిశీలించిన కలెక్టర్ గడువు లోగా ప్రణాళిక ప్రకారం వేగవంతంగా పనులు పూర్తి చేసేలా చూడాలని, సంబంధిత అధికారులు ఎప్పటికప్పుడు పర్యవేక్షణ చేయాలని సూచించారు.ప్రధాన ఆలయం నుంచి తిప్పాపూర్ బ్రిడ్జి వరకు చేపడుతున్న 80 ఫీట్ల రహదారి విస్తరణ పనుల పురోగతిని కలెక్టర్ క్షేత్ర స్థాయిలో పరిశీలించారు. పనుల పురోగతిలో వేగం పెంచాలని సంబంధిత అధికారులు, కాంట్రాక్టర్ ను ఆదేశించారు.సందర్శన లో ఆర్డీఓ కే ఎస్ బీ కుమారి, ఆర్ అండ్ బీ ఎస్ఈ భీమ్లా, ఈఈ నరసింహ చారి, పర్యాటక శాఖ ఎస్ఈ సరిత,ఆలయ ఈఈ రాజేష్, నీటి పారుదల ఈఈ దయాకర్, మున్సిపల్ కమిషనర్ లోకేష్, తహసీల్దార్ జయంత్, తదితరులు ఉన్నారు.

# అల్ఫోర్స్ పాఠశాలలో ఘనంగా సీబీఎస్ఈ క్లస్టర్ 7 ఖో-ఖో పోటీల ప్రారంభం

### హాజరైన ఎమ్మెల్యే మేడిపల్లి, అడిషనల్ కలెక్టర్ అశ్వినీ తానజీ



కరీంనగర్,జూలై 24(వాయిస్ టుడే): విద్యార్థులు చదువుతో పాటు క్రీడల పట్ల దృష్టి సారించాలని తద్వారా వారికి సమాజంలో ప్రత్యేక గుర్తింపు వస్తుందని చొప్పదండి శాసనసభ్యులు,కరీంనగర్ జిల్లా కాంగ్రెస్ కమిటీ అధ్యక్షులు డాక్టర్ మేడిపల్లి సత్యం అన్నారు.స్థానిక ఆల్ఫోర్స్ పాఠశాలలో సిబిఎస్ఈ క్లస్టర్ ఖో ఖో పోటీల ప్రారంభోత్సవానికి హాజరైన మేడిపల్లి సత్యం మాట్లాడుతూ విద్యార్థులు క్రీడలలో పాల్గొనడం స్ఫూర్తిదాయకం,వాటిలో పాల్గొనడం ద్వారా ఒత్తిడి నుంచి ఉపశమనం పొందవచ్చని తెలిపారు.అల్ఫోర్స్ విద్యాసంస్థలు క్రీడల నిర్వహణకు మారుపేరని, ఇదివరకు ఎన్నో జాతీయ స్థాయి టోర్నమెంట్లు నిర్వహించి ప్రశంసలను పొందారు.నరేందర్ రెడ్డి క్రీడలలో పాల్గొనుటకై విద్యార్థులందరికీ ప్రోత్సాహం అందించడం చాలా గొప్ప విషయం అని కొనియాడారు.అడిషనల్ కలెక్టర్ (స్థానిక సంస్థలు) అశ్విని తానజీ వాకాడే మాట్లాడుతూ విద్యార్థులు క్రీడల పట్ల ఆసక్తి ప్రదర్శించాలని మరియు క్రీడలో పాల్గొనడం ద్వారా విషయాలు చక్కగా అర్థం అవుతాయని మరియు ఒత్తిడి ఉండదని వారు చెప్పారు.ప్రత్యేక ప్రణాళికలను రూపొందించుకొని వాటిని అమలు పరచాలని చెప్పారు.పాఠశాలలో శారీర సమస్యలు రాకుండా మరియు మానసిక ప్రశాంతతకై క్రీడల నిర్వహణ జరుగుతుందని మరియు వాటిని జయప్రదం చేయాలని కోరారు.అల్ఫోర్స్ విద్యా సంస్థల్లో విద్యార్థులకు క్రీడల పట్ల ప్రత్యేక దృష్టి సారించడం మరియు అన్ని రకాలుగా వసతులు కల్పించడం చాలా గొప్ప విషయమని మరియు క్రీడానంగానికి చేయూతనివ్వడం స్ఫూర్తిదాయకమని కొనియాడారు. అసిస్టెంట్ కలెక్టర్ పి.హరి ప్రసాద్ మాట్లాడుతూ క్రీడలు విద్యార్థుల జీవితంలో ఒక భాగమని తాను సైతం క్రీడల పట్ల ప్రత్యేక దృష్టి సారించానని మరియు విజయం సాధించాలని గుర్తు చేసుకుంటూ విద్యార్థులందరూ చాలా చక్కటి స్ఫూర్తితో ఏకాగ్రతతో మరియు దృఢమైన సంకల్పంతో క్రీడల్లో పాల్గొని టోర్నమెంట్ను విజయవంతం చేయాలని శుభాకాంక్షలు తెలిపారు.అల్ఫోర్స్ విద్యాసంస్థల అధినేత డాక్టర్ నరేందర్ రెడ్డి క్రీడారంగానికి ప్రాముఖ్యత ఇవ్వడం చాలా హర్షించదగ్గ విషయమని ప్రశంసించారు.పలు టోర్నమెంట్లకు ఇస్తున్న ప్రోత్సాహం చాలా ప్రశంసనీయమైనదని హర్షం వ్యక్తం చేశారు.విద్యా సంస్థల అధినేత డాక్టర్ వి.నరేందర్ రెడ్డి మాట్లాడుతూ ఆల్ఫోర్స్ విద్యాసంస్థల్లో క్రీడలకు పెద్దపీఠం వేయడం జరుగుతుందని మరియు క్రీడలకు కావలసిన వనరులను కల్పించి విద్యార్థుల్లో క్రీడల పట్ల దృష్టి పెంపొందించడంలో సఫలీకృతమవుతున్నామని హర్షం వ్యక్తం చేస్తూ అనుభవజ్ఞులైన నిపుణులైన వ్యాయామ ఉపాధ్యాయులను నియమించి వివిధ క్రీడా రంగాలలో పట్టు సాధించే విధంగా శిక్షణ ఇప్పిస్తున్నామని వారు చెప్పారు. ముఖ్యమంత్రి రేవంత్ రెడ్డి ఆధ్వర్యంలో సైతం క్రీడా రంగానికి ప్రాముఖ్యత ఇవ్వడం జరుగుతుందని చెప్పారు.రీజనల్ ఆఫీసర్,సిబిఎస్ఇ,ఢిల్లీ జే.సునీల్ కుమార్ మాట్లాడుతూ సీబీఎస్ఈ వారు ప్రతి సంవత్సరం క్లస్టర్ గేమ్స్ నిర్వహిస్తుందని మరియు ఆసక్తి గల విద్యార్థులు ఈ పోటీలలో పాల్గొంటారని వారు చెప్పారు. అదేవిధంగా ప్రతి విద్యార్థి కూడా సిబిఎస్ఈ రూపొందించిన నియమ నిబంధనలను పాటించి టోర్నమెంట్లను జయప్రదం చేయాలని చెప్పారు.అల్ఫోర్స్ విద్యార్థులందరికీ అన్ని రకాలుగా ఏర్పాటు చేయడం చాలా స్ఫూర్తిదాయకమని,వారు అవలంబిస్తున్న క్రీడా విధానం చాలా గొప్పగా ఉన్నదని నరేందర్ రెడ్డిని ప్రశంసించారు.ఈ కార్యక్రమంలో పరిశీలకులు సీబీఎస్ఇ ఢిల్లీ భరత్ కుమార్, కరీంనగర్ జిల్లా ఒలంపిక్ అసోసియేషన్ అధ్యక్షుడునందెల్లి మహిపాల్,కరీంనగర్ జిల్లా ఖో-ఖో అసోసియేషన్ ప్రధాన కార్యదర్శి వై. మహేందర్ రావు,తెలంగాణ ఖో-ఖో అసోసియేషన్ రెఫరీస్ బోర్డ్ కన్వీనర్ వి.సూర్య ప్రకాష్, కార్పొరేటర్ 18 డివిజన్ వాసాల రమేష్,బిజెపి సీనియర్ నాయకులు వేముల చంద్రశేఖర్,డాక్టర్ కెప్టెన్ బి.మధుసూదన్ రెడ్డి,టెక్నికల్ అఫీషియల్స్,పాఠశాల ప్రిన్సిపాల్, వివిధ పాఠశాలల ప్రిన్సిపాల్స్, తల్లిదండ్రులు,కోచ్ లు,మేనేజర్లు, ఆంధ్రప్రదేశ్,తెలంగాణల పాఠశాలల క్రీడాకారులు పాల్గొన్నారు.




## విద్యార్థుల సమస్యలపై బీజేవైఎం సమరభేరి

### కరీంనగర్‌లో 'ఫీజుల బకాయి-బిజెపి లడాయి' పోస్టర్ ఆవిష్కరణ

కరీంనగర్,జూలై 24(వాయిస్ టుడే): భారతీయ జనతా యువ మోర్చా (బీజేవైఎం )రాష్ట్ర శాఖ పిలుపు మేరకు జిల్లా శాఖ ఆధ్వర్యంలో ప్రతిష్టాత్మకంగా తలపెట్టిన 'ఫీజుల బకాయి-బిజెపి లడాయి' కార్యక్రమానికి సంబంధించిన సన్నాహక సమావేశం మరియు పోస్టర్ ఆవిష్కరణ కార్యక్రమం నగరంలోని వాగేశ్వరి డిగ్రీ కళాశాలలో నిర్వహించారు.ఈ సమావేశానికి ముఖ్య అతిథిగా హాజరైన గంగా డి కృష్ణారెడ్డి పోస్టర్‌ను ఆవిష్కరించి, విద్యార్థుల సమస్యలపై రాష్ట్ర ప్రభుత్వంపై తీవ్రస్థాయిలో విమర్శలు గుప్పించారు. రాష్ట్రవ్యాప్తంగా ఫీజు రియంబర్స్మెంట్, స్కాలర్షిప్ బకాయిలు దాదాపు రూ.15,000 కోట్లు విడుదల చేయకుండా ప్రభుత్వం తీవ్ర నిర్లక్ష్యం ప్రదర్శిస్తోందని ఆయన మండిపడ్డారు.నిధుల విడుదల నిలిచిపోవడంతో రాష్ట్రవ్యాప్తంగా 40 లక్షల మంది విద్యార్థుల భవిష్యత్తు అగమ్యగోచరంగా మారిందన్నారు.విద్యార్థుల జీవితాలతో ప్రభుత్వం చెలగాటమాడుతోందన్నారు.కేవలం రాష్ట్ర స్థాయిలోనే కాకుండా, కరీంనగర్ జిల్లాలో కూడా లక్షలాది మంది విద్యార్థులు ఫీజు రియంబర్స్మెంట్,స్కాలర్షిప్పులు అందక తీవ్ర ఆర్థిక ఇబ్బందులు పడుతూ సతమతమవుతున్నారని తెలిపారు.రాష్ట్ర ప్రభుత్వం విద్యార్థుల జీవితాలతో చెలగాటమాడుతుందని ఘాటుగా విమర్శించారు.విద్యార్థుల అగమ్య గోచరంగా మారుతున్న రాష్ట్ర ప్రభుత్వానికి చీమ కుట్టినట్టైనా లేదని,రేవంత్ రెడ్డి ప్రభుత్వానికి తగిన గుణపాఠం చెప్పి, విద్యార్థులకు న్యాయం జరగాలనే సంకల్పంతో బీజేవైఎం ఆధ్వర్యంలో ఫీజుల బకాయి బిజెపి లడాయి పేరిట ప్రోగ్రాం నిర్వహించడం జరుగుతుందని తెలిపారు. విద్యార్థులకు న్యాయం జరిగే వరకూ ప్రభుత్వాన్ని విడిచి పెట్టేది లేదని ఆయన హెచ్చరించారు.ఫీజు రియంబర్స్మెంట్,స్కాలర్షిప్ బకాయిలు చెల్లించే వరకు ప్రభుత్వాన్ని నిద్ర పోనిచ్చేది లేదని, బీజేవైఎం ఆధ్వర్యంలో నిరంతర ఆందోళన కార్యక్రమాలు చేపట్టి, విద్యార్థులకు న్యాయం జరిగే వరకూ పోరాటం కొనసాగిస్తామని ఆయన తెలిపారు.ఈకార్యక్రమంలో బిజేవైయం జిల్లా అధ్యక్షులు సంగ నరేష్,బీజేవైఎం రాష్ట్ర ఉపాధ్యక్షులు నరెడ్ల ప్రవీణ్ రెడ్డి, బీజేపీ జిల్లా ఉపాధ్యక్షులు వాసుదేవరెడ్డి,గుజ్జ శ్రీనివాస్, మహిళా మోర్చా జిల్లా అధ్యక్షులు నిర్మలా రెడ్డి,సునిత, యువ మోర్చా నాయకులు శశిధర్ రెడ్డి,జిల్లా నాయకులు,మండల నాయకులు, కార్యకర్తలు పాల్గొన్నారు.

## భగత్‌నగర్ రెడ్డి సంక్షేమ సంఘం భవన నిర్మాణానికి నిధులు కేటాయించండి

### బిజెపి రాష్ట్ర అధికార ప్రతినిధి కరీంనగర్ నగరపాలక సంస్థ డిప్యూటీ మేయర్ యాదగిరి సునీల్ రావుకు వినతి



కరీంనగర్,జూలై 24(వాయిస్ టుడే): నగరంలోని భగత్‌నగర్ రెడ్డి సంక్షేమ సంఘం నూతన భవన నిర్మాణాన్ని పూర్తి చేయడానికి అవసరమైన ఆర్థిక సహాయం మంజూరు చేయాలని కోరుతూ సంఘం ప్రతినిధులు శుక్రవారం బీజేపీ రాష్ట్ర అధికార ప్రతినిధి కరీంనగర్ నగరపాలక సంస్థ డిప్యూటీ మేయర్ యాదగిరి సునీల్ రావుకు వినతిపత్రం అందజేశారు.ఈ సందర్భంగా సంఘం ప్రతినిధులు మాట్లాడుతూ 2012లో స్థాపించబడిన తమ సంఘం,భగత్‌నగర్,కట్టరాంపూర్, కార్తికేయనగర్,అయోధ్యకాలనీ తదితర ప్రాంతాల్లో విస్తరించి ఉందన్నారు. సుమారు 800 మంది సభ్యులతో కరీంనగర్ పట్టణంలోనే అతిపెద్ద రెడ్డి సంఘాల్లో ఒకటిగా సేవలందిస్తూ పలు సామాజిక, సాంస్కృతిక,విద్యా మరియు సంక్షేమ కార్యక్రమాలను విజయవంతంగా నిర్వహిస్తున్నామని తెలిపారు. సంఘానికి శాశ్వత భవనం నిర్మించాలనే లక్ష్యంతో సభ్యుల సహకారంతో రామచంద్రాపూర్ కాలనీ రోడ్డు నెం.21లో స్థలాన్ని కొనుగోలు చేశామని,సభ్యుల విరాళాలతో తొలి దశగా ఒక స్లాబ్ నిర్మాణం కూడా పూర్తి చేశామని వెల్లడించారు.అయితే మిగిలిన పనులు పూర్తి చేయడానికి అధిక వ్యయం అవసరం కావడంతో ఆర్థిక ఇబ్బందులు ఎదురవుతున్నాయని, కావున ప్రభుత్వ నిధులు లేదా అందుబాటులో ఉన్న పథకాల ద్వారా ఆర్థిక సహాయం మంజూరు చేయాలని యాదగిరి సునీల్ రావుని కోరారు. ఈ సందర్భంగా యాదగిరి సునీల్ రావు సానుకూలంగా స్పందించారు. భవన నిర్మాణానికి అవసరమైన నిధుల మంజూరుకు తన వంతు కృషి చేస్తానని హామీ ఇచ్చారు. ముఖ్యంగా,కేంద్ర హోంశాఖ సహాయ మంత్రివర్యులు బండి సంజయ్ కుమార్ దృష్టికి ఈ విషయాన్ని తీసుకెళ్లి,వారి పూర్తి సహకారంతో భవన నిర్మాణాన్ని పూర్తి చేయడానికి అవసరమైన సహాయం అందేలా చూస్తామని ఆయన సంఘం సభ్యులకు భరోసా ఇచ్చారు. ఈ కార్యక్రమంలో భగత్‌నగర్ రెడ్డి సంక్షేమ సంఘం అధ్యక్షులు కసిరెడ్డి రాజి రెడ్డి,ప్రధాన కార్యదర్శి పుల్లయ్యగారి ఇంద్రా రెడ్డి,కోశాధికారి చెరుకుపల్లి కనకా రెడ్డి,ఉపాధ్యక్షులు ముదుగంటి దామోదర్ రెడ్డి,సంది జలపతి రెడ్డి, సంయుక్త కార్యదర్శులు దేవసాని కిరణ్ కుమార్ రెడ్డి,కరివేద శ్రీనివాస్ రెడ్డి,ప్రచార కార్యదర్శి కాంతాల తిరుపతి రెడ్డి,కార్యవర్గ సభ్యులు ఇనుకొండ సుధాకర్ రెడ్డి,కాసం ప్రభాకర్ రెడ్డి పాల్గొన్నారు.

## ఘనంగా కేటీఆర్ జన్మదిన వేడుకలు

### బి ఆర్ ఎస్ ఆధ్వర్యంలో సేవా కార్యక్రమాలు




కరీంనగర్,జూలై 24(వాయిస్ టుడే): బీఆర్ఎస్ వర్కింగ్ ప్రెసిడెంట్,మాజీ మంత్రి కేటీఆర్ జన్మదినాన్ని పురస్కరించుకుని కరీంనగర్ మార్కెట్‌లోని శ్రీ వెంకటేశ్వర స్వామి ఆలయంలో పలు సేవా కార్యక్రమాలను ఘనంగా నిర్వహించినట్లు మాజీ మేయర్, రాష్ట్ర సివిల్ సప్లయ్ కార్పొరేషన్ మాజీ చైర్మన్,58వ డివిజన్ కార్పొరేటర్ సర్దార్ రవీందర్ సింగ్ తెలిపారు.ఈ సందర్భంగా సర్దార్ రవీందర్ సింగ్ మాట్లాడుతూ కేటీఆర్ జన్మదిన వేడుకలను ప్రజలకు ఉపయోగపడేలా సేవా కార్యక్రమాలతో నిర్వహించడం ఎంతో సంతోషంగా ఉందని అన్నారు.శ్రీ వెంకటేశ్వర స్వామి ఆలయంలో ప్రత్యేక పూజలు నిర్వహించి, ఆలయానికి విచ్చేసిన భక్తులు,ప్రజలకు అల్పాహార వితరణ,పండ్ల పంపిణీతో పాటు పలు సేవా కార్యక్రమాలను చేపట్టినట్లు తెలిపారు.కేటీఆర్ తెలంగాణ రాష్ట్ర అభివృద్ధిలో, ముఖ్యంగా హైదరాబాద్ నగరాన్ని ప్రపంచ స్థాయి నగరంగా తీర్చిదిద్దడంలో,ఐటీ రంగం అభివృద్ధిలో కీలక పాత్ర పోషించారని సర్దార్ రవీందర్ సింగ్ పేర్కొన్నారు.యువతకు ఉపాధి అవకాశాలు కల్పించడం,రాష్ట్ర ప్రగతికి బలమైన పునాది వేయడంలో కేటీఆర్ కృషి అభినందనీయమని అన్నారు. కేటీఆర్ మరిన్ని ఉన్నత పదవులు అధిరోహించి ప్రజలకు మరింత సేవ చేయాలని, ఆయురారోగ్యాలతో నిండు నూరేళ్లు సంతోషంగా జీవించాలని సర్దార్ రవీందర్ సింగ్ ఆకాంక్షించారు.ఈ కార్యక్రమంలో మాజీ ఎమ్మెల్సీ నారదాసు లక్ష్మణ్,కరీంనగర్ జిల్లా అధ్యక్షులు జీవి రామకృష్ణ,నగర అధ్యక్షులు చల్ల హరిశంకర్ పాల్గొన్నారు.

Printed by Published by : **Kotha Laxman** on behalf of Kotha Laxman, printed at and published at 10-5-336/2-1, Kishan Nagar, **Editor: Kotha Laxman.**

# జర్నలిస్టుల ఛలో పార్లమెంట్ పోస్టర్ ఆవిష్కరణ



హుజురాబాద్ జూలై 24 (వాయిస్ టుడే) :కేంద్ర ప్రభుత్వం పరిధిలో ఉన్న జర్నలిస్టుల సమస్యలను వెంటనే పరిష్కరించాలని డిమాండ్ చేస్తూ ఈ నెల 27న ఢిల్లీలోని జంతర్‌మంతర్ వద్ద నిర్వహించే 'ఛలో పార్లమెంట్' కార్యక్రమాన్ని విజయవంతం చేయాలని తెలంగాణ వర్కింగ్ జర్నలిస్ట్స్ ఫెడరేషన్ (టీడబ్ల్యూజేఎఫ్) కరీంనగర్ జిల్లా కార్యదర్శి కుడుతాడి బాపురావు పిలుపునిచ్చారు. శుక్రవారం హుజరాబాద్ పట్టణంలోని అంబేద్కర్ చౌరస్తాలో జర్నలిస్టులు వివిధ ప్రజాసంఘాల నాయకులతో కలిసి ఛలో పార్లమెంట్ పోస్టర్‌ను ఆవిష్కరించారు. ఈ సందర్భంగా ఆయన మాట్లాడుతూ.. పార్లమెంట్ వర్షాకాల సమావేశాల నేపథ్యంలో దశాబ్దాలుగా పెండింగ్‌లో ఉన్న జర్నలిస్టుల సమస్యలను కేంద్ర ప్రభుత్వం, పార్లమెంట్ సభ్యుల దృష్టికి తీసుకెళ్లేందుకు దేశవ్యాప్తంగా ఈ ఉద్యమాన్ని చేపడుతున్నట్లు తెలిపారు. ముఖ్యంగా కోవిడ్ సమయంలో నిలిపివేసిన జర్నలిస్టుల రైల్వే రాయితీ పాస్‌లను పునరుద్ధరించడం, జర్నలిస్టుల రక్షణ చట్టాన్ని పార్లమెంట్‌లో తీసుకురావడం, రిటైర్డ్ జర్నలిస్టులకు జాతీయ పెన్షన్ పథకం అమలు, జాతీయ మీడియా కమిషన్ ఏర్పాటు, ఎలక్ట్రానిక్, డిజిటల్ మీడియాలకు పూర్తి చట్టబద్ధత కల్పించడం వంటి ప్రధాన డిమాండ్లపై కేంద్రం తక్షణమే నిర్ణయం తీసుకోవాలని కోరారు. దేశవ్యాప్తంగా జర్నలిస్టులకు గతంలో అమలులో ఉన్న 50 శాతం రైల్వే ప్రయాణ రాయితీని కోవిడ్ సమయంలో నిలిపివేశారని, ఇప్పటివరకు పునరుద్ధరించకపోవడంతో వేలాది మంది పాత్రికేయులు తీవ్ర ఇబ్బందులు ఎదుర్కొంటున్నారని అన్నారు. ఈ సౌకర్యాన్ని వెంటనే తిరిగి అమలు చేయాలని డిమాండ్ చేశారు. మీడియా రంగం విస్తరిస్తున్న ప్రస్తుత పరిస్థితుల్లో ప్రెస్ కౌన్సిల్ ఆఫ్ ఇండియా స్థానంలో జాతీయ మీడియా కమిషన్ ఏర్పాటు చేయాలని కోరారు. అలాగే పలు రాష్ట్రాల్లో రిటైర్డ్ జర్నలిస్టులు ఆర్థిక ఇబ్బందులు ఎదుర్కొంటున్న నేపథ్యంలో దేశవ్యాప్తంగా ఒకే విధమైన జాతీయ పెన్షన్ పథకం అమలు చేయాల్సిన అవసరం ఉందన్నారు. దేశంలోని అనేక రాష్ట్రాల్లో జర్నలిస్టులపై దాడులు, హత్యలు, అక్రమ కేసులు పెరుగుతున్నాయని, వీటిని అరికట్టేందుకు ప్రత్యేక జర్నలిస్టుల రక్షణ చట్టం తీసుకురావాలని కేంద్రాన్ని డిమాండ్ చేశారు. అదేవిధంగా ఎలక్ట్రానిక్, డిజిటల్ మీడియాలకు పూర్తి స్థాయిలో చట్టబద్ధత కల్పించడంతో పాటు పాత్రికేయ సంఘాలు, జర్నలిస్టుల హౌసింగ్ సొసైటీలకు ప్రభుత్వ భూముల కేటాయింపుపై సుప్రీంకోర్టు తీర్పును సమీక్షించి, దేశవ్యాప్తంగా పాత్రికేయులకు ఇళ్ల స్థలాలు కేటాయించేలా చర్యలు తీసుకోవాలని విజ్ఞప్తి చేశారు. ఈ డిమాండ్ల సాధన కోసం ఈ నెల 27న ఢిల్లీలోని జంతర్‌మంతర్ వద్ద జరిగే ధర్నాలో జర్నలిస్టులు అధిక సంఖ్యలో పాల్గొనాలని పిలుపునిచ్చారు. ధర్నా అనంతరం కేంద్ర మంత్రులు, పార్లమెంట్ సభ్యులను కలిసి వినతిపత్రాలు సమర్పించనున్నట్లు వెల్లడించారు. బీసీ జేఏసీ అధ్యక్షులు చందుపట్ల జనార్ధన్ మాట్లాడుతూ.. జర్నలిస్టుల న్యాయమైన సమస్యలను కేంద్ర రాష్ట్ర ప్రభుత్వాలు వెంటనే పరిష్కరించాలని డిమాండ్ చేశారు టి డబ్ల్యూ జేఎఫ్ చేస్తున్న ధర్నాకు బీసీ జేఏసీ ఆధ్వర్యంలో సంపూర్ణ మద్దతు ప్రకటించారు. ఈ కార్యక్రమంలో నియోజకవర్గ అధ్యక్షులు సౌడమల్ల యోహాన్, నాయకులు రాఘవుల శ్రీనివాసు, రాజేంద్రప్రసాద్, ఇప్పకాయల సాగర్ (ప్రజా ప్రతిభ జిల్లా బ్యూరో), శంకర్, శ్రీనివాస్, రవీందర్, మధు, కొండ గణేష్, సందేల వెంకన్న, కొలిపాక క్రాంతికుమార్, మాము నూరి ప్రవీణ్ కుమార్, సంగం సత్యనారాయణ, సంగం శ్రీనివాస్, సంగం శ్రీనివాస్, సొల్లు శంకర్, కొక్కుల రవీందర్, ఆర్.ఎం.పి పిట్ట శ్రీనివాస్, రాఘవుల శ్రీనివాస్, గొల్లపల్లి రమణాచారి తదితరులు పాల్గొన్నారు.

## వినాయక చవితి వేడుకల నిర్వహణ కోసం నగరపాలక సంస్థ ప్రత్యేక ప్రణాళిక విస్తృత ఏర్పాట్లు

**నగరంలోని అన్ని వినాయక మండపాలకు బల్దియా ఆధ్వర్యంలో ఉచిత విద్యుత్**

**వినాయక చవితి ఏర్పాట్లపై దిశా నిర్దేశం చేసిన మేయర్ కోలగాని శ్రీనివాస్**



కరీంనగర్,జూలై 24(వాయిస్ టుడే): నగరంలో ఇటీవల ఘనంగా ముగిసిన బోనాల మహోత్సవాల విజయవంతమైన ఊపుతో, రానున్న వినాయక చవితి ఉత్సవాలను నగర చరిత్రలోనే అత్యంత వైభవంగా నిర్వహించేందుకు నగర పాలక సంస్థ సమగ్ర కార్యాచరణను సిద్ధం చేసింది.నగర మేయర్ కొలగాని శ్రీనివాస్ ఆదేశాల మేరకు అన్ని శాఖల సమన్వయంతో ప్రత్యేక ఏర్పాట్లకు అధికారులు శ్రీకారం చుట్టారు.వినాయక చవితి ఏర్పాట్లపై మేయర్ కోలగాని శ్రీనివాస్ దిశా నిర్దేశం చేశారు. నగరపాలక సంస్థ అధికారులతో మేయర్ కోలగాని శ్రీనివాస్ సమావేశం నిర్వహించి వినాయక నవరాత్రి ఉత్సవాల కోసం చేపట్టాల్సిన పనులు, తీసుకోవాల్సిన చర్యల కోసం ఆదేశాలు ఇచ్చారు.ప్రధానంగా వినాయక మండపాలకు వెళ్లే ప్రధాన రహదారుల్లో గుంతలనుపూడ్చడం, అవసరమైన చోట్ల రోడ్డు ప్యాచ్‌వర్క్‌లు చేపట్టడం, పారిశుధ్యాన్ని మెరుగుపరచడం, తాగునీటి సౌకర్యాలు కల్పించడం వంటి పనులను ఉత్సవాలకు ముందే పూర్తి చేయనున్నారు. నగరంలోని అన్ని వినాయక మండపాలకు అవసరమైన విద్యుత్ సౌకర్యం కల్పించే అంశంపై టీజీ ఎన్ పీడీసీఎల్ అధికారులతో చర్చించి తుది నిర్ణయం తీసుకోనున్నారు.మండపాలకు సంబంధించిన విద్యుత్ బిల్లులను నగర పాలక సంస్థ నిధుల ద్వారా చెల్లించే దిశగా చర్యలు చేపట్టాలని నిర్ణయించారు.వినాయక నిమజ్జనం సందర్భంగా నగరంలోని టవర్ సర్కిల్‌ను ప్రత్యేక విద్యుత్ దీపాలంకరణలు,ఆకర్షణీయమైన డెకరేషన్లతో సుందరీకరించి భక్తులకు కనువిందు చేసేలా ఏర్పాట్లు చేస్తున్నారు.ఉత్సవాలను ప్రశాంతంగా,విజయవంతంగా నిర్వహించేందుకు టీజీ ఎన్ పీడీసీఎల్ అధికారులు,మున్సిపల్ అధికారులు,పారిశుధ్య విభాగం, ఇతర సంబంధిత శాఖల అధికారులతో సమన్వయ సమావేశాలు నిర్వహించి బాధ్యతలను కేటాయించారు.ఈ కార్యక్రమాలకు అవసరమైన వ్యయాన్ని మున్సిపల్ నిధుల నుంచి కేటాయించనున్నారు.ప్రజల భాగస్వామ్యం,అన్ని శాఖల సమన్వయంతో కరీంనగర్‌లో వినాయక చవితి ఉత్సవాలను భక్తిశ్రద్ధలతో కన్నుల పండుగ ఆదర్శవంతంగా నిర్వహించడానికి తగిన ఏర్పాట్లు చేపడుతున్నట్లు మేయర్ కోలగాని శ్రీనివాస్ తెలిపారు.గతంలో కంటే భిన్నంగా ఈసారి నవరాత్రి ఉత్సవాలను ఘనంగా నిర్వహించాలనే సంకల్పంతో నగరపాలక సంస్థ ఉందని తెలిపారు.నగరంలోని అన్ని ప్రాంతాల వినాయక మండపాల నిర్వాహకుల విజ్ఞప్తులను పరిశీలించి మున్సిపల్ కార్పొరేషన్ ఆధ్వర్యంలో చేపట్టాల్సిన పనులపై అధికారులకు తగిన ఆదేశాలు ఇవ్వడం జరిగిందన్నారు. ముఖ్యంగా నగరంలోఎలాంటి అవాంఛనీయ సంఘటనలు చోటుచేసుకోకుండా,భక్తులకు ఎలాంటి అసౌకర్యాలు తలెత్తకుండా నగరపాలక సంస్థ ఆధ్వర్యంలో తగిన చర్యలు తీసుకోవడం జరుగుతుందన్నారు.



## సర్ పై విస్తృత స్థాయి సమావేశం

హుజూరాబాద్ జూలై 24 (వాయుస్ టుడే): రాష్ట్రంలో సమగ్ర ఓటు సవరణ నమోదు ప్రక్రియ(సర్ ) సమయం దగ్గర పడుతున్నా కొద్ది కాంగ్రెస్ పార్టీ నమోదు ప్రక్రియలో బిఎల్ఏ ల పని తీరుపై,సందేహాలపై విస్తృత స్థాయి సమావేశాన్ని నిర్వహించారు సుడా మాజీ ఛైర్మెన్,హుజురాబాద్ సర్ ఇంచార్జి కోమటిరెడ్డి నరేందర్ రెడ్డి,హుజురాబాద్ కాంగ్రెస్ పార్టీ నియోజకవర్గ ఇంచార్జి వొడితల ప్రణవ్..శుక్రవారం రోజున హుజురాబాద్ పట్టణంలోని కాంగ్రెస్ పార్టీ కార్యాలయంలో కమలాపూర్,వీణవంక మండల పరిధిలోని గ్రామాల బిఎల్ఏ,కో ఆర్డినేటర్లుతో ముఖ్య సమావేశాన్ని ఏర్పాటు చేశారు. ఇప్పటివరకు బిఎల్ఏ వద్ద ఉన్న పూర్తి సమాచారం కో ఆర్డినేటర్ల వద్ద ఉందా లేదా అని ప్రశ్నించారు. గ్రామాల్లో ఓటు నమోదు ఫారం రాకపోతే బిఎల్ఓ కో ఆర్డినేటర్లకు తెలపాలని అక్కడ నుండి మాకు చేరవేస్తే సంబంధిత అధికారులతో మాట్లాడి సమస్య పరిష్కారానికి కృషి చేస్తామని తెలిపారు. కాంగ్రెస్ పార్టీ సర్ పై సీరియస్ గా దృష్టి పెట్టింది కావున ఇటీవల రాష్ట్ర ముఖ్యమంత్రి రేవంత్ రెడ్డి హుజురాబాద్ కి సంబంధించి పూర్తి సమాచారాన్ని తెలిపారని తెలిపారు. తెలిసి ఒక్క ఓటు కూడా వృధా కాకుండా చూడాలని కార్యకర్తలకి సూచించారు. ఈ కార్యక్రమంలో హుజురాబాద్,వీణవంక మండల నాయకులు,గ్రామాల నాయకులు అధిక సంఖ్యలో పాల్గొన్నారు.

## కొప్పుల వెంకటేష్ మీద దాడి చేసిన బీజేపీ నేతలపై టిఆర్పీ ఫైర్

**దాడులతో టీఆర్పీని భయపెట్టలేరు: రాష్ట్ర కార్యదర్శి అఖిల్ పాషా**



గంగాధర,జూలై 24(వాయిస్ టుడే): తెలంగాణ రాజకీయాధికార పార్టీ చొప్పదండి నియోజకవర్గ ఇంచార్జ్ కొప్పుల వెంకటేష్‌పై బీజేపీ నాయకులు చేసిన దాడిని తీవ్రంగా ఖండిస్తూ,దాడికి పాల్పడిన వారిపై చట్టప్రకారం కఠిన చర్యలు తీసుకోవాలని డిమాండ్ చేస్తూ తెలంగాణ రాజ్యాధికార పార్టీ రాష్ట్ర కార్యదర్శి మొహమ్మద్ అఖిల్ పాషా,జిల్లా వర్కింగ్ ప్రెసిడెంట్ షేక్ చాన్ పాషాతో పాటు చొప్పదండి నియోజకవర్గ పార్టీ శ్రేణులతో కలిసి గంగాధర పోలీస్ స్టేషన్‌లో ఎస్ఐకి లిఖితపూర్వకంగా ఫిర్యాదు అందజేసారు.ఘటనపై సమగ్ర విచారణ జరిపి బాధ్యులపై కేసులు నమోదు చేసి చట్టరీత్యా చర్యలు తీసుకోవాలని కోరారు.ఈ సందర్భంగా టీఆర్పీ రాష్ట్ర కార్యదర్శి మొహమ్మద్ అఖిల్ పాషా మాట్లాడుతూ ప్రజాస్వామ్యంలో రాజకీయ భిన్నాభిప్రాయాలు సహజమని,అయితే రాజకీయ విభేదాలను వ్యక్తిగత దాడులకు, భౌతిక దాడులకు దారితీయడం ఏమాత్రం సహించబోమని అన్నారు.ప్రజల సమస్యలపై ప్రశ్నిస్తున్న టీఆర్పీ నాయకులపై దాడులు చేయడం ద్వారా తమ గొంతును అణచివేయలేరని స్పష్టం చేశారు.మహేష్ గాడ్సే లాంటి వారు కొంతమంది యూట్యూబ్ ఛానల్ యాంకర్లు యూట్యూబ్ వేదికగా పనిగట్టుకొని టిఆర్పీ చీఫ్ ఎమ్మెల్సీ తీన్మార్ మల్లన్నపై దుర్భాషలాడడం సరికాదని,అలాంటి చిల్లర గాళ్లకు కేంద్రమంత్రి బండి సంజయ్ సపోర్ట్ చేయడం వారి కార్యాలయాల ప్రారంభోత్సవాలకు వెళ్లడం సిగ్గుచేటని మా నాయకుడు వెంకటేష్ ప్రశ్నించిన తీరులో తప్పేముందని అన్నారు.చొప్పదండి నియోజకవర్గ ఇంచార్జ్ కొప్పుల వెంకటేష్‌పై జరిగిన దాడిని టీఆర్పీ పార్టీ తీవ్రంగా ఖండిస్తోందని,దాడికి పాల్పడిన వారిపై ఎలాంటి రాజకీయ ఒత్తిళ్లకు తలొగ్గకుండా పోలీసులు నిష్పక్షపాతంగా విచారణ జరిపి కఠిన చర్యలు తీసుకోవాలని డిమాండ్ చేశారు.రాజకీయ నాయకులందరూ ప్రజాస్వామ్య విలువలను గౌరవించి,శాంతియుత వాతావరణంలో రాజకీయాలు చేయాలని ఆయన సూచించారు.ఈ కార్యక్రమంలో గంగాధర మండల అధ్యక్షుడు ముక్కెర గంగరాజు, యూత్ ప్రధాన కార్యదర్శి బండ గంగరాజు, శ్యామల అజయ్ కోడిమ్యాల మండల అధ్యక్షుడు దుబ్బాక అరుణ్ పాల్గొన్నారు.

## తాత ఆశయాలను కొనసాగిస్తూ ప్రజలకు మరింత సేవ చేస్తా : వొడితల ప్రణవ్

**- వొడితల రాజేశ్వర్ రావు వర్ధంతి సందర్భంగా నివాళులు అర్పించిన ప్రణవ్,కోమటి రెడ్డి నరేందర్ రెడ్డి,కాంగ్రెస్ పార్టీ శ్రేణులు.**

**- ఆయన సేవలు భావి తరానికి మార్గదర్శకం..**



హుజూరాబాద్ జూలై 24 (వాయిస్ టుడే): రాజ్యసభ సభ్యుడిగా,రాజకీయాల్లో ప్రభుత్వం క్లిష్ట సమయంలో ఉన్నప్పుడు ఆనాటి భారత ప్రధానమంత్రి పీవీ నరసింహారావు కు చేదోడువాదోడుగా ప్రభుత్వాన్ని నిలబెట్టడంలో కీలక కృషి చేసిన మహానుభావుడు వొడితల రాజేశ్వర్ రావు అని హుజూరాబాద్ కాంగ్రెస్ పార్టీ నియోజకవర్గ ఇంచార్జి వొడితల ప్రణవ్ అన్నారు. శుక్రవారం నాడు ఆయన వర్ధంతి సందర్భంగా హుజూరాబాద్ పట్టణంలోని సైదాపూర్ క్రాస్ రోడ్డు వద్ద ఉన్న ఆయన విగ్రహానికి పూలమాలలు వేసి నివాళులు అర్పించారు ప్రణవ్. ఈ సందర్భంగా హుజూరాబాద్ నియోజకవర్గ వ్యాప్తంగా కాంగ్రెస్ శ్రేణులు,ఆయన అభిమానులు అధిక సంఖ్యలో పాల్గొన్నారు. హుజూరాబాద్ పార్టీ కార్యాలయంలో ఇంచార్జి ప్రణవ్,సుడా చైర్మన్ కోమటిరెడ్డి నరేందర్ రెడ్డి రాజేశ్వర్ రావు చిత్రపటానికి పూలమాలలు వేసి నివాళులు అర్పించారు. అనంతరం వారు మాట్లాడుతూ నిరుపేద విద్యార్థులకు విద్య అనేది అందని ద్రాక్ష లా ఉండకూడదని విద్యాసంస్థలను నెలకొల్పి వారికి ఉచిత విద్యను అందించారని,ఈ ప్రాంత బిడ్డగా నియోజకవర్గానికి సంబంధించి అనేక అభివృద్ధి పనులు రాజ్యసభ సభ్యుడిగా చేశారని,ఇప్పటికీ వారి అభివృద్ధి ఆనవాళ్లు ఇంకా ఉన్నాయని అన్నారు. వారు చూపిన బాటలో ప్రజలకు మరింత సేవ చేస్తానని ప్రణవ్ అన్నారు. ఈ కార్యక్రమంలో హుజురాబాద్ మున్సిపల్ చైర్ పర్సన్ సుహాసిని,వైస్ చైర్మన్ అంజలి,కౌన్సిలర్లు,దేవాలయాల చైర్మన్లు,వ్యవసాయ మార్కెట్ చైర్మెన్లు,డైరెక్టర్లు,అన్ని మండలాల,పట్టణ అధ్యక్షులు,వివిధ గ్రామాల సర్పంచులు,వార్డ్ సభ్యులు,బ్లాక్ కాంగ్రెస్,బీసీ ఎస్సీ,యువజన,సేవాదళ్,అనుబంధ సంఘాలు,సోషల్ మీడియా,యూత్ కాంగ్రెస్, మైనారిటీ నాయకులు,సీనియర్ నాయకులు అధిక సంఖ్యలో పాల్గొన్నారు.



## కేంద్ర విద్యాశాఖ మంత్రి ధర్మేంద్ర ప్రధాన్ ౦ వెంటనే రాజీనామా చేయాలి

**విద్యార్థి సంఘ నాయకులు నరేష్ పటేల్, యుగేందర్ డిమాండ్**

కరీంనగర్,జూలై 24(వాయిస్ టుడే): నీట్ పరీక్ష పేపర్ లీకేజీలకు బాధ్యత వహిస్తూ కేంద్ర విద్యాశాఖ మంత్రి ధర్మేంద్ర ప్రధాన్ వెంటనే రాజీనామా చేయాలని,ఢిల్లీలో శాంతియుతంగా నిరసన కార్యక్రమాలు నిర్వహిస్తున్న విద్యార్థులు,యువతపై అమానుషంగా లాఠీచార్జ్ చేసిన పోలీసులపై కఠిన చర్యలు తీసుకోవాలని డిమాండ్ చేస్తూ జిల్లాలోని విద్యాసంస్థల బంద్ విజయవంతంగా నిర్వహించారు.ఈ సందర్భంగా డివైఎఫ్ఐ జిల్లా ప్రధాన కార్యదర్శి నరేష్ పటేల్,ఏఐవైఎఫ్ జిల్లా ప్రధాన కార్యదర్శి యుగేందర్ మాట్లాడుతూ బీజేపీ ప్రభుత్వం అధికారంలోకి వచ్చిన తర్వాత నీట్, సీబీఎస్సీతో పాటు కేంద్ర ప్రభుత్వం నిర్వహించే వివిధ పోటీ పరీక్షల్లో పేపర్ లీకేజీలు,అవకతవకలు సర్వసాధారణంగా మారాయని,దీనివల్ల దేశవ్యాప్తంగా లక్షలాది మంది విద్యార్థుల భవిష్యత్తు ప్రశ్నార్థకంగా మారుతోందని ఆవేదన వ్యక్తం చేశారు.నీట్ పేపర్ లీకేజీకి బాధ్యత వహిస్తూ దేశవ్యాప్తంగా విద్యార్థులు,యువత కేంద్ర ప్రభుత్వాన్ని ప్రశ్నిస్తూ కేంద్ర విద్యాశాఖ మంత్రి ధర్మేంద్ర ప్రధాన్ రాజీనామా చేయాలని డిమాండ్ చేస్తున్నప్పటికీ,ఈ అంశంపై ప్రధానమంత్రి ఇప్పటివరకు స్పందించకపోవడం సిగ్గుచేటని విమర్శించారు.ఢిల్లీలోని జంతర్ మంతర్ వద్ద శాంతియుతంగా నిరసన కార్యక్రమం నిర్వహిస్తున్న విద్యార్థులపై పోలీసులు అమానుషంగా లాఠీచార్జ్ చేయడాన్ని వారు తీవ్రంగా ఖండించారు.విద్యార్థుల ప్రజాస్వామ్య హక్కులను కాలరాస్తూ నిరసనలను అణచివేయడం సరికాదని అన్నారు.శాంతియుతంగా నిరసన తెలిపే విద్యార్థులపై దాడులకు పాల్పడిన పోలీసులపై కఠిన చర్యలు తీసుకోవాలని డిమాండ్ చేశారు.నీట్ పేపర్ లీకేజీల కారణంగా నష్టపోయిన,ప్రాణాలు కోల్పోయిన విద్యార్థుల కుటుంబాలకు వెంటనే రూ.కోటి నష్టపరిహారం చెల్లించాలని,ఢిల్లీలో శాంతియుతంగా నిరసన తెలిపిన విద్యార్థులపై లాఠీచార్జ్ చేసిన పోలీసులపై కఠిన చర్యలు తీసుకోవాలని డిమాండ్ చేశారు.ఎన్టిఏ సంస్థను రద్దు చేసి నీట్ పరీక్ష నిర్వహణ బాధ్యతను రాష్ట్రాలకే అప్పగించాలని ప్రభుత్వాన్ని డిమాండ్ చేశారు.ఈ కార్యక్రమంలో డివైఎఫ్ఐ జిల్లా ఉపాధ్యక్షులు శివ కుమార్, నాయకులు,వంశీ,సిరి నాయక్,రాజు, ఏఐవైఎఫ్ నాయకులు,పినమల్లా భాస్కర్ పాల్గొన్నారు.

## తెలంగాణలో రేవంత్ రెడ్డి ప్రభుత్వమా...? మోదీ ప్రభుత్వమా...?

**ఎస్ఎఫ్ఐ నాయకులు**



కరీంనగర్,జూలై 24(వాయిస్ టుడే): జంతర్ మంతర్ వద్ద నీట్ విద్యార్థులపై ఢిల్లీ పోలీసులు దాడి చేయడాన్ని నిరసిస్తూ దేశవ్యాప్తంగా విద్యాసంస్థల బంద్‌కు పిలుపునిస్తే,తెలంగాణలో రేవంత్ రెడ్డి ప్రభుత్వం బంద్‌ను అడ్డుకునేందుకు ముందస్తుగా ఎస్ఎఫ్ఐ జిల్లా కార్యాలయంలోకి పోలీసులు ప్రవేశించి నాయకులను అరెస్ట్ చేయడం తీవ్రంగా ఖండించదగ్గ చర్య అన్నారు.ఈ ప్రభుత్వం మోదీ ప్రభుత్వానికి బినామీగాపనిచేస్తుందా అని ఆయన ప్రశ్నించారు.22 లక్షలకుపైగా విద్యార్థులు నీట్ పరీక్ష రాసి తమ భవిష్యత్తుపై ఆందోళన చెందుతున్నప్పటికీ, కేంద్ర ప్రభుత్వం కనీస నైతిక బాధ్యత వహించకుండా ఉద్యమాలను అణచివేయడం సిగ్గుచేటన్నారు.ధర్మేంద్ర ప్రధాన్ వెంటనే తన పదవికి రాజీనామా చేయాలని ఆయన డిమాండ్ చేశారు.ఢిల్లీలో శాంతియుతంగా నిరసన వ్యక్తం చేస్తున్న విద్యార్థులు, యువతపై బీజేపీ ప్రభుత్వం నిరంకుశంగా లాఠీచార్జి,టియర్ గ్యాస్ ప్రయోగించడం వల్ల అనేక మంది విద్యార్థులు గాయపడినట్లు తెలిపారు.పోలీసులు గుర్తింపు బ్యాడ్జీలు లేకుండానే దాడులకు పాల్పడడం అత్యంత ఆందోళనకరమని అన్నారు.ప్రజాస్వామ్య దేశంలో శాంతియుతంగా నిరసన తెలిపే హక్కును భారత రాజ్యాంగం ప్రతి పౌరుడికి కల్పించిందని,ఆ హక్కును కాలరాసే విధంగా కేంద్ర ప్రభుత్వం వ్యవహరించడం రాజ్యాంగ స్ఫూర్తికి విరుద్ధమని విమర్శించారు.ఏ ప్రభుత్వం అయినా రాజ్యాంగానికి లోబడి పనిచేయాలని,ఈ సూత్రం బీజేపీ ప్రభుత్వానికి వర్తించదా అని ప్రశ్నించారు. ఇంత జరిగినప్పటికీ ధర్మేంద్ర ప్రధాన్ నైతిక బాధ్యత వహించి ఇప్పటికీ రాజీనామా చేయకపోవడం కేంద్ర ప్రభుత్వ వైఫల్యమేనని అన్నారు.తెలంగాణలో కాంగ్రెస్ ప్రభుత్వం కూడా కేంద్ర ప్రభుత్వ వైఫల్యాలను నిరసిస్తూ బంద్‌కు పిలుపునిచ్చిన విద్యార్థి సంఘాల నాయకులను ముందస్తుగా అరెస్ట్ చేయించడం ప్రజాస్వామ్య హక్కులపై దాడేనని విమర్శించారు.కాబట్టి కేంద్ర ప్రభుత్వం వెంటనే నీట్ విద్యార్థులకు న్యాయం చేయాలని,ఢిల్లీ పోలీసుల దాడిలో గాయపడిన విద్యార్థులకు మెరుగైన వైద్యం అందించాలని,అలాగే కేంద్ర విద్యాశాఖ మంత్రి ధర్మేంద్ర ప్రధాన్‌ను వెంటనే మంత్రి పదవి నుంచి భర్తరఫ్ చేయాలని డిమాండ్ చేశారు.ఈ కార్యక్రమంలో ఎస్ఎఫ్ఐ జిల్లా అధ్యక్షుడు కాంపెల్లి అరవింద్,ఎస్ఎఫ్ఐ జిల్లా కార్యదర్శి గజ్జెల శ్రీకాంత్,ఏఐఎస్ఎఫ్ జిల్లా కార్యదర్శి మచ్చ రమేష్,ఏఐఎస్బి రాష్ట్ర ఉపాధ్యక్షుడు అతిక రాజశేఖర్,ఎ ఐఆఫ్డిఎస్ శ్రీకాంత్,ఏఐఎస్ఎఫ్ నగర కార్యదర్శి హేమంత్,నాయకులు సన్నీ, సందీప్, రాకేష్,మనోజ్ పాల్గొన్నారు

## చెత్త బయట వేస్తే అపరాధ రుసుము

**-- మున్సిపల్ కమిషనర్ జి. మల్లికార్జున స్వామి**



జమ్మికుంట, జూలై 24 (వాయిస్ టుడే) : జమ్మికుంట మున్సిపల్ కమిషనర్ జి. మల్లికార్జున స్వామి ఆదేశాల మేరకు జమ్మికుంట ప్రధాన రహదారిపై పారిశుద్ధ్య తనిఖీలు నిర్వహించారు. ఈ సందర్భంగా ఒక స్వీట్ హౌస్ మరియు ఒక కిరాణా దుకాణం యాజమాన్యాలు తమ వ్యాపార సంస్థల చెత్తను రోడ్డుపై వేయడం గుర్తించారు. మున్సిపల్ నిబంధనలను ఉల్లంఘించినందుకు ఆయా రెండు వ్యాపార సంస్థలకు రూ. 1,000 చొప్పున అపరాధ రుసుము విధించారు. వ్యాపారులు తమ దుకాణాల నుంచి వచ్చే చెత్తను రోడ్డుపై వేయకుండా మున్సిపాలిటీ చెత్త సేకరణ వాహనానికే అందజేయాలని కమిషనర్ సూచించారు. నిబంధనలు ఉల్లంఘించిన వారిపై ఇలాంటి చర్యలు నిరంతరం కొనసాగుతాయని ఆయన హెచ్చరించారు. ఈ కార్యక్రమంలో మున్సిపల్ జవాన్లు కె. కిరణ్, దొడ్డ సంపత్ పాల్గొన్నారు.